

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక


17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 280 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, జనవరి, 12, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## బాల రాముడి ప్రతిష్టకు ఏడాది

### దేశ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని మోడీ.. మూడు రోజుల పాటు అయోధ్యలో వేడుకలు..

**ముంబయి,,జనవరి,11:** అయోధ్యలో బాల రాముడు కొలువుదీరి ఏడాది గడిచింది. రామ్ లల్లా విగ్రహ ప్రతిష్టకు తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శనివారం దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శతాబ్దాల త్యాగం, తపస్సు, పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి చిహ్నంగా రామమందిర ప్రాముఖ్యాన్ని కొనియాడారు. అభివృద్ధి చెందిన భారతదేశంగా ఎదగాలనే సకల్ప సాధనలో ఈ దివ్యమైన, అద్భుతమైన రామాలయం గొప్ప ప్రేరణగా మారుతుందని ప్రధాని మోడీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. అయోధ్య రామ మందిరా ప్రారంభోత్సవానికి ఏడాది కావడంతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వహించే మూడు రోజుల వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జనవరి 11 నుండి 13 వరకు జరిగే ఈ ఉత్సవాల్లో సంగీతం, కళా ప్రముఖులు పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రామ్ లల్లా విగ్రహానికి ఆచారబద్ధమైన "అభిషేకం"తో ఈకార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈకార్యక్రమం తర్వాత అంగద్ తీలాలో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

### ఈ నెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి

# నిర్మాణానికి శంకుస్థాపన..

### సీఎం రేవంత్ ఆదేశాలు..





## కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణంపై అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,జనవరి, 11, తెలంగాణ పత్రిక :** ఈనెలాఖరులోగా ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై శనివారం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న ఆ స్థలాన్ని వైద్యఆరోగ్య శాఖకు వీలైనంత త్వరగా బదిలీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రెండు శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించిన నమూనా మ్యాప్‌లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అధికారులు సూచించిన మ్యాప్‌ల్లో పలు మార్పులు, చేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. అన్నిరకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రినిర్మాణం ఉండాలన్నారు. రోడ్లు,పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలనుదృష్టిలో ఉంచుకుని నమూనాలను రూపొందించాలని సూచించారు. భవిష్యత్తులో రోడ్డు విస్తరణ,ఫ్లై ఓవర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ముందుచూపుతో డిజైన్లను రూపొందించాలని ఆదేశించారు. అత్యాధునిక వసతులతో పాటు రోగుల సహాయకులు సేదతీరేందుకు గ్రీనరీ,పార్క్ లాంటి సదుపాయాలుఉండేలా చూడాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక వసతులతో ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలు, ఇతర నమూనాలకు సంబంధించి పూర్తిస్థాయి డిజైన్లను రూపొందించాలన్నారు. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### విషాదం నింపిన

# వినోదం...



### కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి

## ఐదుగురు హైదరాబాద్ యువకుల మృతి

**సిద్దిపేట,జనవరి, 11, తెలంగాణ పత్రిక :** తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని మార్కూర్ మండలం కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి ఐదుగురు మృతి చెందారు. మృతులను ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు.హైదరాబాద్ నగరానికి చెందిన ఏడుగురు యువకులు ఈరోజు కొండపోచమ్మ సాగర్‌కు వచ్చారు. వారు ఈత కోసం నీళ్లలోకి దిగారు.హైదరాబాద్ నగరంలోని ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన ఏడుగురు యువకులు ఈ రోజు ఉదయం కొండపోచమ్మ సాగర్‌కు పర్యటనకు వెళ్లారు. అందులో కొందరు రిజర్వాయర్ వద్దకు వెళ్లి ఈత కొడుతూ సెల్ఫీలు తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే, ఈ క్రమంలో ఆ యువకులు డ్యామ్‌లోకి పడిపోయారు. అక్కడున్న స్థానికులు వారిని రక్షించేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నించినప్పటికీ, ఐదుగురు యువకులు నీటిలో గల్లంతయ్యారు.. అయితే మిగిలిన ఇద్దరిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. అయితే.. తాజాగా గల్లంతైన ఐదుగురు యువకులలో ఒకరి మృతదేహం లభ్యమైందని అధికారులు తెలిపారు. మిగితా నలుగురి కోసం గాలింపు కొనసాగుతోంది.స్థానిక ఫైర్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఓ రబ్బర్ బోట్ తో గాలింపు చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్ల తోనూ గాలింపు చర్యలు చేపట్టారు.జీజదీలతో తీసిన లోతైన గుంతల్లో పడిపోయి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు అధికారులు.



## చత్తీస్ గఢ్ లో 9మంది మవోయిస్టుల లొంగుబాటు

**న్యూఢిల్లీ,,జనవరి,11:** చత్తీస్ గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేతకు ఒకవైపు సాయధ బలగాలు ఆపరేషన్ కగార్ పేరుతో అడవులను జల్లెడ పడుతుండగా, ఇంకోవైపు మావోయిస్టుల లొంగుబాటు పథకాలను కూడా ప్రోత్సహిస్తున్నారు. సుక్మా జిల్లాలో ఇద్దరు మహిళా మావోయిస్టులు సహా 9 మంది మావోయిస్టులు ఎస్పీ కిరణ్ చవాన్ఎదుట లొంగిపోయారు. ఇద్దరు మావోయిస్టులకు ఒక్కొక్కరికి రూ. 8 లక్షలు, నలుగురికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల రివార్డు ఉండగా.. లొంగిపోయిన మావోయిస్టుల మొత్తం రివార్డు రూ. 43 లక్షలను వారికి అందించారు. పోలీసు అధికారులు వారితో కలిసి భోజనం చేసి.. వారికి నూతన వస్త్రాలతో పాటు స్వీట్లు, రివార్డు చెక్కులను అందించారు. ప్రభుత్వం తరుపునా వారికి పునరావస పథకం కింద అందించాల్సిన అన్ని సహాయక చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

### 'లొట్టపీసు' మాటలు మాట్లాడాల్సి

# అవసరం ఏంటి..?


### కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి ఫైర్

**ఖమ్మం,,జనవరి, 11, తెలంగాణ పత్రిక :** ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో అవకతవకలకు పాల్పడ్డారని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేస్తే..లొట్టపీసు కేసు అంటూ కేటీఆర్ మాట్లాడా ల్సిన అవసరం ఏంటని మంత్రి పొంగులేటి ధ్వజమెత్తారు. ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేళ్ల పాటు అధికా రంలో ఉన్న బీఆర్ఎస్ మంత్రులు ఇష్టానుసార ంగా తప్పులు చేసి తామేదో గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గేచేటని ఎద్దేవా చేశారు. మంత్ర లు చెబితేనే తాము చేశామని అధికారులు ఏసీబీ,ఈడీ విచారణలో వాళ్లు స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని ఫైర్ అయ్యారు.



### అస్సాంలో 10 నెలల చిన్నారికి

# హెచ్ఎమ్‌పీవీ వైరస్



**న్యూఢిల్లీ,,జనవరి,11:** అస్సాంలో 10 నెలల చిన్నారిలో 'హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్'ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించారు. అస్సాంలో ఇది మొదటి కేసు. ఈ మేరకు శనివారం అధికారులు సమాచారం అందించారు. దిబ్రూఘర్‌లోని అస్సాంమెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో చిన్నారి కి చికిత్స అందిస్తున్నామని, ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. సిజనల్ వ్యాధులతో నాలుగు రోజుల క్రితం చిన్నారిని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించినట్లు ఏఎంసిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ధృబజ్యోతి భూయాన్ వెల్లడించారు. నుంచి వచ్చిన పరీక్ష రిపోర్టులో హెచ్ఎమ్‌పీవీ నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. ఇన్‌ఫ్లుఎంజా,శాంపిల్స్‌ను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్కి క్రమంతప్పకుండా పంపుతున్న ట్లు తెలిపారు. ఇదిలా ఉండగా..శీతాకాలంలో మార్పులు చోటుచేసుకున్న కారణంగానే చైనాలో ఇన్‌ఫ్లూయెంజా,ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని ఇటీవల డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ తేల్చింది.

### సుంకిశాల నివేదికను

# దాస్తోన్న రేవంత్: కేటీఆర్



**హైదరాబాద్,జనవరి,11,తెలంగాణ పత్రిక:** సుంకిశాల ఘటనపై విజిలెన్స్ నివేదికను సమాచార హక్కు చట్టంకింద ఇవ్వకుండా తొక్కిపెట్టడం దారుణం అని ఫైర్‌అయ్యారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ . ఒక నిర్మాణ సంస్థ చేసినఘోర తప్పిదాన్ని దేశ రక్షణకు సంబంధించిన సమాచారహక్కు సెక్షన్లతో ముడిపెట్టి దాచడం మరింత విడ్డూరం అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు..మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలనే కమిటీ రిపోర్ట్‌ను ప్రభుత్వం రహస్యంగా ఉంచడానికి ప్రధాన కారణం సిఎం రేవంత్ మేఘా కృష్ణారెడ్డికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందమే..అని ఆరోపణలుచేసారు. సుంకిశాలలో మేఘా సంస్థనిర్లక్ష్యం వల్ల రిటైనింగ్ వాల్ కూలి రూ. 80కోట్ల ప్రజాధనానికి నష్టం వాటిల్లిందన్నారు. హైదరాబాద్‌లో పెరు గుతున్న తాగునీటి అవసరాలు తీర్చేసంకల్పానికి గండిపడిందని పేర్కొన్నారు. నిర్మాణ లోపం బయటపడుతుందనే భయంతోనే కమిటీ నివేదికను బహిర్గతం చేయడానికి కాంగ్రెస్ సర్కారుజంకుతోందనిఆగ్రహంవ్యక్తంచేశారు. సమాచారాన్నిదాచడం అంటేజరిగినతప్పును ఒప్పుకున్నట్టే..అని చురకలు అంటించ్చారు.

## యువకుల మృతి బాధాకరం

### కొండపోచమ్మ సాగర్‌యువకుల మృతిపై స్పందించిన హరీశ్ రావు



**సిద్దిపేట,,జనవరి,11,తెలంగాణ పత్రిక:** సరదాగా ఈత కొడుతూ ఐదుగురు యువకులు కొండపోచమ్మ సాగర్ లో మునిగి మృతి చెందారు. ఈ విషాద ఘటన శనివారం మధ్యాహ్నం ప్రాంతంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు యువకులను స్థానికులు కాపాడగా, ఐదుగురు గల్లంతయ్యారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు వెంటనే స్పందించారు. కొండపోచమ్మ సాగర్‌లో హైదరాబాద్ కు చెందిన ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందడం బాధాకరం.ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు అకాల మరణం చెందటం నా మనస్సును కలిచి వేసింది.

## కోతల కుట్రతోనే రైతు భరోసాపై షరతులు: నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి,11,తెలంగాణ పత్రిక:** రైతు భరోసాసహాయంలో కోతలు పెట్టేందుకే సీఎంరేవంత్ రెడ్డి ప్రభుత్వం పంటసాగు భూములకే సహాయం అంటూ షరతులు పెడుతుందని వ్యవసాయ శాఖమాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ రైతులు పండుగ సంతోషంగా చేసుకోలేని దుస్థితి ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుందని, ఎన్నికల్లో రైతు భరో సాను ఎకరాకు రూ. 15వేల నుంచి 12వేలకు తగ్గించిందన్నారు. రుణమాఫీలో కోతలు పెట్టినట్లుగానే రైతు భరోసాలో కోతలు పెట్టేందుకు పంట సాగు చేస్తేనే రైతు భరోసా ఇస్తామని అంటున్నా రని విమర్శించారు. మొన్నటి దాకా గుట్టలు, రాళ్లు, డిజిటల్ సర్వే, ఐటీ అంటూ చెప్పి ఇప్పుడు అందరికీ ఇస్తామని చెబుతూ కలెక్టర్ల సమావేశం పెట్టి భారం వారి మీద సీఎం భారం పెట్టారని విమర్శించారు.అసలు యాసంగిలో రైతులకు నీళ్లు ఇస్తేనే కదా పంట వేస్తారని, కృష్ణా బేసిన్‌లో యాసంగిపంటకు నీళ్లు ఇవ్వలేమని ప్రభుత్వం చేతులెత్తేసిందని,సాగునీరు లేకపోతే రైతులు పంటలు వేయరని.. పంటబోనస్ ప్రభుత్వం ఇవ్వదని గుర్తు చేశారు. వర్షాకాలంలో పంట పండి తే మా ఘనత అనికాంగ్రెస్ నేతలు అంటున్నారని,16లక్షల టన్నుల వడ్లుమాత్రమే సేకరించామని ప్రభుత్వం చెప్పిందని, సేకరించిన వడ్లకు పూర్తిగా బోనస్ ఇవ్వలేదన్నారు.



# ఘనంగా వడ్డె ఓబన్న 218వ జయంతి



పెబ్బేరు ప్రతినిధి జనవరి11 ( తెలంగాణ పత్రిక):పెబ్బేరు పట్టణంలో శనివారం స్వాతంత్ర్య పోరాట యోధుడు వడ్డె ఓబన్న 218వ జయంతి సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా నాయకుడు వడ్డె ఈశ్వర్ ఆధ్వర్యంలో సుబాష్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ వారు పంటలు పండకున్నా పన్నులు కట్టాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంటే సైరా నరసింహారెడ్డి సైన్యాధికారిగా ఉన్న వడ్డే ఓబన్న వారిపై మెరుపు దాడులు చేశారు. 1846 అక్టోబర్ 6న జగన్నాథ కొండ వద్ద బీకర పోరాటంలో ఓబన్న చివరి వరకు పోరాడి వీర మరణం పొందారు. అటువంటి మహనీయుడి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ప్రకటించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వడ్డెరులను చిరకాల ఆకాంక్ష ఎస్టీ సాధన డిమాండ్,సంచార జాతులమైన మేము రాళ్లు కొట్టి జీవనం కొనసాగిస్తున్నాము. కాబట్టి 50ఏళ్లకే ఫించన్లు నామినేటడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్,ఉపాధ్యక్షుడు బలరాం,యూత్ అధ్యక్షుడు వడ్డె అంజి,పట్టణ అధ్యక్షుడు, వడ్డె నరేష్,వడ్డెర సంఘంనాయకులు యాదగిరి,రామకృష్ణ,రాజు,ఎల్లస్వామి,లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, విజయ్, నాగన్న,తిరుపతయ్య,రాము,జనార్ధన్, రఘు, రాఘవేందర్ పాల్గొన్నారు.

# దుగ్యాల శ్రీనివాసరావు 4వర్ధంతి సందర్భంగా మహా అన్నదానం



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) :మాజీ శాసనసభ్యులు డాక్టర్ దుగ్యాల శ్రీనివాసరావు 4 వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వేల్తూరి మల్లేశం డి ఎస్ ఆర్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు రామ సహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి, (డిసిసిబి డైరెక్టర్) పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుగ్యాల శ్రీనివాసరావు చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ రోజు 100 ల మంది అంగన్వాడీ టీచర్లు ఉన్నారంటే దానికి కారణం దుగ్యాల శ్రీనివాసరావు అని అన్నారు.అయిన చనిపోయి నాలుగు సంవత్సరాలు అయినా కూడా మా అందరిలో బ్రతికే ఉన్నారన్నారు.శ్రీనివాస రావు పేరు చిరస్థాయిలో నిలిచెల (డి ఎస్ ఆర్) చారిట్రబుల్ ట్రస్ట్ నిర్వహించామన్నారు.ప్రతి సంవత్సరం శ్రీనివాస్ రావు పుట్టిన రోజు మరియు వర్ధంతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమాన్నరు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పుర్ లో సీజన్ 5 క్రికెట్ పోటీలు ప్రారంభం



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 11:చౌటాకుర్ మండలం బద్రి గూడెం గ్రామంలో సుల్తాన్పూర్ ప్రీమియర్ లీగ్ (ఎస్ పి ఎల్) సీజన్ 5 క్రికెట్ క్రీడోత్సవాలు శనివారం అట్టహసంగా ప్రారంభమయ్యాయి వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ క్రికెట్ క్రీడోత్సవాలను పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్. టిఆర్ఎస్ ఉమ్మడి మండలం సీనియర్ నాయకుడు పట్లల విజయభాస్కర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షుడు బండ్ల విట్టల్ రెడ్డి. పట్లోళ్ల మహేందర్ రెడ్డి ఇలా ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తాన్పూర్ ప్రీమియర్ లీగ్ (ఎస్ పి ఎల్) పేరుతో ప్రతి ఏటా ఈ క్రికెట్ క్రీడోత్సవాలను నిర్వహిస్తుంటారు ఎప్పటిలాగే ఈసారి కూడా సీజన్ 5 పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. కొర్పోల్. సుల్తాన్పూర్. సరప్ పల్లి. ఉప్పరిగూడెం. శేరిరాంరెడ్డిగడెం. బద్రి గూడెం గ్రామాలలోని యువకులు మాత్రమే ఈ క్రికెట్లో పాల్గొంటారు వారం రోజులపాటు దాదాపు 200 మంది యువకులు ఈ పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు

# ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలి : గంధం సైదులు

మునగాల – ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక)సంక్రాంతి సంబరాల్లో భాగంగా మునగాల మండల కేంద్రంలో ఈ నెల 13, 14 వ తేదీల్లో అమ్మానాన్న ఫౌండేషన్ లకమారపు రత్నమాల జ్ఞాపకార్థం మునగాల మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సామాజిక సేవా కార్యకర్త మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మునగాల మండల వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఈ పోటీల్లో మునగాల మరియు పరిసర ప్రాంత మహిళ సోదరీమణులందరూ పాల్గొనాలన్నారు. ప్రతి మహిళ సోదరీమణులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు అందజేస్తామని తెలిపారు. వీటితోపాటు పోటీల్లో పాల్గొని ప్రతి మహిళా సోదరికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేస్తామన్నారు. 13వ తేదీ భోగి పండుగ రోజున పోలీస్ స్టేషన్ పక్కన గల రాళ్ల బావి సెంటర్లో, మరియు రెండో రోజు సంక్రాంతి పండుగ రోజున కెనరా బ్యాంక్ పక్కన ఉన్న రషీద్ బజార్లో నిర్వహిస్తామన్నారు

# పత్తా లేని డి టి ఎఫ్

# రెండేళ్లుగా కూల్చని అక్రమ నిర్మాణాలు

## - మున్సిపల్,ఆర్డీఓ ,ఎం అర్ ఓ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు- అమాయకుల ప్రాణం మీదికి వస్తున్న కబ్జాలు- రెచ్చిపోతున్న కబ్జాదారులు- అనుమతులు లేకుండా నిర్మాణాలు- పట్టించుకోని ఉన్నతాధికారులు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 11:జిల్లా కేంద్రంలో ఆక్రమార్కులకు అడ్డే లేకుండా పోతోంది. మున్సిపల్ పరిధిలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. కొందరు మాఫియాలా తయారై అనుమతులు లేకుండా పట్టణంలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగిస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు. అధికారులకు ముడుపులు చెల్లిస్తూ ప్రభుత్వ స్థలాలను దొంగ రిజిస్ట్రే షన్లు చేసుకుంటున్నారు. బాధితులు అధికారులకు మొర పెట్టుకున్నా పట్టించుకోకపోవడం తో కొందరు కార్యాలయాల చుట్టూ తిరగలేక మనసికంగా కృంగి పోతూ రోగాల బారిన పడుతున్నారు. ఇంటి నిర్మాణం చేపట్టాలంటే మున్సి పాలిటీ అనుమతి ఉండాలి. కానీ, కొందరు నిబం ధనలను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు చేపడు తున్నారు. జీ ప్లస్టూ ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకుని సెల్లార్ పాటు అదనంగా మరో ఫ్లోర్ నిర్మిస్తున్నారు. మున్సిపల్ అధికారులు తూతూ మంత్రంగా అక్రమ నిర్మాణాలను కూల్చినా.. కొన్ని రోజులకే మళ్లీ నిర్మాణం చేపడుతున్నారు. ఇన్నాళ్లు బీఆర్ఎస్ నాయకుల అండదండలతో సంగారెడ్డిలో అక్రమార్కులు రెచ్చిపోయారని ఆరోపణలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వమైనా ఆక్రమ నిర్మాణా లపై ఉక్కుపాదం మోపాలని స్థానికులు



కోరుతు న్నారు. సంగారెడ్డి పలు ప్రాంతాలు ప్రధాన రహదారి, బైపాస్ రోడ్లో దర్జాగా చుట్టూ రేకులతో కాంపౌండ్ వాల్ నిర్మించారు. అక్రమ నిర్మాణాలపై కొందరు ప్రజాప్రతినిధులు మున్సి పల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. మున్సిపల్ జనరల్ బాడీ మీటింగ్ లలో సైతం అక్రమ నిర్మాణాలపై అధికారులు, ప్రజాప్రతినిధులకు మధ్య వాగ్వాదం చోటుచేసు కుంది. కొందరు సామాన్య ప్రజలు కబ్జాల విషయంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని పలువురు కౌన్సిలర్లు. స్థానికులు, బాధితులు ఆరోపిస్తున్నారు. రెండేళ్లుగా స్పందించని టాస్ఫోర్స్ పట్టణంలోని రాజంపేట రోడ్డులో అక్రమ నిర్మా ణాన్ని కూల్చాలని గత ఏడాది జిల్లా టాస్ఫోర్స్ సూచించారు. అయినా ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసు కోలేదు. ఈ



OFFICE OF THE MUNICIPAL COUNICL, SANGAREDDY
DISTRICT:: SANGAREDDY

From
Sri. B. Chandra Sheker
Municipal Commissioner
Sangareddy Municipality
Sangareddy District

To
The Revenue Divisional Officer
District Task Force
Sangareddy

Lr.No.G1/ 144 /2022, Dt: 09.06.2023

Sir,

Sub:- Sangareddy Municipality – Town Planning Section – Construction of unauthorized constructions/ deviations to sanctioned plan and extra floors initiate necessary action – Req- Reg.

Ref:- District Collector, Sangareddy Proc.no. 164/74/2021, Dt: 15.07.2021.

*****

With reference to the above subject & reference cited, it is submitted that, the following Un-authorized constructions/deviation constructions/extra floors on permitted floors identified in Sangareddy Municipality limits.

| Sl. No | Ward. No | Name of the Owner | H.No/Sy.No & Locality | Permitted Constructions | Deviations / Un-authorized | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 15 | 1.Malika Zeeshan 2. Rafath Fathima | 374/1, Indira colony, RAJAMPET, Sangareddy | UC | UC | Un-authorised Construction |

Hence it is requested to take necessary action on the above said construction as per Municipal Act 2019.

Yours faithfully
Commissioner
Sangareddy Municipality

Copy submitted to the District Collector, Sangareddy for favour of kind information.
Copy submitted to the Additional Collector (LB), Sangareddy for favour of kind information.

13 JUN 2023

విధంగా సంగారెడ్డిలో అక్రమ నిర్మా ణాల విషయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ అలసత్వం ప్రదర్శిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. తూతూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టడంతో.కొన్నిరో జులకే మళ్లీ నిర్మాణాలు చేపడుతున్నారు. అలాగే టౌన్ ప్లానింగ్ అధికారుల అలసత్వంతో ప్రభుత్వానికి ఆదాయానికి గండిపడుతోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కొందరు మున్సిపల్ అధికారులు కూడా కబ్జాదారుల నుంచి ముడుపులు తీసుకుని అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్యాలయం చుట్టూ తిరిగి రోగాల బారిన పడ్డాను.. రాజయ్య... రాజంపేట .... నా ప్లాటును కొందరు దుండగులు దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నిసార్లు మున్సిపల్ ఆఫీసు, ఆర్డిఓ ఆఫీస్ ఎం అర్ ఓ ఆఫీస్ చుట్టూ తిరిగిన కనికరించడం లేదు. చేసేదేమీ లేక మానసిక బాధతో అనారోగ్య పాలవుతున్నాను.నాకు ఏమైనా జరిగితే అధికారులే బాద్యులు అవుతారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నా స్థలం నాకు ఇప్పించాలి

# ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ "వేల గొంతులు- లక్షల డప్పులు"



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 11(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామం మాదిగ పల్లెలో ఈనెల 19 న మందకృష్ణ మాదిగ హనుమకొండ కు ఫిబ్రవరి 7న జరిగే వేల గొంతులు లక్షలాది డప్పుల సన్నాహ సదస్సుకు వస్తున్న సందర్భంగా మాదిగలు ఉప కులాలు సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు పాల్గొని ఎస్సీ వర్గీకరణ సాధనకు తమ వంతు తోడ్పాటును అందించాలని దండోరా వేయడం జరిగింది.

# పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైవిరెడ్డి విజ్ఞానకేంద్రం ప్రారంభం

మునగాల – ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైవిరెడ్డి విజ్ఞానకేంద్రాన్ని (గ్రంథాలయం) సూర్యా పేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు శనివారం ప్రారంభించారు. అనంతరం వైవిరెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు అధ్యక్షత వహించారు. వంగవీటి రామారావు మాట్లాడుతూ పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం అని పందిరి ఫౌండేషన్ చైర్మన్ నాగిరెడ్డి ని కొనియాడారు. గ్రంథాలయంను విద్యార్థులు ఉపయోగించుకొని, ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని, అదేవిధంగా ఉద్యోగాలు సాధించుకోవచ్చని అన్నారు. ప్రభుత్వం నుంచి తన వంతుగా సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన 10 మంది అభ్యర్థులను పందిరి ఫౌండేషన్ తరపున ముఖ్య అతిథులు శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో



టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి, మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వర రావు, సీనియర్ జర్నలిస్టు హరి కిషన్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నూతన మండల అధ్యక్షని ఎన్నిక



బోయినపల్లి (తెలంగాణ పత్రిక జనవరి 11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లో ఈ రోజు భారతీయ జనతా పార్టీ బోయినిల్లి మండల బిజెపి నూతన అధ్యక్షునిగా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎడపల్లి పరశురాములు, ను ఎన్నుకోవడం జరిగింది, ముందు ఉన్న అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి,పదవి కాలం ముగియడంతో నూతన అధ్యక్షుడి గా పరశురాములు,ను ఎన్నుకోవడం జరిగినది.

# మంత్రి దామోదర్ ను కలిసిన సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అందోల్ కృష్ణ

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 11)రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ చౌటకూర్ మండలం చక్రియాల గ్రామ మాజీ సర్పంచ్. సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు. సీనియర్ కాంగ్రెస్ నేత అందోల్ కృష్ణ కలిశారు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి దామోదర్ ను శనివారం వెళ్లి కలిశారు ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి మకర సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు చక్రియాల గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని అందోల్ కృష్ణ కోరారు శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు సిమెంట్ రహదారి ఏర్పాటుకు ఇప్పటికే లక్షల నిధులను మంజూరు చేయడంతో పనులు కూడా పూర్తి అయ్యాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఇటీవల శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ



స్వామి ఆలయ కొత్త పాలకవర్గం ఏర్పాటు చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు వీలు చూసుకుని ఆలయ సందర్శనకు రావాలని మంత్రి దామోదర్ రాజనర్సింహకు అందోల్ కృష్ణ విజ్ఞప్తి చేశారు

# న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలి

## - రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్



చేర్యాల/సిద్దిపేట జిల్లా, జనవరి 11 (తెలంగాణ పత్రిక): ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లాలోని చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట మరియు మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని చెప్పారు. ప్రస్తుతం పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతంలో కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు. జిల్లా ప్రిన్సిపాల్ , సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరు లకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అని దానిని సహకారం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి లు హైకోర్టు జడ్జిని మరియు జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిస్టిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## విస్తరణ కోసం సామ్రాజ్యవాదం పాట్లు!

తన ప్రభావాన్ని, తన పెత్తనం కింద ఉండే భూభాగాన్ని సైతం విస్తరించుకోడానికి ద్రవ్య పెట్టుబడి అనివార్యంగా తీవ్రంగా పాటు పడుతుంది" అని లెనిన్ తన ప్రసిద్ధ గ్రంథం "సామ్రాజ్యవాదం- పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ"లో పేర్కొన్నారు. సామ్రాజ్య వాద దేశాలు వాటిలో అవి తీవ్ర శత్రుత్వంతో తలపడుతున్న కాలంలో లెనిన్ ఈ గ్రంథాన్ని రాశారు. ఆ కాలంలో ప్రత్యర్థులుగా ఉన్న ఆ యా దేశాల ద్రవ్య పెట్టుబడులు అప్పటికే ప్రపంచాన్ని తమ నడుమ పంచుకుని వున్నందున ఇక విస్తరించడానికి అదనంగా మిగిలిన జాగా అంటూ ఏదీ లేకపోయింది. అందుచేత తమ తమ పెత్తనాల కింద ఉన్న ప్రాంతాలను మళ్ళీ మరోసారి పునర్విభజన చేసుకోవడం మినహా వారికి వేరే దారి లేకపోయింది. అందుకు పరస్పరం యుద్ధాలలో తలపడడం తప్ప వేరే పద్ధతి లేకుండా పోయిం ది. ఐతే ఆ యుద్ధాలు సామ్రాజ్యవాదం మొత్తంగా బలహీన పడడానికే దారి తీశాయి. అంతేకాక, సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడిపోయి విప్లవాల ద్వారా సోషలిస్టు దేశాలు ఏర్పడడానికి, ఆ సోషలిస్టు దేశాల మద్దతుతో అనేక వలస దేశాలు సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుంచి బైట పడడానికి కూడా ఆ పరిస్థితులు దారి తీశాయి. అనంతర కాలంలో పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగింది. అంతేగాక అది బలపడింది. ఆ శక్తితోనే ద్రవ్య పెట్టుబడి ఇప్పుడు సామ్రాజ్యవాదుల నడుమ ఉండే వైరుధ్యాన్ని అదుపు చేయగలుగుతోంది. అక్కడితో ఆగకుండా ఇప్పుడు యావత్తు ప్రపంచమూ తన స్వైర విహారానికి దాసోహం అనాలనే వైఖరి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐక్యంగా వ్యవహరిస్తున్న సామ్రాజ్యవాద శిబిరం ఒకప్పుడు తన పెత్తనం కింద ఉన్న భూభాగాల్లో మళ్ళీ పెత్తనం చెలాయించడానికి తయారౌతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, సామ్రాజ్యవాదం తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి రెండు మార్గాలను అనుసరిస్తున్నాయి. మొదటిది: ప్రపంచం మొత్తం మీద నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను బలవంతంగా రుద్దడం. ఈ విధానాలు వలస విముక్తి అనంతరం ఆ యా దేశాలు సాధించిన పురోగతిని దెబ్బ తీస్తాయి. రెండవది: ఈ మొదటి ప్రయత్నం పని చేయని చోట్ల యుద్ధాలను పురికొల్పడం. నయా ఉదారవాద వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని బలహీన పరచింది. తన ఉత్పత్తి కార్యకలాపాలనన్నింటినీ తక్కువ వేతనాలకే పని చేసే కార్మికులుండే మూడవ ప్రపంచ దేశాలకు తరలించుకు పోతానని బెదిరిస్తూ అది అభివృద్ధి చెందిన దేశాల కార్మిక వర్గాన్ని బెదిరిస్తోంది. ఆ విధంగా అక్కడ వేతనాలను పెరగనివ్వకుండా స్తంభింపజేసింది. ఉత్పత్తి కార్యకలాపాలు తరలివచ్చిన మూడవ ప్రపంచ దేశాలలో సైతం కార్మికుల నిజ వేతనాలలో పెరుగుదల ఏమీ లేదు. అక్కడ నిరుద్యోగం ఏ మాత్రమూ తగ్గకపోవడమే దీనికి కారణం. వేతనాలలో ప్రపంచం మొత్తం మీద ఎక్కడా పెరుగుదల లేకపోవడంతో బాటు శ్రామిక ఉత్పాదకత బాగా పెరిగింది. దాని ఫలితంగా ఆర్థిక సంపదలో పెట్టుబడిదారుల వాటా బాగా పెరిగింది. ముఖ్యంగా సంపన్న దేశాల వాటా బాగా పెరిగింది. ఆర్థిక అసమానతలు వేగంగా పెరిగిపోయాయి. దానితోబాటు శ్రామికుల వేతనాలలో పెరుగుదల లేని కారణంగా వారిలో అత్యధికులు, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల శ్రామికులు పోషకాహార లేమితో బాధ పడుతున్నారు. మరోపక్క సంపన్నుల వద్ద పోగుబడే సంపద ఎంత పెరిగినా, వారి వినిమయం ఆ మేరకు పెరగదు. కనుక సమాజంలో అధికోత్పత్తి సమస్య ముందుకొచ్చింది (అధికోత్పత్తి అంటే ఉత్పత్తి అయ్యే సరుకుల పరిమాణం పెరగడం అని మాత్రమే అనుకోరాదు. ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉత్పత్తి ఉంటే అది అధికోత్పత్తి అవుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఉత్పత్తి అయ్యే సంపద ఇదివరకటి స్థాయిలోనే ఉన్నా అది అధికోత్పత్తి అవుతుంది. ఈ అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడానికి కీన్స్ సూచించిన మార్గం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. ఆ మార్గం ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో అమలు చేయడం ప్రభుత్వాలకి సాధ్యం కాదు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి దేశంలో డిమాండ్‌ను బలపరచడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది ద్రవ్య లోటును బాగా పెంచి రుణాలు తెచ్చి దానిని ఖర్చు చేయడం. రెండవది సంపన్నుల మీద అధికంగా పన్నులు వేసి ఆ ధనం ఖర్చు చేయడం. ఈ రెండు మార్గాలూ నయా ఉదారవాదానికి అంగీకారం కాదు. దానిని కాదని ఏ దేశమైనా ముందుడుగు వేస్తే వెంటనే ఆ దేశం నుండి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒక్కపాటున తరలిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడుతుంది. అందుచేత ప్రతీ దేశమూ దాని నిబంధనలకు తలొగ్గి వ్యవహరిస్తున్నది. నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో అనివార్యంగా తలెత్తిన ఈ అధికోత్పత్తి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యంలోకి నెడుతోంది. ఇదే సమయంలో నయా ఫాసిజం ఉవ్వెత్తున ముందుకొస్తోంది. ఈ నయా ఫాసిస్టు శక్తులతో కార్పొరేట్లు జత కట్టడానికి అనుకూలంగా ఉంటాయి. ఎందుకంటే నయా ఫాసిజం ప్రజానీకపు దృష్టిని ప్రస్తుత ఆర్థిక దోపిడీ నుంచి పక్కకు మళ్ళించగలిగే శక్తి కలిగివుంది. నయా ఫాసిస్టులు ప్రజల ముందు వారి నిత్య జీవితపు భౌతిక పరిస్థితుల గురించి కాక, ఆ ప్రజల్లోని ఏవో కొన్ని మైనారిటీ సమూహాలపై (అవి మత పరంగా కాని, జాతి పరంగా గాని మైనారిటీలు కావచ్చు) విద్వేషాన్ని రెచ్చగొట్టి వారిని పరాయివారిగా చిత్రిస్తుంది. కొన్ని దేశాలలో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. మరికొన్ని దేశాలలో అధికారం కోసం అర్రులు చాస్తున్నాయి. ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థల్లో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని పూర్తిగా చేజిక్కించుకోడానికి సాపేక్షంగా కొంత సమయం పట్టవచ్చు. ఈ నయా ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ యా దేశాలలో అధికోత్పత్తి సమస్య పరిష్కారం కాదు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నయా ఉదారవాద చట్రం లోపలే నడుస్తూ వుంటుంది. అందుచేత అక్కడ ప్రభుత్వ వ్యయం పెంచి అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడం ఆ నయా ఫాసిస్టు ప్రభుత్వాలకి కూడా సాధ్యం కాదు. ఆ యా దేశాల ప్రభుత్వాలు ఆర్థిక మాంద్యం సమస్యని పరిష్కరించడంలో విఫలం అయినందువల్ల అక్కడ నయా ఫాసిస్టు శక్తులు బలపడితే దానికి సామ్రాజ్యవాదాన్ని ఎలా బాధ్యుల్ని చేస్తారు మీరు? అని కొందరు అడగవచ్చు. సమాధానం ఒక్కటే. ఆర్థిక మాంద్యం నుండి బైట పడాలంటే ఏ దేశమైనా నయా ఉదారవాద చట్రం పట్టునుండి బైట పడాలి. అలా బైట పడేందుకు ఏ దేశమైనా ప్రయత్నిస్తే వెంటనే సామ్రాజ్యవాద దేశాలు, మరీ ముఖ్యంగా అమెరికా ఆ దేశం మీద ఆంక్షలు విధిస్తాయి. ఆ విధంగా సామ్రాజ్యవాదం తన గతకాలపు పెత్తనాన్ని తిరిగి సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచమంతటా ప్రజానీకాన్ని తీవ్ర దారిద్ర్యంలోకి, కడగండ్లలోకి నెట్టడమే కాకుండా నయా ఫాసిస్టు శక్తులు బలపడడానికి సైతం ఊతం ఇస్తున్నాయి. ఇక సామ్రాజ్యవాదం అనుసరించే రెండో మార్గం యుద్ధాలను పురికొల్పడం. ప్రస్తుతం నడుస్తున్న రెండు యుద్ధాలూ ప్రపంచాన్ని వినాశనం అంచుకు నెడుతున్నాయి. ఈ రెండు యుద్ధాలూ ఇలా కొనసాగడానికి వాటి వెనుక సామ్రాజ్యవాదం పోషిస్తున్న పాత్రే ప్రధాన కారణం. అంతే కాదు, ఈ రెండు యుద్ధాలూ అణు యుద్ధాలుగా మారిపోయే ప్రమాదం కూడా ఉంది.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా కుదేలైంది

- అన్ని వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం- మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి
- మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన- హాజరైన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



కుకునూరుపల్లి, జనవరి 11,(తెలంగాణ పత్రిక):పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా కుదేలైందని, రాష్ట్రం అప్పుల్లో కోరుకుపోయిందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు సిద్ధపడుతుందని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం తూముకుంట నర్సారెడ్డి కొబ్బరికాయ కాయ కొట్టి శంకుస్థాపన చేసారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనిలో పదిలక్షల రూపాలయతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసారు. మండలంలోని బొబ్బాయిపల్లి గ్రామంలో ఎనిమిది లక్షల రూపాయలతో చేపట్టనున్న అంగన్వాడీ భవన నిర్మాణనికి భూమి పూజ చేసారు. అదే విధంగా బొబ్బయిపల్లిలో చేపట్టనున్న పోచమ్మ పానాది సీసీ రోడ్డు పది లక్షల రూపాయల పనికోసం శంకుస్థాపన చేసారు. మొత్తం ఇరవై ఎనిమిది లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా కుదేలైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఒక్కొక్కటిగా అభివృద్ధి కార్యక్రమాలను చేస్కుంటూ ముందుకు వెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేసేందుకు సర్వే నివేదిక ప్రభుత్వానికి అందిన వెంటనే ఇండ్ల నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టియ్యడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే ఆస్తులు పెంచుకొని వందల ఎకరాల్లో ఫార్మ్ హౌస్ లు నిర్మించుకున్నారని అయన దుయ్యాబట్టారు. పేదలకు మాత్రం ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన పాపానికి కేసీఆర్ ప్రభుత్వం పోలేదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేసారు. తెలంగాణ ప్రజలు సాకారం చేసుకున్న స్వరాష్ట్రంలో ఏ వర్గానికి కూడా న్యాయం జరగలేదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ కుటుంబ పాలనలో తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం యొక్క ఆస్తులు వేల కోట్లకు పడగలెత్తాయన్నారు. తమ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడికి చేరువై పనిచేస్తుందన్నారు. మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి మాట్లాడుతూ ఎప్పుడైతే టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారిందో అప్పుడే తెలంగాణలో ఆ పార్టీ భూస్థాపితం అయిందని విమర్శించారు. దేశంలో ప్రాంతీయ పార్టీల శఖం ముగిసిందని ఆయన అన్నారు. దేశ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్రం కూడా రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డప్పు చప్పుళ్లతో, బాణసంచ కాల్చి కార్యకర్తలు నర్సారెడ్డికి, రాష్ట్ర పార్టీ నేతలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఐలం శివ, కాచం నవీన్ కుమార్, మిట్టపల్లి రుషి, కందుకూరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీలు తూమ్ మహేందర్, ఇండ్ల కనకయ్య ముదిరాజ్, మండలం కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు అబేద్ అలీ, నాయకులు తూమ్ శ్రీకాంత్ రెడ్డి, కోల ఉపేందర్, కిష్టారెడ్డి, పాక్స్ డైరెక్టర్ నర్సింహా చారి, కొప్పునూరి వీరేషం, రెడ్డమైన రవీందర్, గ్రామ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, కన్నమైన మహేష్ యాదవ్, తూమ్ నవీన్, సంతోష్ రెడ్డి, ఈగ తిరుపతి, మల్లం లక్ష్మణ్, శివ, పత్తిరి రాము, గొడగు బాబు, ఇండ్ల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం విజవంతం అయిందని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# మాలలపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

### మాల మహానాడు జిల్లా నేతలు.

ఖమ్మం టౌన్ /(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 11) మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది ,ఈ సమావేశమునకు ఎస్సీ వర్గీక రణ వ్యతిరేక పోరాట కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ మాలలపై ఎమ్మార్పీఎస్ నాయకులు కళాకారులు చేస్తున్న అసత్య ప్రచారాలు దూషణలు మానుకోవాలని హెచ్చరించారు ,రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరిచేందుకు మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు జనవరి 15 నుండి గ్రామాల్లో మండలాల్లో పర్యటించి మాలలను చైతన్య పరుస్తామని గుంతేటి తెలిపారు మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన ఎస్సీ రిజర్వేషన్లను మాల మాదిగ ఉపకులాల లో లబ్ధి పొందిన వారు విద్య ద్వారా ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లను పొందారని మాదిగల అవకాశాలను మాలలు గుంజుకోలేదని అందరూ అభివృద్ధిని సాధించాలని లింగాల రవికుమార్ అన్నారు .ఇప్పటి వరకు మాల మాదిగ ఉప కులాల జనాభా ఎవరు ఎంత మేరకు రిజర్వేష న్లు పొందారో ప్రభుత్వపరంగా ఎలాంటి సర్వే జరగలేదని అలాం టప్పుడు మాలలే ఎక్కువ లబ్ధి పొందారని ఎలా అంటారని



లింగాల ప్రశ్నించారు ప్రస్తుత జనాభా ప్రకారం 15% నుండి 20% కు ఎస్సీ రిజర్వేషన్ లు పెంచాలని ప్రైవేటు లో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాల మహానాడు జిల్లా నేతలు వరద నరసింహారావు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ గాదరి బాబు సప్పిడి ప్రభాకర్ దాసరి శ్రీనివాస్ తలారి రాధాకృష్ణ పేరం మల్లయ్య కొరివి భాస్కర్ కామ ప్రభాకర్ జి శ్రీనివాస్ కరాటే వేణు మేనయ్య కొప్పుల రామారావు కాసి మల్ల వెంకటేశ్వర్లు ఫిరంగి నరసింహారావు గురుమూర్తి గుండ మాల అంజి రెంటాల ఉపేందర్ బాలకృష్ణ మహిళా నాయకురాలు నీలవేణి తదితరులు పాల్గొన్నారు

## వాహనదారున్ని అభినందించి శాలువాతో సన్మానించిన గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక):తన వాహనంపై ఉన్న పది పెండింగ్ చాలన్లు తనంతట తాను పోలీస్ స్టేషన్కు వచ్చి చెల్లించినందుకు గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారున్ని అభినందించి శాలువాతో సన్మానించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా పోలీసులు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలకు ఆకర్షితుడై గజ్వేల్ మండలం బెజగామ గ్రామానికి చెందిన అందే కరుణాకర్ తనంతట తను స్వచ్ఛందంగా శనివారం ఉదయం గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి తన బైకు మీద ఉన్న పది పెండింగ్ చాలాన్లు రూ. 4145 చెల్లించారు. వాహనదారుడు కరుణాకర్ తనంతట తాను వచ్చి చెల్లించినందుకు గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బంది కలసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ కరుణాకరును ఆదర్శంగా తీసుకొని పెండింగ్ చాలాన్ల వాహనదారులు పోలీసులు వాహనాలు ఆపినప్పుడు కాకుండా స్వచ్ఛందంగా వచ్చి పెండింగ్ చాలాన్స్ కట్టుకోవాలని సూచించారు.

# బోయినిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 11) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో బోయినిపల్లి మండల పవర్ లూమ్స్ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం నిర్వహించారు.పవర్ లూమ్ సంఘం అధ్యక్షులు దూస జనార్దన్, మాటడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్రంలోని చేనేత జౌళి కార్మికుల కోసం 168 కోట్లతో చేనేత అభయ హస్తం పథకం ప్రారంభించి పవర్ లూమ్ కార్మికుల అభివృద్ధికి కృషి చేయడం సంతోష కరమని తెలిపారు.రాష్ట్రం లో పవర్ లూమ్ కార్మికులకులకు 5 లక్షల ఇన్స్యూరెన్స్ ,భరోసా 18 వేలు ఇవ్వటం , త్రిఫ్ట్ పథకం గత ప్రభుత్వంలో 36 నెలలు ఉండేది అని ,ఇప్పుడు 24 నెలలు చేయడం గొప్ప విషయం అని , చాలా సంతోషం అని ముఖ్యమంత్రి కి మరియు రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్,కి మరియు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం, కి అభినందనలు తెలిపారు.భవిష్యత్ లో ఇదే విధంగా పవర్ లూమ్స్ సంక్షేమం కోసం పని చేయాలని కోరారు.ఈ కార్యక్ర మం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణా



రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ ,నేతలు సంబ లచ్చయ్య, లక్ష్మారెడ్డి. మహేష్, హుస్సేన్ ,సంఘం నాయకులు దుస జనార్దన్, ఉపాధ్యక్షులు శ్రీపతి దేవయ్య ,కార్యదర్శి బిళ్ళ రమేష్ ,కోశాధికారి శ్రీపతి రవీందర్ ,డైరక్టర్ లు మ్యాన రమేష్ ,శ్రీపతి జనార్దన్ , బీమనతుని శ్రీనివాస్ ,దేవసని శ్రీనివాస్ ,కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## దళిత నాయకులను పరామర్శించిన డిబిఎఫ్ నేత పి.శంకర్



దుబ్బాక ప్రతినిధి, జనవరి11(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో సీనియర్ దళిత నాయకులు బండారు లాలయ్య, బొల్లం స్వామి, గంగాధరి మహెందర్ లను దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ బృందం శనివారం పరామర్శించింది. తిర్మలాపూర్ గ్రామానికి చెందిన సినియర్ దళిత నాయకుడు బండారు లాలయ్య తల్లి మరణించ డంతో పి.శంకర్ లాలయ్య ను పరామర్శించారు. ఇటివల సూరంపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బొల్లం స్వామి తల్లి రాజవ్వ, అదె గ్రామానికి చెందిన దళిత నాయకుడు తెలంగాణ ఉద్యమ కారులు ప్రజా కళాకారుడు గంగధారి ప్రభాకర్ మరణించడంతో ఆయా కుటుంబాలను పరామర్శించి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా నాయకులు పి.కిరణ్, బొల్లం యాదగిరి, మనకిబాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# చిత్ర పటానికి పాలాభిషేకం

కుకునూరుపల్లి, జనవరి 11,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ ఉద్యోగులకు కూడా వేతనాలు చెల్లించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించినట్లే గ్రీన్ ఛానల్ ద్వారా తమకు కూడా వేతనం చెల్లించే విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ ఉద్యోగుల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఉద్యోగ భద్రతలేని ఈ ఉద్యోగంతో విధి నిర్వహణలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయినా పట్టించుకున్న నాథుడే లేడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ ఉద్యోగుల రెగ్యులరైజషన్ సమస్యకు కాంగ్రెస్, ప్రజా ప్రభుత్వంలో పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం సంఘం నాయకులు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ర్యాగల లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల శ్రీధర్ యాదవ్, కోశాధికారి పరశురాములు, రవి, వేణు, చిలుముల భాగ్యలక్ష్మి, కరుణాకర్ తదితర సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## సిఎం సహాయ నిధుల చెక్కుల పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు

మఠంపల్లి,జనవరి11,(తెలంగాణ పత్రిక)మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి మండల పరిధిలో గల చౌటపల్లి గ్రామంలో సిఎం సహాయానిధి చెక్కులను శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణి చేసినారు కారెంగుల పాపయ్య కి 60000,బాపనపల్లి చిన్న కాషయ్య కి 60000 ల రూపాయలు,గుండెపంగు ముత్తయ్య కి 28000 ల రూపాయల చెక్కులను చౌటపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రామిరెడ్డి, వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ సింగరపు అరుణ సైదులు మాజీ ఎంపి పి కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ ఇరిగేల సీతారాంరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోడలింగయ్య లు బాధితులకు చెక్కుల పంపిణి చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గుండెపంగు కృష్ణవేణి నరేష్, చక్కర సుధాకర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

## మోకు దెబ్బ క్యాలెండరును ఆవిష్కరించిన ఎక్సయిజ్ సీఐ నరేష్ రెడ్డి



నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంహాత్సరం 2025-26 క్యాలెండరును స్థానిక ఎక్సయిజ్ కార్యాలయం లో సీఐ నరేష్ రెడ్డి శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గం ప్రజలకు సంంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్సయిజ్ ఎస్ఐ శ్రావని,మోకుదెబ్బ స్టేట్ వర్కింంగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సొల్తీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, లహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, చీకటి చిరంజీవి గౌడ్ జూనూరి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న తెలంగాణ లోకాయుక్త చైర్మన్...



జగిత్యాల జనవరి 11(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు తెలంగాణ లోకాయుక్త చైర్మన్ జస్టిస్ సీవి వెంకటరాములు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.వెంకటరాములుకు దేవస్థానం పక్షాన పూర్ణకుం భంతో మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప దర్శన అనంతరం వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు రమణయ్య , సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్ , ఎస్ఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన




గరిడేపల్లి,జనవరి 11(తెలంగాణ పత్రిక):మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయలతో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో తొమ్మిదవ వార్డ్ లో మాజీ ఎంపీపీ,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆశరమేష్ సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలపట్ల వెంకటేశ్వర్లు,సోషల్ మీడియా ఇన్చార్జ్ బత్తినిరాంబాబు గౌడ్, మచ్చ హుస్సేన్,వనపర్తి గురవయ్య,చామకూరి గురుస్వామి,మచ్చ లింగస్వామి,ప్రభాకర్, నందిపాటి రాజేష్,దాసరి శ్రీను, అందే వెంకటేశ్వర్లు,సత్యం, వెంకన్న,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పై నుండి జారి గీత కార్మికునికి గాయాలు....



హుజురాబాద్ జనవరి 11 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తూ నాగపురి విజయ్ అనే గీత కార్మికుడు గాయల పాలైనట్లు జమ్మికుంట గీత కార్మిక మండల అధ్యక్షుడు పూదరి విజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నిత్యం కల్లు గీసుకునే గీత కార్మికుడు బుధవారం రోజున కల్లు గీసుకోవడానికి వెళ్లగా అక్కడ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడని తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే ప్రభుత్వం స్పందించి సదరు గీత కార్మికున్నీ ఆదుకోవాలని వారు కోరారు.

## పండక్కి వెళ్తున్నారా? జాగ్రత్త.. పోలీసులు ఆటో-మైక్ ద్వారా హెచ్చరిక..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 11: పండగల కోసం ఇళ్లకు తాళాలు వేసి ఊరెళ్లే ప్రజలను జాగ్రత్తలను పాటించాలని కోరుతూ కేసముద్రం పోలీసులు ఆటో మైకు ద్వారా హెచ్చరిస్తున్నారు. ఎస్సై మురళీధర్ ఆదేశాల మేరకు వినూత్న రీతిలో మండలంలోని వివిధ గ్రామాలలో ఆటో మైక్ ద్వారా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు.ఇంట్లో లైట్లు వేసి ఉంచాలని, పక్కిండ్ల వారికి చెప్పాలని,సీసీ కెమెరాలు ఉంటేసిసీ టీవీలనుపరిశీలించాలని,నగదు నగలు ఉంచవద్దని తదితర సూచనల తో కూడిన పోస్టర్లను ఆటోలకు అతికించారు. మైకుల ద్వారా చెప్పారు. ఈ వినూత్న ప్రచారంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించండి.. క్షేమంగా గమ్యస్థానం చేయండి..

- ఒక రోడ్డు ప్రమాదంతో ఆ కుటుంబం అంతా చిన్నాభిన్నమవుతుంది
- మరణం లేని కారణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే
- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టఫర్
- గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్ వద్ద ప్రయాణికులకు అవగాహన




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక): ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్మే స్థానాలకు చేరుకోవాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టఫర్లు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాత్సవాల సందర్భంగా త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ రాంగ్ సైడ్ డ్రైవింగ్ పై వాహనదారులకు, ప్రజలకు, యువకులకు గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్ చౌరస్తాలో గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రిస్టఫర్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక రోడ్డు ప్రమాదంతో ఆ కుటుంబం అంతా చిన్నాభిన్నమవుతుందని, మరణం లేని కారణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమేనని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ మీకు ప్రమాదం ఎదురుగా వచ్చే వాహనదారులకు కూడా ప్రమాదమని స్పష్టం చేశారు. ఒక చిన్న మిస్టేక్ జీవితాన్ని నాశనం చేస్తుందని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం శుక్రవారం గజ్వేల్ పట్టణం ఇందిరాపార్కు చౌరస్తాలో వాహనదారులకు ప్రజలకు రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరమని, మోటార్ సైకిల్ వాహనాలు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు వాహన యజమానులు సరదాల గురించి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుందని తెలిపారు. సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగలవద్దన్నారు. ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ తోటి వాహదారులను, పాదాచారులను, భయబ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతున్నందున ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైనా, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుకని, అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాలపై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగదీశ్వర్, వెంకట్రాంరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ట్రాఫిక్ సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ హైదరాబాద్ క్లస్టర్ కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్ఎటీ హెచ్ఐ) పథకం కింద రూ. 60 కోట్ల గ్రాంట్ ప్రదానం



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 11(తెలంగాణ పత్రిక)ఐఐటీ హైదరాబాద్ క్లస్టర్ కు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్ ఎ టీ హెచ్ ఐ) పథకం కింద రూ. 60 కోట్ల గ్రాంట్ ప్రదానం చేశారు. ఐఐటి హైదరాబాద్ క్లస్టర్ లో భాగస్వామిగా ఉన్న ఇన్స్టిట్యూట్‌లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ కూడా ఒకటి. నిట్ వరంగల్ లోని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ (సి ఆర్ ఎఫ్ ఐ), డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా (ఎస్ ఏ టీ హెచ్ ఐ) ప్రాజెక్ట్ కింద ఐ ఐ టి హైదరాబాద్ లో స్థాపించబడిన (సెంటర్ ఫర్ ఇన్-సిటు అండ్ కోరిలేటివ్ మైక్రోస్కోపీ) సౌకర్యంపై వర్క్‌షాప్‌ను నిర్వహించింది. కో-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్, ప్రొ ..శౌర్య దత్తా గుప్తా, ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్ కోసం రూపొందించిన 1 కోటి నుండి 30 కోట్ల విలువైన అధునాతన మైక్రోస్కోపీ సాధనాల గురించి మాట్లాడుతూ, ఇప్పుడు నిట్ వరంగల్ వినియోగదారులకు అందుబాటులో ఉంది అన్నారు. ఎస్ ఎటీహెచ్ ఐ భాగస్వామ్యంలో భాగంగా, నిట్ వరంగల్‌కు చెందిన విద్యార్థులు మరియు పరిశోధకులు మైక్రోస్కోపీ పరికరాలను ఉచితంగా ఉపయోగించుకోవచ్చని వరంగల్ నోడల్ అధికారి ప్రొఫెసర్ పి వి శ్రీలక్ష్మి తెలిపారు. సెషన్ కోఆర్డినేటర్ హరీష్ మడుపు, మార్గదర్శకాల పరిధిలో ప్రయోగాత్మక శిక్షణ మరియు మెరుగైన పరిశోధన సామర్థ్యాల కోసం ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి తమను తాము నమోదు చేసుకోవాలని విద్యార్థులని ప్రోత్సహించారు. ఇంటరాక్టివ్ సెషన్‌లో ఇన్స్టిట్యూట్‌లోని ఫ్యాకల్టీ, టెక్నికల్ ఆఫీసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ మరియు టెక్నికల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## మరో మారు అరుదైన అవకాశం అందుకున్న డప్పు కళాకారుడు అమరవరపు సతీష్

### - ఢిల్లీలో జరిగే 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అప్పనపేట డప్పు



గరిడేపల్లి,జనవరి 11(తెలంగాణ పత్రిక):మరో మారు అరుదైన అవకాశం డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ అందుకున్నారు.దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు పెద్ద బజార్, విమల దంపతుల కుమారుడు డప్పు కళాకారుడు జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ కు 2వ సారి అరుదైన అవకాశం దక్కింది. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకులో తెలంగాణ మట్టి కళారూపం అయినా డప్పు దరువును రాష్ట్రపతి భవన్ కర్తవ్య పత్ లో మన ఆదినాదం డప్పు దరువులు వినిపించబోతున్నారు.రెండవ సారి అవకాశం కల్పించడం పట్ల ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ,భారత సంగీత నాటక అకాడమీకీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. అంతరించిపోతున్న డప్పు దరువుకు ప్రాణం పోస్తున్నా డప్పు సతీష్ కి అవకాశం రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఫిబ్రవరి 7 న. జరిగే వేల గొంతుల లక్ష డబ్బుల కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలి

### రాష్ట్ర నాయకులు మంద కుమారు మాదిగ.

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి.11 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల పాదయాత్ర ర్యాలీలో రాష్ట్ర నాయకులు మంద కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఫిబ్రవరి 7న. జరిగే వేల గొంతుల లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ సోదరి సోదరులు లక్షలాదిగా హైదరాబాదు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అలాగే ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటిగా అసెంబ్లీ నిండు సభలో ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి రోజులు గడుపుతున్న ముఖ్యమంత్రి దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ ఫిబ్రవరి 7 కన్నా ముందు ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాన్ని దశలవారీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, మండల ఇన్చార్జి వావిలాల సాంబశివ మాదిగ, మండల అధ్యక్షులు తోకల శివ మాదిగ, సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, గుగ్గిళ్ళ నరేందర్ మాదిగ, యాసం.మహేష్ మాదిగ , కోగిల మల్లికార్జున మాదిగ, చెన్నం నరేష్ మాదిగ, వేల్పుల మనోజ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ కి ప్రభుత్వ విప్ కి వినతి పత్రం అందచేసిన గ్రామ పంచాయతీ ఉద్యోగులు



జనవరి 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం:గ్రామపంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల జీతాలు చెల్లించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసినందున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతి పత్రం సమర్పిస్తూ గత ప్రభుత్వం విడుదల చేసిన 51 జీవోను రద్దు చేయాలని ఈ అంశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయగలరని కోరుతూ వినతి పత్రం సమర్పించారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విప్ అడ్లూరి లక్ష్మణ్ తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి 51 జీవో పై ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కారోబార్లు.

## వాణి వివేకనందలో సంక్రాంతి సంబరాలు



తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (జనవరి 11)వైరా వాణి వివేకానంద విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు పాఠశాలలో ప్రిన్సిపాల్ వాణి ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు విద్యార్థినిలు టీచర్లు పోటీలలో పాల్గొని బహుమతులు సాధించారు విజేతలకు స్థానిక మ్యాథమెటిక్స్, రావు చేతుల మీదుగా అందజేశారు అనంతరం భోగి మంటలలో పాఠశాలలో ఆవరణలో వేడుకలు ప్రారంభించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరావు పాల్గొని రెండు తెలుగు రాష్ట్రాలు సంప్రదాయానికి పత్రిక సంక్రాంతి పండగ. ప్రత్యేక మూడు రోజులపాటు, జరిగే ఈ పండగ మహిళలకు .ఆడపిల్లలకు ప్రత్యేకత అని అన్నారు ఈ పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు అనంతరం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సంకృతిక కార్యక్రమంలో ఎంతో ఆకట్టుకున్నాయని ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, విద్యార్థిని విద్యార్థులు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు



# గిరిజనులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

**- 4 కోట్ల 18 లక్షలతో మూడు హైలెవల్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి శంకుస్థాపన- పూసుకుంట కట్కూరు గ్రామాలకు నూతన రహదారుల నిర్మాణానికి 7 కోట్ల 18 లక్షలతో పనులు ప్రారంభోత్సవం- 4 లక్షల 43 వేల విలువైన దుస్తులు, బూట్లు, పుస్తకాలు తదితర వస్తువులు, గ్రామస్తులకు విద్యార్థులకు పంపిణీ - మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు - ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి - అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో పర్యటించారు.**

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 11మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలు అన్నివిధాల అభివృద్ధి చెందాలని తెలంగాణారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్న సందర్భంలో గతనెలలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పూసుకుంట కట్కూరు గిరిజన గ్రామాలలో పర్యటించి అక్కడి వాతావరణ పరిస్థితులను గమనించి గిరి జనులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అధికారుల సూచనల ప్రకారం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఐటీడీఏ పరిధిలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఇటీవలే బోర్ వెల్స్ పనులను ప్రారంభించటం జరిగింది. ఈరోజు గ్రామంలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా మొదట కట్కూరు గ్రామంలో మూడు హై లెవెల్ బ్రిడ్జిలు నూతన బీటి రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. పూసుకుంట గ్రామస్తులకు నీటివసతికి అనుగుణంగా ఆయిల్ ఫామ్ మొక్కలు పంపిణీ చేసి గ్రామస్తులకు దుస్తులతో పాటు విద్యార్థులకు అవసరం అయ్యే వస్తువుల పంపిణీ చేసారు అనంతరం గ్రామంలో నిర్వహించినసమావేశంలో ప్రముఖులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ముగ్గుల పోటీలు

## -ముఖ్యఅతిథిగా పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్



నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణం 10వ వార్డు పరిదిలోని వరగంల్ రోడ్ లోని స్వామి స్వామి వివేకానంద కాలనీ లో ఈరోజు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. మన యొక్క సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా ఉ ండడానికి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద కాలనీ సంక్షేమ సంఘం వారు భోగి మంటలతో పాటు ముగ్గుల పోటీలను స్థానిక గీతాంజలి హైస్కూల్లో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ హజరు అయి మాట్లాడుతూ... నర్సంపేటకు ముఖ ద్వారం గా ఉన్న స్వామి వివేకానంద కాలనీ వాసులు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని నర్సంపేటకు అదర్శంగా సమిష్టి కృషితో ముందుకు సాగాలని తెలియజేశారు. , ముగ్గుల పోటీ కార్యక్రమంలో మొదటి బహుమతి 3116/- దేవులపల్లి మౌనిక , రెండవ బహుమతి2116/- పరాచికపు స్రవంతి , మూడో బహుమతి 1116/- అరిగల సృజన మరియు ఆరుగురికి 516 /- రూపాయల చొప్పున కన్సోలేషన్ బహుమతులు మరియు పోటీలోపాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహ బహుమతి ఇవ్వనైనది. ఇట్టి కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మేడవరపు కమలాకర్ రావు , గీతాంజలి స్కూల్ చైర్మన్ సుబ్బారావు , కాలని ప్రధాన కార్యదర్శి దార గణేష్ , కోశాధికారి పాసికంటి రమేష్ , ముగ్గుల పోటీ కన్వీనర్ మోత ఇంద్రసేనారెడ్డి , కో కన్వీనర్ గా ఎండి రాయబోసు , అలువాల బిక్షపతి, రాజు, దేవులపెల్లి సతీశ్, పెండెం భాస్కర్, కుమారస్వామి పారాచికపు సదానందం కాలనీ సభ్యులు మరియు మహిళలు అదిక సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వతంత్ర సమరయోధుడు

# వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలు


**- వేడుకలో పాల్గొన్న శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణానికి చెందిన వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డెర ఓబన్న జయంతి వేడుకలకు హాజరైన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట 15వ వార్డులో ఓబన్న ధైర్యవంతుడు పరాక్రమశాలి స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓదన్న 218వ జయంతి వేడుకల్లో పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి వడ్డెర కులస్తులకు జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రమంతా వారి జయంతిని అధికార పూర్వకంగా జరుపుకుంటున్నారు వడ్డెర సంచార జాతి కులమునకు చెందిన వడ్డెర ఓబన్న రేనాటి ప్రాంతంలో ఈయన జన్మించారు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో ఘర్షణలు జరిగినాయి ఘర్షణలు క్రమేపి సాయుధ పోరాటాలుగా మారినై ఆ పోరాటాల్లో ముఖ్యమైనది ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాట పోరులో సైన్యాధ్యక్షుడుగా వడ్డెర ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను చరిత్రలో మర్చిపోరా నిధి వడ్డెర్లకు భయం లేదు పోరాటంలో ఉరుకులు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న నరసింహారెడ్డి కి ముఖ్య అనుసరుడుగా తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడడంలో ముఖ్యపాత్ర పోషించిన ఓబన్న వడ్డెర జాతీయ కాదు సభ్య సమాజం గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బట్టల షాప్ ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 11 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కేంద్రంలో మెయిన్ రోడ్డులో శివ రాజ్ యాజమాన్యంలో ఐసీ ఐసి ఐ బ్యాంకు ఎదురుగా నూతన బట్టల షాప్ నూ ప్రారంభించిన మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు ఆత్కూరి రమేష్ పాల్గొన్నారుఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బ్రాండెడ్ బట్టలకు దూర ప్రాంతాలు హైదరాబాద్, వరంగల్,ఖమ్మం వంటి నగరాలకు వెళ్లకుండా హుజూర్ నగర్ లోకల్ లోనే బ్రాండెడ్ బట్టలు లభ్యమయ్య విధంగా హుజూర్ నగర్ ప్రాంతంలో లభించడం హర్షణీయమని ,ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసుకుని, వ్యాపారాలు నిర్వహించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ 25 వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ సులువ చంద్రశేఖర్ ,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రచారకార్యదర్శి కస్తాల రవీందర్, 3వార్డ్ బూత్ అధ్యక్షులు పగిడి నాగేంద్రబాబు,పార సాయి నాయుడు,పిల్లి శివ, దగ్గుపాటి రమేష్, ఇంజ మూరి జయంత్, ఉండేటి కిషోర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పీడిత ప్రజల విప్లవ పోరాట మహాయోధుడు లెనిన్

## - సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)శనివారం సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జనవరి 21న హైదరాబాదులో జరుగు "లెనిన్ శత వర్ధంతి సభ" జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం చిర్ర సూరి మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్ దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా, మట్టి మనుషులైన రష్యన్ ప్రజలను విప్లవకారులుగా మార్చి, ప్రపంచంలో మొట్టమొదటి విప్లవ సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. చిన్నతనం నుండి కష్టపడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తాడితప్పిండిత ప్రజల కోసం అనేక విలువైన పుస్తకాలను అద్భుతంగా రచనలు చేశారని గుర్తు చేశారు. లెనిన్ జీవితాంతం చేసిన కృషి, రచనలు ప్రపంచ పీడిత ప్రజలకు మార్గద ర్శకంగా నిలుస్తాయని అన్నారు. భారతదేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద నయా ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ప్రజల మూలుగులను జలగల్ల పీల్చుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది శ్రమజీవులు తమ శ్రమను అమ్ముకొన్న వస్తున్న సంపాదన తమ కుటుంబాల పోషణకే సరిపోవటం లేదని అప్పుల పాలై ఆత్మహత్యలు లేదా వలసలు పోవడం జరుగుతుందన్నారు. మరోవైపు దేశంలో క్రోనీ కాపిటల్ లిస్టులు దేశ సంపదలో 80%తమ సొంత సంపాదనగా మార్చుకోవటానికి మోడీ సర్కార్ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. రోజురోజుకి పెరుగుతున్న పేద ,ధనిక అంతరాలను నిర్మూలించడానికి లెనిన్ చూపిన సోషలిస్ట్ విప్లవమే ఏకైక పరిష్కారమని అన్నారు. అందుకు లెనిన్ అన్ని వర్గాల పీడిత ప్రజలకు పోరాట దిక్సూచిలా నిలిచాడని కొనియాడారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల21న జరుగు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా నిర్వహించే సభకు మాస్ లైన్ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తోపాటుగా భార్గవ, ఎన్ వేణుగోపాల్, కేజీ రామచంద్రం ,పోటు రంగారావు తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై దీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు మైదం పాణి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, డివిజన్ నాయకులు ధార లింగన్న, జవహర్ లాల్ , జి. రవి, పృథ్విరాజ్ , శేఖర్, కుమార్, అశోక్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మోది కార్మిక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి నెలలో దేశ వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తాం

– ఎం సాయి బాబు సీఐటీయూ జాతీయ కోశాధికారి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(తెలంగాణ పత్రిక ): మోది మూడవ సారి అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికులను దెబ్బ తీసే విధానాలు అవలభిస్తున్నారని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం సాయి బాబుఅన్నారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయం లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రిటిష్ కాలం లో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులను తెచ్చారని, 8గంటలు పని దినాలు లెకుండా చేసి తిరిగి 12 గంటల పని విధానాలు అమలు చేయాలనిబిజెపిచేస్తుందన్నారు. మోది ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ప్రవేశ పెట్టే 50 లక్షల కోట్ల బడ్జెట్ లో కార్మికులకు కనీస వేతన చట్టం అమలు కు ఎంత బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నారో, స్వామి నాథన్ సిఫార్సులు అమలు చేస్తున్నారా లేదా, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం అమలు కు ఎన్నీ నిధులు కేటాయిస్తారో చూసి దేశా వ్యాప్తం గా కార్మిక, రైతూ, వ్యవసాయ కార్మికులను ఐక్యంగా దేశా వ్యాపితంగా పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయింపులో కేంద్రం జాప్యం చేస్తోంది అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత టిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే కార్మిక సంఘాల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు అని సాయి బాబు విమర్శించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సలహా మండలి లో కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సీఐటీయూ ప్రాతినిధ్యం లేకుండా చేయడం నియంత పోకడలకు నిదర్శనమని ఆయన అన్నారు. రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాంబాబు, వేంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆనంతుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి యాల్కా సోమన్న గౌడ్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్ బాలాజీ నాయక్, వెంకన్న పాల్గొన్నారు.

# మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి 11, తెలంగాణ పత్రిక :మహనీయుల చరిత్రను భావితరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొని వడ్డెర కుల సంఘ నాయకులు, ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో 1816 సంవత్సరం జనవరి 11వ తేదీన జన్మించి, 18వ శతాబ్దంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఆనాడు సంచార జాతులైన వడ్డెరలు, బోయలు, చెంచులు వంటి జాతులకు నాయకత్వం వహిస్తూ నల్లమల ప్రాంతంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని తన జాతులను కాపాడుకున్న మహనీయుడు అని కొనియాడారు. ఓబన్న దేశంలోని బహుజనులందరికీ గర్వకారణమని, ప్రభుత్వం ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వడ్డెర కుల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, పి. ఎ. సి. ఎస్. అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులు కనకయ్య, ముద్దంగుల హనుమంతు, కోరాల రాజు, రాపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో

# పాల్గొన్నపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కన్య స్వామి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, ల మాల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ .ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి కుమార్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డ్యాగం శివాజీ, బండారి ప్రకాష్, మైదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు..

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

## మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (తెలంగాణ పత్రిక)సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాచకొండ కమీషనరేట్ పరధిలోని మల్కాజిగిరి ఏసిపి కార్యాలయంలో మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి,ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు.సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో మల్కాజిగిరి ఏసిపి పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..రాచకొండ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు,కార్పొరేట్ కంపెనీల సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు.తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని,ప్రజలు కూడా తమ కాలనీలు,ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో,కారులలో పెట్టడం చేయరాదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి,రోడ్లపై నిలుపరాదు. బీరువా,లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది.ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వేలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన,నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టంని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను,వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా ఉప్పల్ సీఐ నెంబర్ 87126 62155 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 11 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలోని హజరత్ మీరా శేఖాద్రి దర్గా ఉర్స్ ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి దర్గా పూజారి అబ్దుల్ రహీం ఇంటి నుండి గంధం పురవీధుల గుండా డప్పు చప్పుల ఊరేగింపుతో గాంధీ వద్దకు చేరుకుని అక్కడి నుండి దర్గా వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజారి రహీం మాట్లాడుతూ రేపు ఆదివారం రోజున స్థానికులతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున దర్గా వద్దకు చేరుకొని దర్గా ఉత్సవాలు పాల్గొని అనంతరం సాయంత్రం సమయంలో జరిగే అన్నప్రసాద కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో పూజారి అబ్దుల్ రహీం వారి అన్నదమ్ములు బంధువుల తో పాటు ఇతరులు పాల్గొన్నారు

## ఘనంగా రిపోర్టర్ మాధవచారి జన్మదిన వేడుకలు



శంషాబాద్ ప్రతినిధి, జనవరి 11, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల సీనియర్ రిపోర్టర్ మాధవచారి జన్మదినం సందర్భంగా శాలువా కప్పి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, జుర్కి రమేష్ , రిపోర్టర్లు గోపాల్, శ్రీకాంత్, యాదయ్య, ,మహేందర్, తదితరులు మాధవచారిని ఘనంగా సన్మానించారు. సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అధికారులకు, నాయకులకు తెలియజేసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆంధ్రప్రభ రిపోర్టర్ మాధవచారికి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని భగవంతుని నుండి ఆశీర్వాదాలు కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ వేడుకలో ప్రతిభావంతులైన రిపోర్టర్లు,వివిధ ప్రముఖులు మాధవచారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సమీక్ష నిర్వహణ. జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టపరు ఆధ్వర్యంలో.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 11.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి ఆదేశానుసారం. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో. జాయింట్ కమిటీ యాక్షన్ సభ్యులు పాల్గొని సమీక్ష సమావేశం నిర్వహించినారు.మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం పోరాటం చేసినమని, సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను దృష్టిలో ఉంచుకొని ఉద్యమకారుల కుటుంబాలనుఆదుకోవాలని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని కోరినారు. సమీక్ష సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు, గాజుల యాదగిరి పిట్టల విజయలక్ష్మి, సుగుణ మొగిలి పాక నరసింహ,చిత్తాపురం రాములు, కొత్త రామచంద్రు గంధ మల్ల గోపాలు,వెంకటేష్, మహేష్,యాదగిరి,సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన కె పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్

బెల్లంపల్లి జనవరి 11 (తెలంగాణ పత్రిక) చిన్నబూద గ్రామపంచాయతీలోని కాశిరెడ్డిపల్లి గ్రామ మైదానంలో గత ఐదు రోజులుగా, కె పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ సెషన్ %×ఎ%, స్పాన్సర్ బై మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ వివిధ మండలాల నుంచి 16 టీంలు ఆడగా నేడు చివరిగా విజేతలుగా నిలిచి మొదటి బహుమతి అందుకున్న ఇందిరానగర్ కె పి ఎల్ టీం, రన్నర్ రెండవ బహుమతిగా తాండూర్ సహన ట్రేడర్స్ టీం లకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి , తాళ్ల గురజాల సిఐ అఫ్జలొద్దీన్ , మెడికేర్ మల్టీ స్పెషాలిటీ యజమాని డాక్టర్ మహేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి, నాయకులు ఎంబడి సురేష్, ఆకినపల్లి, మాజీ ఎంపిటిసి ధర్ని సత్యనారాయణ, తాజా మాజీ సర్పంచ్ వేముల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ బరిగల రఘు, ముత్తె మురళి, దుర్గం గోపాల్, పురం శెట్టి రాజేశం , తొంగల రాజేశం, మోకెనపల్లి బాలకృష్ణ , కోయల శ్రీనివాస్ , సమ్మి రెడ్డి , తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## అలిశెట్టి రచనలు...అక్షర కర దీపికలు...
## ప్రముఖ సినీ నటులు బలగం సత్తన్న...



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 11ఌ01ఌ2025కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల జిల్లా అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక శ్రీ సుఖీభవ హాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ అక్షర సూరీడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి కార్యక్రమంలో అలిశెట్టి చిత్ర పటానికి పూల మాలలు వేసి రేండు నిమిషాలు వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సినీ నటుడు బలగం సత్తన్న మాట్లాడుతూ అలిశెట్టి రచనలు అక్షర దీపికలు అని కొనియాడారు. జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి మాట్లాడుతూ కళలకు కళాకారులకు, సాహితీ వేత్తలకు జగిత్యాల నిలయం అని, పీడిత ప్రజల పక్షాన అలిశెట్టి రచనలు కొనసాగాయని ఇక నుండి తెలంగాణ ప్రభుత్వం అలిశెట్టి పేరు మీద అవార్డు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కోరుతున్నామని అన్నారు.తెలంగాణ అలిశెట్టి రాష్ట్ర స్థాయి పురస్కారాలను డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, డాక్టర్ పొన్నం రవిచంద్ర, గాయకుడు మురళీ మధు, డాక్టర్ రాధ కుసుమ, డాక్టర్ డి. వాణి, మాదారపు వాణిశ్రీ లకు బలగం సత్తన్న, చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మన్ చేతుల మీదుగా అందజేశారు. కవులు కళాకారుల పాటలు, కవిత గానం అలరించాయి. చిన్నారి సేజల్ సాన్వి భరత నాట్యం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రోగ్రాం కన్వీనర్ ఏ వి ఎన్ రాజు, సంధాన కర్తలు మద్దెల సరోజన, అయిత అనిత, లక్కరాజు శ్రీ లక్ష్మీ, ఉజగిరి జమున, డాక్టర్ చిందం అంకారపు సునీత, శ్రీరామోజు సంగీత, ఓదెల గంగాధర్, బోగ అశోక్, మాడిశెట్టి శ్రీనివాస్, కాసు మహేందర్ రాజు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, కొమురవెల్లి లక్ష్మీ నారాయణ, రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ఓబాన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (తెలంగాణ పత్రిక)బ్రిటీష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న వారి జయంతి సందర్భంగా వడేరా సంఘము నాయకులు గండికోట గణేష్ అద్వర్యం లో చిల్కానగర్ లో ఏర్పాటు చేసిన ఓబన్న చిత్రపటానికి పులమలలు వేసి నివాళు అర్పించి కేక్ కట్ చేసిన పరమేశ్వర్ రెడ్డి గుంజి సంతోష్ కుమార్ , ఉపేందర్ , శివ కుమార్ , రఘూపతి రెడ్డి, ఆగంరెడ్డి జగన్నాథ్ గౌడ్,రాజేష్ ముదిరాజ్ మొయినుద్దిన్, శ్రీరాములు, మహేందర్, రఘు, రాధాకృష్ణ, డేవిడ్, జహంగీర్, జగదీష్ ,జి మహేష్, భాస్కర్ జంగయ్య, సోనుగౌడ్, అమరేశ్వరి, సుశీల, ప్రేమలత, జ్యోతి, సురేందర్, బీఎం కిరణ్, సోను, కిరణ్, సుబ్బారావు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సమరయోధుడు,బ్రిటిష్ వారిపై గెరిల్లా పోరాటం చేసిన వీరుడు వడ్డె ఓబన్న

### -వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్



తుర్కయాంజాల్ మున్సిపాలిటీ జనవరి 11 (తెలంగాణ పత్రిక: -స్వాతంత్ర్య సమరయోధుడు,బ్రిటిష్ వారిపై గెరిల్లా పోరాటం చేసిన వీరుడు వడ్డె ఓబన్న అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం వడ్డెర వృత్తిదారుల సంఘం తుర్కయాంజాల్ అధ్యక్షులు నర్ర పాండు ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న 218 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ హాజరై మాట్లాతూ వడ్డె ఓబన్న స్వాతంత్ర్య సమర యోధుడు అని అన్నారు.బ్రిటిష్ ప్రభుత్వంపై గెరిల్లా పోరాటం చేశారని అన్నారు.అప్పటి పాలడు అయినటువంటి ఉయ్యాలవాడ నర్సింహ్మారెడ్డి కి సర్వసైనాధ్యక్షుడుగా పని చేశారని అన్నారు.బ్రిటిషు ప్రభుత్వం రాయలసీమ పాంత్రంలో కరువు పరిస్థితు ఏర్పడ గానీ పన్నులు కట్టాలని ప్రజలను ఇబ్బందులు పెడుతుంటే వడ్డె ఓబన్న ప్రజలను కూడ గట్టి పోరాటం చేశారని అన్నారు.నేటి వడ్డె ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకోవాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్,గండికోట సత్యం,దేరంగుల వినయ్ సాగర్,వేముల వాసు,ఇరగ దిండ్ల హరీష్,ఓర్సు శీను,బోదాసు గిరి,వరికుప్పల నవీన్,బొంత విష్ణు,వరికుప్పల వెంకటేష్,వరికుప్పల నాగేష్,ఇరుగదిండ్ల నరసింహ,తన్నీరు కృష్ణ,రమేష్,ఓర్సు శ్రీనివాస్,వరికుప్పల గణేష్,వరికుప్పల ముత్యాలు,వరికుప్పల చిరంజీవి,నర్ర శ్రీధర్,భయముత్క శ్రీనివాస్,గోగుల శ్రీను,వేముల మల్లేష్,ఇరగ దిండ్ల జానీ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన కౌన్సిలర్ కల్లూరి రాజు



సిరిసిల్ల ,జనవరి 11,(తెలంగాణా పత్రిక):సిరిసిల్ల పట్టణం సుందరయ్య నగర్ సిక్కువాడకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బల్వీర్ సింగ్ -ఇంద్రా కౌర్ కూతురు అంజలి గారి వివాహం సందర్భం గా ఈ రోజు 36 వ వార్డు కౌన్సిలర్ రాజు 50 కిలోల బియ్యం వారి కుటుంబానికి అందచేయడం జరిగింది.గడ్డం వెంకటేష్, ఎర్రం (బస్సు) మల్లయ్య, కొక్కుల నర్సయ్య,ఆడెపు విఠల్, బొప్ప లింగం,కోడూరి మల్లేశం,నంగునూరి శ్రీనివాస్ మరియువ ధువు బంధువులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)మృతుని కుటుంబ సభ్యులను శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు..చెన్నారావుపేట మండలం అమీనాబాద్ తండాలో ఈరోజు మరణించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డు సభ్యుడు దరావత్ శంకర్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్ నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ అమీనాబాద్ తండా అధ్యక్షుడు భానోతు రవికుమార్ దరావత్ రాములు ఊరుగొండ కుమార్ రఘు దిలీప్ మొగులోజు దామోదర్ తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి సకాలంలో నష్టపరిహారం చెల్లించాలి



### సిపిఐ నాయకుడు పానుగంటి పర్వతాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి11, తెలంగాణ పత్రిక.. శంషాబాద్ లో రోడ్డు విస్తరణ పనుల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇల్లు కోల్పోయిన వారికి సకాలంలో నష్టపరిహారం చెల్లించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సిపిఐ నేతలు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర2నగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సిద్ధాంతి రైల్వే గేటు నుండి విమానాశ్రయం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా అనేక నిరుపేదల ఇళ్లు పూర్తిగా నేలమట్టం అవుతున్నాయని. ఈ సమస్యపై, బాధితుల తరఫున సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను తన నివాసం లో కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేదలకు న్యాయం చేయడం, వారి ఇళ్లను తిరిగి నిర్మించడం, మరియు తమ భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతిపత్రంలో ప్రధాన డిమాండ్లు. ఏమనగా ఇల్లు కోల్పోయిన నిరుపేదలకు న్యాయం చేయాలన్నారు. రోడ్డు విస్తరణలో ఇల్లు కూలిపోయిన వారికి 500 గజాల స్థలం కేటాయించాలనీ. ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రకారం వారికి ఇల్లు నిర్మించాలన్నారు. నివాసాలను సదుపాయం చేయకముందు రోడ్డు విస్తరణ పనులను చేపట్టకూడదనీ అన్నారు.వినతిపత్రం అందించిన ముఖ్య నాయకులు:సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, పానుగంటి పర్వతాలు, కే రామస్వామిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి,శంషాబాద్ మండల కార్యదర్శి,నర్రగిరి,జిల్లా సభ్య సమితి సభ్యులు,ఆనంద గౌడ్, జైపాల్ రెడ్డి, బాలయ్య,ఈ వినతిపత్రం ద్వారా, శంషాబాద్ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా, నిరుపేదలు తమ ఇళ్లను కోల్పోతున్నారనీ, వారికి న్యాయం చేయాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. వారికి 500 గజాల స్థలం కేటాయించడం మార్కెట్ రేట్ ప్రకారం ఇళ్లు నిర్మించాలి అని డిమాండ్ చేశారు, మానవ హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.సరైన పరిహారం అందించకముందు రోడ్డు విస్తరణ పనులు చేపట్టకూడదని ప్రభుత్వానికి సూచించారు. వినతి పత్రం ప నిరుపేదలకు న్యాయం చేయడం, వారికి సహాయం చేయాలని అన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్‌జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (తెలంగాణ పత్రిక)ఉప్పల్లో బ్యాడ్మింటన్ పోటీలన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఓపెన్ మినీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2025 పోటీలను ఉప్పల్ విజయపురి కాలనీలోని గోవర్ధన్ బ్యాడ్మింటన్ స్టేడియంలో శనివారం చేపట్టిన పోటీలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డివిచ్చేసి ప్రారంభించారు.కార్యక్రమంలో మంద మురళి కృష్ణారెడ్డి . స్వాతి .బంటి.బచ రాము. ఈగ శేఖర్ ముదిరాజ్. శివ.వంశి గౌడ్. పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద జయంతికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించిన యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 ( తెలంగాణ పత్రిక) ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొంటారు ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు అఖిల పక్ష నాయకులు గ్రామ పెద్దలు కుల సంఘ నాయకులు యువజన సంఘాల నాయకులు అందరూ పాల్గొనవలసిందిస్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 11:ఈ రోజు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ మరియు సిబ్బంది రోడ్ నియమాల పైన అవగాహన నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమములో ట్రిపుల్ రైడింగ్, గూడ్స్ వాహనాలలో ప్యాసింజర్స్ ప్రయాణం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, విత్అవుట్ నెంబర్ ప్లేట్, సౌండ్ పొల్యూషన్ మరియు హెల్మెట్ పైన అవగాహన కల్పించడం జరిగినది.

## గణేష్ నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో 19వ వార్షికోత్సవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ గణేష్ నగర్ లోని శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయం19వ వార్షికోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం 19వ సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు. సుదర్శన యాగంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ అవిష్కరణ ప్రొగ్రామ్ లో పాల్గొన్న రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 ( తెలంగాణ పత్రిక)(ఒల్డ్) పాత రామాంతపూర్ మాల సేవా సంఘం వారు ఏర్పాటు చేసిన క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు పాల్గొని క్యాలెండర్ అవిష్కరణ చేసారు,ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు గద్దం సాయి, సంఘం పెద్దలు బందారి నరసింహ,వాయిది నత్తయ్య ,వల్ల సత్యనారాయణ,బందారి ఆగమయ్య వల్ల జంగయ్య ,మాల సేవ సంఘం అధ్యక్షులు వల్ల బాబురావు, కోశాధికారి బందారి అనిల్ , వైస్ ప్రెసిడెంట్ బందారి శివ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్ర శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు,

## శంషాబాద్ శిశు మందిర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

శంషాబాద్ ప్రతినిధి, జనవరి 11, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సరస్వతి శిశు మందిర్ లో సంక్రాంతి సంబరాలను పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు శంషాబాద్ లోని స్థానిక సరస్వతీ శిశు మందిర్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి పళ్ళను వేసి ఆశీర్వదించడం జరిగింది. సంక్రాంతి ఉత్సవంలో భాగంగా పిల్లలకు ముగ్గులు, గాలిపటాల పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని పాకాల ఏసీ ఆడిటోరియం

## - 95 శాతం పనులు పూర్తి చేశాం , మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మున్సిపాలిటీలోని 8 వ వార్డులో ప్రారంభానికి నోచుకోని పాకాల ఆడిటోరియంను బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్స్ మరియు నాయకులతో కలిసి సందర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ...నర్సంపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆనాడు టి యు ఎఫ్ ఐ డి సి ఓ నుండి నర్సంపేట పట్టణ ,నియోజకవర్గ ప్రజల సౌకర్యంలకు పెళ్లిళ్లకు ఇతర కార్యక్రమాలకు తక్కువ ధరకే ఏసీ ఆడిటోరియం తీసుక రావాలని, సంస్కృతి సంప్రదాయాలకు నిలువుగా అందుబాటులో ఉండాలని ,రాష్ట్ర %ు% జిల్లా స్థాయి అధికారిక రివ్యూలు, సభలు, సమావేశాలు, సంస్కృతిక కార్యక్రమాలు తదితర సమావేశాలకు సెంట్రల్ ఏసీతో కూడినటువంటి ఆడిటోరియాన్ని ఆనాడు నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు 95 శాతం పనులు పూర్తి చేశాం , గెలిచిన ఎంఎల్ఏ కానీ గెలిచినటువంటి ముఖ్యమంత్రి కానీ, ఎందుకంటే ముఖ్యమంత్రి చేతుల్లోనే మున్సిపల్ శాఖ ఉన్నది , ఎవరు కూడా ఇటు కన్నెత్తి చూడలేదు. 14 నెలలు అవుతుంది ఇప్పటి వరకు ఆనాడు ఎలా ఏ స్థితిలో అయితే ఉందో అదే స్థితిలో ఉంది ఒక్క అంగుళం కూడా పని ముందుకు జరగలేదు. 14 నెలల నుండి 6 కోట్లు 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టినా ప్రజలకు అందుబాటులోకి తీసుకురాక పోవడం సిగ్గు చేటు , కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి మీద దృష్టి లేదు , ఏమైనా కాంట్రాక్టుల పైన దృష్టి ఉన్నది టి యు ఎఫ్ ఐ డి సి ఓ నిధులన్నీ కూడా దొంగ జీవో లు అని దుష్ప్రచారం చేసిన టువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇవాళ టెండర్ల రూపంలో వాళ్ళ సొంత ఏజెన్సీ తో ఎంఎల్ఏ గారూ ఎలా పనులు చేస్తున్నారు . ఇప్పటికైనా పాకాల ఆడిటోరియం, నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలకు ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్, ఫిష్ మార్కెట్ కూడా అన్ని కలిపి ఒకే %+% లో ఉన్నవి ఏసీ స్టోరేజ్, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు ఉన్నటువంటి మార్కెట్ కూడా 7 కోట్ల రూపాయలతో తీసుకు రావడం జరిగింది అది కూడా పెండింగ్లో ఉన్నది , నర్సంపేట పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయల పనులు ఆనాడు నేను తెచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినటువంటి నిధులు ఇప్పటివరకు ఖర్చు పెట్టకుండా కేవలం ఆ టెండర్లు ఎలా దక్కించుకోవాలి అనే దాని పైన దృష్టి పెట్టి నారు తప్ప ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడే పనుల పట్ల ఒక్క సమీక్ష లేదు, జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదు, జిల్లా కలెక్టర్ గారు కూడా ఒకసారి కూడా ఇటువైపు చూడలేదు . ఈ విధంగా నేను అడుగుతే అశ్చర్యకరంగా సమాధానం చెప్పారు .పాకాల ఆడిటోరియం నిర్మాణంలో ఉంది అని నేను ఎప్పుడు వినలేదు అని స్థానికంగా ఎవరు కూడా నా దృష్టికి తీసుకురాలేదు అని చెప్పారు . నిధులు ఖర్చు పెట్టాలి పేదవర్గాలకు అన్ని అందుబాటులోకి తీసుకురావాలి, ముఖ్యంగా నర్సంపేట పట్టణ అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి లేకపోతే ఎక్కడెక్కడైతే పనులు ఆగిపోయి ఉన్నాయో (,ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్, ఫిష్ మార్కెట్,పార్క్) ఇతర పనుల దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని పిలుపునిచ్చారు..... ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు , బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు , కౌన్సిలర్స్, పట్టణ కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ మరియు యూత్ కమిటీ బాధ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాదిగల కళాకారుల బస్సు యాత్ర విజయవంతం చేయండి

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు సురేష్ మాదిగ, సురేందర్ మాదిగ



మంగపేట జనవరి 11,(తెలంగాణ పత్రిక)ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, మంగపేట మండల అధ్యక్షుడు ఈసంపెల్లి సురేందర్ మాదిగ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా గుగ్గిళ్ల సురేష్ మాదిగ, ఈసంపెల్లి సురేందర్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 12న, మాదిగ కళాకారుల బస్సుయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. జిల్లా నాయకులు మంగపేట మండల ఇంచార్జి యంపెల్లి శంకర్ మాదిగ, ఆత్మకూరి లక్ష్మణ్ మాదిగ, మల్లేష్ మాదిగ, పరికి శ్రీనివాస్ మాదిగ, గాజర్ల రాజు మాదిగ, యాసం హరీష్ మాదిగ, కదురు మల్లేష్ మాదిగ, యాసం ప్రశాంత్ మాదిగ, నాగరాజు మాదిగ, రాకేష్ మాదిగ, గుగ్గిళ్ల నరసింహరావు మాదిగ, లంజపెల్లి పెద్ద శ్రీను మాదిగ, చిన్న శ్రీను మాదిగ, సారయ్య మాదిగ, గోనె నగేష్ మాదిగ, గాజర్ల శ్రీను మాదిగ, వంకాయల వెంకటేష్ మాదిగ, నైనారపు కేశవులు మాదిగ, రాజు మాదిగ, పూస అరవింద్ మాదిగ, యంపెల్లి చంద్రరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జానే

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 ( తెలంగాణ పత్రిక)బోడుప్పల్ 13వ డివిజన్ సర్వే నంబర్ 63/1 మల్లన్న గుడి నుండి మాణిక్చంద్ చౌరస్తా పోయే ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వెనకాల నాన్ వెజ్ మార్కెటకు ఆనుకొని కోట్ల విలువగల ప్రభుత్వ భూమి ఓ ప్రజా ప్రతినిధి ఆధ్వర్యంలో కబ్జా అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రజ ప్రయోజనాల కోసం ప్రభుత్వం,అధికారులు పనిచేస్తారనే మాట కంటి చూపు మేరలో కనిపించడం లేదు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో . అధికారం ఏ పార్టీ ఉంటే ఆ నేతలకు వంత పాడడమే ప్రభుత్వ అధికారుల విధిగా మారినట్లు స్పష్టమవుతున్నది.ప్రభుత్వ భూములను ఆసరాగా చేసుకొని పట్టా భూములను కొనుగోలు చేసి రియల్? వ్యాపారం సాగిస్తున్నారు. మరికొంత మంది వ్యాపారులు అధికారులను ప్రభావితం చేసే రాజకీయ నేతల అండదండలతో ఏకంగా ప్రభుత్వ భూములను కొనుగోలు చేస్తున్నారు.అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి పట్టా భూములుగా మార్చుకుంటున్నారు.నేడు అదే అధికారులు ఏ పార్టీ నేతలకు కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు

## స్రవంతి జూనియర్ కళాశాలలో

# ముందస్తు సంక్రాంతి వేడుకలు

## - సాంప్రదాయ కళలు, సాంస్కృతిక విలువలు ఉట్టిపడే ముగ్గులు
## - కైట్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

హుజురాబాద్ జనవరి11 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా నిర్వహించిన రంగవల్లులు, కైట్స్ పోటీలు విద్యార్థులలో ఎంతగానో ఆసక్తిని పాల్గొని విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను రూపొందించారు..కైట్స్ ఎగరవేయడంలో విద్యార్థులు తమ నైపుణ్యంతో అత్యంత దూరం వెళ్లేలా ఎగరవేశారు.. రంగవల్లుల ముగ్గులలో సాంప్రదాయ కళలు, సాంస్కృతిక విలువలు, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలుఅంశాలను ఆధారంగా చేసుకుని రంగవల్లులు రూపొందించారు. ఈ పోటీలో విద్యార్థులు తమ మిత్రులతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు. ఇది వారిలో సహకార స్ఫూర్తిని పెంపొందిస్తుంది అని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారావిద్యార్థులలో కళాత్మక నైపుణ్యాలు పెరిగి సామాజిక స్పృహ పెరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా భౌతిక శాస్త్రం అధ్యాపకురాలు సునీత, ఇంగ్లీష్ అధ్యాపకురాలు శ్రావణి పాల్గొని రంగవల్లులలో సాంస్కృతిక సాంప్రదాయ కలలను ఉట్టిపడేలా తీర్చిదిద్దిన ముగ్గులలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎంపిక చేశారు.. ఈ బహుమతులు గణతంత్ర దినోత్సవం రోజున అందించనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, నడిపెల్లి శ్రీనివాస్ రావు, అధ్యాపకులు కొండ విజయ్, రహమాన్,కిషన్,సమ్మయ్య, తిరుపతి,అజార్, విద్యార్థులు పాల్గొన్నారు..




## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన ఆంధ్ర నాట్య ప్రదర్శన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ పేరిణి శ్రీనివాస్ శిష్య బృందం చే ఆంధ్రనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అలరిపు, వినాయక కౌతం, ఆగతిత, గంగాధర, నిను మించిన, నవగ్రహాలు, తిల్లాన భామాకలాపం, దశావతారాలు, నమోనాధ అంశాలను హిమగిరి, లావ్య, తేజశ్రీ, అదితి, వైష్ణవి, లక్ష్మి ప్రసన్న, తన్వి, బిందు ప్రియా, నేత్ర , శ్రీహిత, సహస్ర, సిరి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు



ఇబ్రహీంపట్నం జనవరి 11 (తెలంగాణ పత్రిక):-శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 218 వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కేషురామ్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఓబన్న 1840 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన భూమి శిస్తు విధానం వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశారు. ఈ ఉద్యమానికి ఓబన్న చిన్న,సన్నకారు,మధ్యతరగతి రైతులను సంచార జాతుల వారితో సుమారు పదివేల మందిని కూడగట్టి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పేద రైతుల పక్షాన నిలబడి వీరోచిత పోరాటం చేశారని కార్యక్రమంలో పాల్గొన్న కుల సంఘం నాయకులు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర కుల సంఘం నాయకులు,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఇ సి నగర్ నూతన సంక్షేమ కార్యవర్గం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 11( తెలంగాణ పత్రిక )చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ నూతన కార్యవర్గం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్లో గలఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ పద్మిని, కార్యదర్శి జగ్గ రాజు , కోశాధికారి ఇందిరా ఆనంద్ గౌడ్, బిక్షపతి, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ సిద్ధాంతి రైల్వే గేటు నుండి విమానాశ్రయం వరకు రోడ్డు విస్తరణ పనులపై

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేసిన సిపిఐ నాయకులు

- ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రకారం ఇల్లు కోల్పోతున్న వారికి పరిహారం చెల్లించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
- ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తర్వాతనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి
- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, పానుగంటి పర్వతాలు

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి బ్యూరో: శంషాబాద్ ప్రాంతంలో సిద్ధాంతి రైల్వే గేటు నుండి విమానాశ్రయం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల కారణంగా అనేక నిరుపేదల ఇళ్లు పూర్తిగా నేలమట్టం అవుతున్నాయి. ఈ సమస్యపై, బాధితుల తరఫున సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారిని కలసి వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రంలో, నిరుపేదలకు న్యాయం చేయడం, వారి ఇళ్లను తిరిగి నిర్మించడం, మరియు తమ భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రంలో ప్రధాన డిమాండ్లు: ఇల్లు కోల్పోయిన నిరుపేదలకు న్యాయం చేయాలి. రోడ్డు విస్తరణలో ఇల్లు కూలిపోయిన వారికి 500 గజాల స్థలం కేటాయించాలి. ప్రస్తుత మార్కెట్ రేట్ ప్రకారం వారికి ఇల్లు నిర్మించాలి. నివాసాలను సదుపాయం చేయకముందు రోడ్డు విస్తరణ పనులను చేపట్టకూడదు. వినతిపత్రం అందించిన ముఖ్య నాయకులు,సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు: పానుగంటి పర్వతాలు, కే రామస్వామి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు: ఆర్. యాదగిరి,శంషాబాద్ మండల కార్యదర్శి: నర్రగిరి,జిల్లా సభ్య సమితి సభ్యులు: ఆనంద గౌడ్, జైపాల్ రెడ్డి, బాలయ్య ఈ వినతిపత్రం ద్వారా, శంషాబాద్ ప్రాంతంలో



రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండగా, నిరుపేదలు తమ ఇళ్లను కోల్పోతున్నారని, వారికి న్యాయం చేయాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. వారికి 500 గజాల స్థలం కేటాయించడం మరియు మార్కెట్ రేట్ ప్రకారం ఇళ్లు నిర్మించాలి అని డిమాండ్ చేశారు. వారి మానవ హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేయడం ద్వారా, వారికి సరైన పరిహారం అందించకముందు రోడ్డు విస్తరణ పనులు చేపట్టకూడదని ప్రభుత్వాన్ని సూచించారు. ఈ వినతిపత్రం ప్రజా ప్రయోజనాన్ని గౌరవిస్తూ, నిరుపేదలకు న్యాయం చేయడం, వారికి సహాయం చేయడం, మరియు వారి జీవనాధారాన్ని నిలుపుదల చేయడం అనే లక్ష్యంతో రూపొందించబడింది.

# జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్

## రాకేష్ డిగ్రీ కళాశాలలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(తెలంగాణ పత్రిక ): జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాకేష్ డిగ్రీ కళాశాలలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ రామమూర్తి, గౌరవ అధ్యక్షులుగా కాంపాటి రాధాకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరు యాదగిరి గౌడ్, కోశాధికారిగా గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏలుగూరి కిరణ్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు గా బెల్లంకొండ రామచంద్రం గౌడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పబ్బతి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రామమూర్తి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట జిల్లా లోనే గౌడ ఉద్యోగులు 800 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంస్థ జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అని తెలిపారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం రిటైర్డ్



ఉద్యోగులు ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, గౌడ ఉద్యోగుల కొరకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలను గౌడ కులస్తులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. 4 డివిజన్ల పరిధిలో జరిగిన జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు సాయిబాబా గౌడ్ వెంకటయ్య గౌడ్ కనకమల్లు గౌడ్ తండు అంజయ్య గౌడ్ ,దేశగాని పాపయ్య గౌడ్, అల్లాడి సత్యనారాయణ గౌడ్, చికూరికృష్ణ గౌడ్, మండవ కృష్ణమూర్తి గౌడ్ సురభి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 11(తెలంగాణ పత్రిక ): జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా ఈనెల 20 నుండి 24 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరిగే ఇంటింటికి సిపిఎం కు ప్రజలంతా సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక కార్మిక పోరాటాలకు నిలయమైన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలో రాష్ట్రంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మిలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, చేతి వృత్తుదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానాలు చేసినట్లు చెప్పారు. ఈ మహాసభ సందర్భంగా జనవరి 25న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరవుతున్నారని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో దేశ ప్రజానీకానికి చేసింది ఏమి లేదన్నారు. 10 సంవత్సరాల బిజెపి పాలన మహిళలకు, దళితులకు, బలహీన వర్గాలకు ముస్లిం మైనార్టీలకు రక్షణ కరువైంది అన్నారు. ఐక్యంగా ఉన్న దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలను బిజెపి రెచ్చగొడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని, రైతు భరోసా నిధులు విడుదల చేయలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పిన హామీ అమలు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# గర్రెపల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినతి

- గర్రెపల్లెలోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలి...
- మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన గ్రామస్తులు...

సైదాపూర్,జనవరి11:(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లికు బస్సు సౌకర్యం కల్పించాలని,బస్సు సౌకర్యం లేకపోవడంతో మోడల్ స్కూల్ విద్యార్థులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ యువకుడు దోకిడి తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యంతో పాటు గర్రెపల్లేలోనే రేషన్ బియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గ్రామ యువకులు కోరారు. గర్రెపల్లిలో శనివారం విలేకరులతో దోకిడి తిరుపతి మాట్లాడుతూ గతంలో గర్రెపల్లెకు సరైన రోడ్డు నిర్మాణం లేక బస్సు సౌకర్యం కల్పించలేదని,ఇప్పుడు తమ గర్రెపల్లెకు రోడ్డు నిర్మాణంతో పాటు,బ్రిడ్జి నిర్మాణం కూడా జరిగిందని తమకు బస్సు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని వారు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. గర్రెపల్లేను నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించడం సంతోషంగా ఉందని వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేషన్ బియ్యం కోసం రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని,సోమారం పరిధిలోని 4పల్లెలకు ఒక్కరే రేషన్ డీలర్ ఉండడంతో అంత దూరం వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉందన్నారు. తమ పల్లెలోనే బియ్యం ఇస్తే అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్నవారు అంత దూరం వెళ్లి బియ్యం తీసుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన




వ్యక్తం చేశారు. పోస్ట్ మెన్ పనితీరు చాలా ఇబ్బందిగా మారిందని,తమకు ఏమైనా ఉత్తరాలు వస్తే సోమరంలో ఇస్తున్నాడని దీంతో రోజులు గడుస్తున్న లేటర్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కౌడిగాని రాజేశ్వరరావు,కౌడగాని కిషన్ రావు,దొకిడి తిరుపతి, తిపిశెట్టి మహేష్,జాల రమేష్, దోకిడి నరేష్,తదితరులు ఉన్నారు.

# సంజీవని ఆంజనేయ స్వామి 19వ వార్షికోత్సవ పూజలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ గణేష్ నగర్ లోని శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయం19వ వార్షికోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం 19వ సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు. సుదర్శన యాగంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు వేముల సంతోష్ రెడ్డి, వేముల వెంకట్ రెడ్డి, ముష్యం, శ్రీనివాస్ నిరంజన్ చారి మాస శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూనారిల్లుతున్న తెలంగాణ పాడి రైతులు, బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి11( తెలంగాణ పత్రిక)మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం అంకుశాపూర్ లోని విజయ పాల సేకరణ కేంద్రాన్ని సందర్శించి పాడి రైతులు సెంటర్ నిర్వాహకుల ఇబ్బందులను జిల్లా పాడి పరిశ్రమ అధికారి దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా తెలుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడారు

తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు రైతుల రుణమాఫీ రైతులకు పంట సహాయము ఎగవేసినారు.. మరొకవైపు రైతులు మరొక ప్రత్యామ్నాయమైన వ్యవసాయ అనుబంధ ఉపాధి అవకాశాలు పాడి పరిశ్రమ ద్వారా పాల ఉత్పత్తి...ఆ రంగాన్ని కూడా వెన్ను విరుస్తూ సేకరించిన పాలకు ఆరేడు విడతల డబ్బులు చెల్లించకుండా పాడి రైతులను మనోవేదనకు గురి చేస్తున్నారు. అధికారంలోకి రావడానికి పాల సేకరణకు అదనంగా ?5 ఇస్తామన్న ప్రభుత్వము నేడు అసలు ?41 లను కూడా ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకే పాల సేకరణ జరుగుతుంది అని తిరోగమన ఆలోచన చేస్తుండడం దుర్మార్గం.



ఎద్దేడిచిన రాజ్యం రైతేడిచిన రాజ్యం బాగుపడదు అన్న విషయం ఈ ప్రభుత్వం రైతు ఉసురు తగిలి కుప్పకూలడం కాయం.రైతులకు సత్వర బకాయిలు చెల్లించకపోతే పోరాట పంథాను ఎంచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది అని హెచ్చరించారు.

# రెండవ శనివారం రోజున ఓ ప్రైవేట్ పాఠశాలలో చిన్నారికి అగ్నిప్రమాదం..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 11:నిజామాబాద్ నగరంలో వర్ని రోడ్ ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఓ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్న చిన్నారి కోమలి తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చేరింది దీనిపై తల్లిదండ్రులను వివరణ కోరగా శనివారం రోజు భోగి వేడుకలు నిర్వహించారని మంటలో ఓ టీచర్ పెట్రోల్ పోయడంతో అదే బాటిల్ ను పాపపై విసరడంతో కాళ్లు చేతులు కాలిపోయాయని తండ్రి జనార్ధన్ తెలిపారు. ఈ విషయం ఇలా ఉండగా స్కూల్ యాజమాన్యం ని వివరణ కోరగా ఆయన ఆ సమయంలో స్కూల్లో లేదని తెలిపారు, రెండవ శనివారం ప్రతి పాఠశాలకు సెలవులు ఉండగా ఈ స్కూల్ కి మాత్రం సెలవులు ఎందుకు పాటించలేదు , అనే ప్రశ్న అందరి నోట వినిపిస్తుంది ఇది ఇలా ఉంటే స్కూల్ యజమాన్యం స్కూల్లో లేకపోవడం గమనార్హం స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ అది అనుకోకుండా ప్రమాదవశాత్తుగా జరిగింది కాబట్టి మా స్కూల్ స్టాఫ్ పాపను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు, ఆ తర్వాత తండ్రి కి సమాచారం ఇవ్వడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి



తరలించగా పాప చికిత్స పొందుతుంది, పాపకు ఎంత ఖర్చైనా స్కూలే భరిస్తుందని స్కూల్ యాజమాన్యం తెలిపారు సంఘటన స్థలానికి ఎంఈఓ సాయి రెడ్డి వచ్చారు ఎలా జరిగింది అనే కోణంలో దర్యాప్తు చేస్తామని తెలిపారు విద్యార్థినికి ఎలాంటి అపాయం జరగకుండా చూసుకుంటామని స్కూల్ యాజమాన్యం తెలిపారు

# రైతు సంక్షేమమే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్

వలిగొండ మండలం తెలంగాణ పత్రిక, జనవరి 11:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ,విలేకరులతో మాట్లాడుతూ,రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని. రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది. గత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని. ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని. రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని.పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలే దని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత



విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, మీడియా ద్వారా జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ అన్నారు.

# ఇటుకాలపల్లి గ్రామంలో పిచ్చి కుక్క స్వైర విహారం



నర్సంపేట జనవరి 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట నియోజకవర్గం ఇటుకాలపల్లి గ్రామంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. దాదాపు పది మందిపై దాడి చేసి గాయపరిచింది. శనివారం మధ్యాహ్నం ఇటుకాలపల్లి గ్రామ ప్రధాన రహదారిపై వెళ్తున్న చిన్న పిల్లలు, యువకులు లక్ష్యంగా దాడి చేసింది. ఈ దాడిలో ఇద్దరు ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరందరూ ప్రస్తుతం నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందన్నారు. కొన్ని రోజులుగా కుక్కల బెడద ఎక్కువైందని ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ముఖ్యంగా చిన్న పిల్లలున్న తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇకనైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## వెంకన్న కన్నుమూత పార్టీకి తీరని లోటు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.



తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 11: మండలంలోని కోమటిపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నీలం వెంకన్న కన్నుమూత పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ విచారం వ్యక్తం చేశారు. శనివారం ఆయన కోమటిపల్లి లోని వెంకన్న ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్య వచనాలు చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శంకర్ నాయక్ వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా రెండోసారి ఎన్నిక



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 11:భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షునిగా బోళ్ల సుదర్శన్ నియామకం. బిజెపి వలిగొండ మండల పార్టీ అధ్యక్షునిగా రెండోసారి బోళ్ళ సుదర్శన్ ని నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు. సుదర్శన్ మాట్లాడుతూ తనను మరోసారి అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ కి మరియు జిల్లాలోని, మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులకు, బూత్ అధ్యక్షులకు పార్టీ సీనియర్ నాయకులకు క్రియాశీలక సభ్యులకు కార్యకర్త బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషిని అందిస్తానని పత్రిక ముఖంగా తెలియ జేయడం జరిగింది.

## కొండపోచమ్మ సాగర్ వద్ద యువకుల మరణం చాలా బాధాకరం: ఎంపి రఘునందన్ రావు



దుబ్బాక ప్రతినిధి, జనవరి11(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కొండ పోచమ్మ సాగర్ వద్ద యువకుల మర ణం చాలా బాధాకరం అని శనివారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. విషాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు తీసుకో వాలని ప్రభుత్వం వీరి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకో వాలని రఘునం దన్ రావు అ న్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారు లు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కొండ పోచమ్మ సాగర్ వంటి ప్రాంతాల్లో ప్రజలకు భద్రతా, చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులని ఆదేశించారు.

## ఎల్వోసి అందించిన బిజేపి నాయకులు



దుబ్బాక ప్రతినిధి, జనవరి11(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన గంగాధర్ చారిగతకొన్ని రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు కృషితో శనివారం బీజేపీ నాయకులు బాధిత కుటుంబానికి రూపాయలు 2లక్షల ఎల్వోసి అందించారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, ప్రవీణ్, మనోజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేత

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 11. కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామంలో బిజెపి కార్యకర్త జాదవ్ గజానన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడడంతో వారి కుటుంబానికి బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ చేతుల మీదుగా పదివేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వేముల నవీన్ మాట్లాడుతూ.... కోనేరు చారిటబుల్ ట్రస్ట్ తరఫున గజానన్ కుటుంబానికి ఆర్థిక సాయం పదివేల రూపాయలు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. వారి కుటుంబానికి భారం కాకుండా పిల్లల చదువులకు అండగా కొనేరు శశాంక్ చారి ట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కోటగిరి మండల అధ్యక్షులు గుంజరి జగదీష్ రోషన్ శివకుమార్ సాయిలు నీలెస్ శ్రావణ్ మండల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్



సూర్యాపేట జనవరి 11(తెలంగాణ పత్రిక) జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం సూ ర్యాపేట జిల్లా కేంద్రంలోని రాకేష్ డిగ్రీ కళాశాలలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లం కొండ రామమూర్తి,గౌరవ అధ్యక్షులుగా కాంపాటి రాధాకృష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరు యాదగిరి గౌడ్, కోశాధికారిగా గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏలుగూరి కిరణ్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు గా బెల్లంకొండ రామచంద్రం గౌడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పబ్బతి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రామమూర్తి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట జిల్లా లోనే గౌడ ఉద్యోగులు 800 మంది సభ్యత్వంకలిగిన అతి పెద్ద సంస్థ జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అని తెలిపారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం రిటైర్డు ఉద్యోగులు ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని,గౌడ ఉద్యోగుల కొరకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలను గౌడ కులస్తులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. 4 డివిజన్ల పరిధిలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు సాయిబాబాగౌడ్ వెంకటయ్య గౌడ్ కనకమల్లు గౌడ్ తండు అంజయ్య గౌడ్ ,దేశగాని పాపయ్య గౌడ్,అల్లాడి సత్యనారాయణ గౌడ్, చికూరికృష్ణ గౌడ్,మండవ కృష్ణమూర్తి గౌడ్ సురభి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి హేయమైన చర్య ..

- ఇందిరమ్మ రాజ్యమంటే హింసాద్వంసమేనా?
- ప్రజాపాలనంటే కాంగ్రెస్ కండకావరమా?
- ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతోనే దాడులు
- కాంగ్రెస్ ఆరాచ కాలను అడ్డుకుంటాం
- మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 11:యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఆటవిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమన్నారు. కాంగ్రెస్ వచ్చాక దాడులు, విద్వేష విష సంస్కృతులు, అక్రమ నిర్బంధాలు నిత్యకృత్యమయ్యాయని ఆయన ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే కాంగ్రెస్ కు పుట్టగతులుండేవా? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడికి నిలయంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే హింసా ద్వంసమేనా?. ప్రజాపాలనంటే కాంగ్రెస్ కండకావరమా?. ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహం తోనే దాడులు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతమయితే చూస్తూ ఊరుకునేది లేదు. కాంగ్రెస్ ఆరాచ కాలను అడ్డుకుంటాం అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# పి &టి కాలనీ ముగ్గుల పోటీలో ముఖ్యఅతిథిగా మేయర్ అమర్ సింగ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (తెలంగాణ పత్రిక)పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి & టి కాలనీలో టీచర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ అమర్ సింగ్ హాజరై పోటీలను ప్రారంభించారు.

స్థానిక కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు,టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మా ట్లాడుతూ ముగ్గుల పోటీలు మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిం చడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. టీచర్స్ అసోసియేషన్ కృషిని ప్రశంసించారు. ఈ ముగ్గుల పోటీల్లో పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల రంగులు మరియు డిజైన్లతో ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. న్యాయ నిర్ణేతలు పోటీలలో విజేతలను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ

పొతంగల్ ( తెలంగాణ పత్రిక) జనవరి 11. మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో వివిధ గ్రామాల లబ్ధిదారులకు 62 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం పెళ్లి కానుకగా ఒక్క లక్ష 116 రూపాయలను అందజేస్తూ వారి కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. పెళ్లి చేసిన కుటుంబానికి భారం కాకుండా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డకు ఒక్క లక్ష 11 వేల రూపాయలను అందజేస్తూ కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. పెళ్లి చేసేవారు వారి కుటుంబానికి తగ్గట్టు ఖర్చులు చేస్తూ పెళ్లిళ్లు జరుపుకోవాలని సూచించారు. అలాంటప్పుడే కుటుంబానికి భారం పడకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ సురేందర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్ మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ సర్పంచ్ శంకర్ జిల్లా కోఆప్షన్ మెంబర్ సిరాజ్ మాజీ ఏఎంసీ చైర్మన్ నీరడి గంగాధర్ కోటగిరి మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్ కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కారు ఢీకొని మహిళ మృతి




నంగునూరు, జనవరి 11 (తెలంగాణ పత్రిక):జాతీయ రహదారి 765డి జి రోడ్ పక్కన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో శని వారం కారు ఢీ కొట్టిన సంఘటనలో ఒక మహిళ మృతి చెందింది. పాలమాకుల గ్రామానికి చెందిన ముంద్రాతి లక్ష్మి (57) రహదారి పక్కన నిలబడి ఉండగా సిద్దిపేట నుండి హుస్నాబాద్ వైపు వెళ్తున్న మారుతీ ఎస్ క్రాస్ కారు నంబరు (టీ ఎస్ 36జె 3969) వేగంగా ఢీ కొట్టింది. హుస్నాబాద్ కు చెందిన కారు డ్రైవర్ గుర్రాల లింగారెడ్డి అతివేగంగా, అజాగ్రత్త గా నడిపి ఢీకొట్టడంతో లక్ష్మి తలకు బలమైన గాయం అయింది. సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయింది. రాజగోపాలపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జగదేపూర్ మండల మాదిగ మాదిగ ఉప కూలాల జేపసి ఎన్నికలలో ఏకగ్రీవం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక):మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ జగదేవపూర్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయడంలో భాగంగా జగదేవపూర్ మండలంలోని 18 గ్రామాలలో ఉన్న మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు వార్డ్ సభ్యులు, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సంఘాల నాయకులు పాల్గొని ప్రతి గ్రామం నుండి ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు జాతరను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల జేఏసీ అధ్యక్షునిగా మాసపాక యాదగిరి, ఉపాధ్యక్షులు పోసానిపల్లి రాజు, కర్రే యాదగిరి, జంగాని ఐలయ్య, మరాటి కృష్ణమూర్తి, కొలిపాక రాములు, దుబ్బాక కుమార్, మచ్చ గణేష్, కురాడపు బాబు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటేశం, అధికార ప్రతినిధిగా జంగని బాలకృష్ణ, సహాయ కార్యదర్శు లుగా పోసంపల్లి రమేష్, గుండ్రు ఉప్పలయ్య, పైసా స్వామి, మాసపాక కనకయ్య, అబ్బి నరసింహులు, యాదగిరి, కర్రే పద్మారావు, ముక్కెర మొక్కెర అశోక్, గడ్డమీది మల్లేష్, మన్నే హేమంత్ కుమార్, లింగాల కరుణాకర్, సురేష్ లతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## ఐమాక్స్ లైట్స్, వీధి దీపాలు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట, జనవరి11(తెలంగాణ పత్రిక):తొగుట మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో సింగరాల మల్లన్న దేవాలయం వద్ద 23 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఐమాక్స్ లైట్స్, వీధి దీపాలను శనివారం దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకున్న భక్తులకు కోరికలు తీరుస్తూ కొంగు బంగారమైన సిగరాల మల్లన్న ఆలయానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతానరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆక్కం స్వామి, మాజీ సర్పంచ్ చిలివేరి రాంరెడ్డి, మల్లారెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, పంది రాజు, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కొంగరి రవి, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన బిజెపి వివిధ మండలాల అధ్యక్షులు..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 11నూతనంగా ఎన్నికైన వివిధ మండలాల అధ్యక్షులు ఈరోజు హైదరాబాద్లోని ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయి అయ్యారు. ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మరియు ఆర్మూర్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ , పైడి రాకేష్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి , భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులుగా రాజా నరేందర్ గౌడ్..



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 11సుదీర్ఘ కాలంగా పార్టీ తరపున కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులుగా నియమించారు. ఈ మేరకు ఈ నెల 10 రాష్ట్ర రవాణ శాఖ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజా నరేందర్ గౌడ్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ధన్యవాదాలు తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం,పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ చేసే ఆలోచనను విరమించుకోవాలి

## గిరిజన సంఘాల జేఏసీ నేతల డిమాండ్

తెలంగాణ పత్రిక/ కొత్తగూడెం ఆర్ సి ప్రతినిధి :మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజనుల హక్కులు,చట్టాలకు తీవ్ర విఘాతం,పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన పాల్వంచ ఏజెన్సీ,మున్సిపాలిటీ వివాదం కోర్టులో నడుస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ చేయడం చట్ట విరుద్ధం, గిరిజన ఆదివాసి షెడ్యూల్ ప్రాంతాలను మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం రాజ్యాంగ విరుద్ధం. 74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243 జెడ్ సి ప్రకారం ప్రకరణ 244(1) 244(2) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలకు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు,వర్తింపులో మినహాయింపు ఉందని స్పష్టంగా చట్టం చెబుతున్న రామవరం ఏజెన్సీ పరిధిలో ఉన్న 7 వార్డులను కార్పొరేషన్ లో ఎలా విలీనం చేస్తారో ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు గారు గిరిజనులకు సమాధానం చెప్పాలి. మున్సిపల్ కార్పొరేషన్ పేరుతో రాబోయే నియోజక వర్గాల పునర్విభజన లో భాగంగా ఎస్ టి నియోజకవర్గం కాకుండా చేసే కుట్ర గిరిజన సంఘాల జేఏసీ నాయకులు న్యాయవాది- మరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ డిమాండ్. ఈరోజు స్థానిక కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద జరిగిన గిరిజన సంఘాల జేఏసీ నాయకుల సమావేశంలో న్యాయవాది- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్,ఆదివాసి సంఘాల ఐకాసా రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర మాట్లాడుతూ. కొత్తగూడెం,పాల్వంచ సుజాతనగర్ రామవరం ప్రాంతాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ చేయడం ముమ్మాటికి గిరిజన హక్కులను,చట్టాలను కాలరాయడమేనని ఏజెన్సీ ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ చేస్తే గిరిజనులకు రావలసిన ఫలాలు,హక్కులు చట్టాలు నీరుగారే ప్రమాదం ఉందని 74వ రాజ్యాంగ సవరణ ఆర్టికల్ 243 జెడ్ సి ప్రకారం ప్రకరణ244(1) ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలు, 244(2) ప్రకారం షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు రాజ్యాంగ విరుద్ధమని కార్పొరేషన్ వ్యవస్థకు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూరే విధంగా గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 పిజ్జా,చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని ఉపాధి హామీ పథకం లాంటి కేంద్ర పథకాలు గిరిజనులకు కేంద్రం ప్రభుత్వం ద్వారా నేరుగా అందే నిధులను గిరిజనుల అందకుండా పోయి రాజకీయంగా గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని. నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎస్టీ నియోజకవర్గంగా కాకుండా అడ్డుకునే ప్రయత్నం అని గిరిజనులు గ్రహించాలని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధం రియల్ ఎస్టేట్, కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై గిరిజనేతరుల మెప్పు కొరకే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటును తెరమీదకు తీసుకొస్తున్నారని దీనిని తిప్పి కొట్టడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి, ఉద్యమానికి గిరిజనులు సిద్ధమవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఈ విషయమై స్పందించాలని త్వరలోనే గిరిజన చట్టాల పరిరక్షణ కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించి గవర్నర్, రాష్ట్రపతిని కలవనున్నట్లు జేఏసీ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, జిల్లా అధ్యక్షులు నునావత్ రాంబాబు నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు శివనాయక్, వంశీ నాయక్ భరత్ ,చిట్టి రామవరం జేఏసీ నాయకులు గోబ్రియా నాయక్, బానోత్ పూర్ణ చందర్, శ్రీనివాస్, రాజ్ కుమార్, గిరిజన న్యాయవాదుల సంఘ నాయకులు ధరావత్ రాధాకృష్ణ, లావుడియా రమేష్ నాయక్, లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు భా స్కర్ జాదవ్, కుమార్ లాల్, తదితరులు పాల్గొన్నారు.





# తొమ్మిది వసంతంలోకి న్యూ లిటిల్ ఫ్లవర్





తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి 11) నూతన టెక్నాలజీతో వైరా న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్ లో తయారు చేయటం అభినందనీయమని అసోసియేట్ ప్రొఫెసర్ కాలేజ్, లెక్చరర్ డాక్టర్ సీతారాం అన్నారు సీతారాం తొమ్మిదొవ వార్షికోత్సవ దినోత్సవంను ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అతిథులను ఆకట్టుకున్నాయి.

ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన పరమానందయ్య శిష్యుల కథ మంచి హాస్యాన్ని పండించింది. నీటిని పొదుపు చేయాలనీ లేకుంటే భావి తరాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి, పాత తరానికి, కొత్త తరానికి మధ్య వచ్చిన మార్పులు ఎలా ఉన్నాయో స్కిట్స్ ద్వారా ప్రదర్శించిన తీరు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఈ క సందర్భంగా కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు ,మాట్లాడుతూ న్యూ లిటిల్ ఫ్లవర్ ప్రారంభమై నేటికి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని పదవ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భం. ఈ క్రమంలో తలిదండ్రులు, మిత్రులు, శ్రేయోభిలాషులు చూపించిన ఆదర అభిమానాలు సహాయ సహకారాలు మరువలేనటువంటివి అదే విధంగా పిల్లలను అన్ని రంగాలలో ప్రతిభ కనబర్చే విధంగా మా అకాడమీ ప్రోగ్రాం ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకెళ్తూ మెరుగైన ఫలితాలను సాదిస్తున్నాము. పదవ తరగతి ఫలితాల్లోనూ మరియు ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సి) నిర్వహించే మైన్సమ్ , నీట్ మరియు ఇఎపిస్టీ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి ది బెస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలకు పంపడం జరిగింది, ఇదే క్రమంలో ఎన్సిసి కి కుడా ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇవ్వటం తో విద్యార్థులు విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో మరింత ముందుకు వెళ్ళే విధంగా ప్రోత్సహిస్తున్నాము అని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కాళోజి అవార్డు గ్రహీత, సాహితీవేత్త, కవి, విమర్శకులు, డా. శ్రీ రావులపాటి సీతారం గారు మాట్లాడుతూ వైరా పట్టణానికి దూరంగా కాలుష్య రహితంగా ఆహ్లాదకరమైన, విశాలమైన ప్రాంగణ వాతావరణంలో రూపుదిద్దుకున్నటువంటి ఈ పాఠశాల చుట్టూ పచ్చని చెట్లతో హరిత పాఠశాలగా రూపాంతరం చెందింది

అనిఅందుకు కృషి చేసినటువంటి పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలతో నైతిక విలువలను పాటిస్తూ క్రమశిక్షణ, పట్టుదలగా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని మాట్లాడారుఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ డా,కాపా మురళీ కృష్ణ కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, ఎ.ఓ నరసింహారావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పై కాషాయ జండ ఎగురావేయడమే మా లక్ష్యం..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 11 భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికీ ఎంపీ అరవింద్ నివాసంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షులు మాట్లాడుతు తమ పైన నమ్మకంతో పార్టీ అదినాయకత్వం అప్పగించిన బాధ్యతలు నిష్పక్షపాతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురావేయడమే తమ లక్ష్యంగా పని చేస్తామని తెలియజేసారు. ఈ అవకాశం కల్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాగోళ్ళ లక్ష్మీనారాయణ నూతనంగా ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షులు నాగరాజు, ఇప్పకాయల కిషోర్, బాలాపురం ఆనంద్ రావు, గడ్డం రాజు, తారక్ వేణు గోపాల్, మెట్టు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం అంబేద్కర్ చౌరస్తాలో తేదీ:10-01-2024 రోజున ఉదయము 10:30 గంటల్లో భూపాలపట్నం నుండీ చొప్పదండి కి ఇసుక లోడ్తో వస్తున్నా ట్రాక్టర్ నం:%టూ 22 రూ% 0907 డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి చొప్పదండి గ్రామానికి చెందిన చిలుకునూరి లక్ష్మీరాజం ఇంటి ప్రహరీ గోడను మరియు ఇంటి గోడను గుద్ది సుమారు 1,50,000/-వరకు నష్టం కలిగించిన ట్రాక్టర్ డ్రైవర్ ఆవుల రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష గారు ఒక ప్రకటనలో తేలిపారు.

ఇట్టి విషయంపై స్థానిక రెవెన్యూ అధికారి ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ చరవాణి ద్వారా వివరణ ప్రయత్నించగా ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్వే పూర్తి కాలేదని ఇటువంటి సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు ప్రజలు నమ్మొద్దని ఇటువంటి వాటిలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు



# కల్తీ నూనెలు అమ్ముతున్న నేషనల్ మార్ట్ ను సీజ్ చేయాలి



తెలంగాణ పత్రిక 11 మహబూబ్నగర్ జిల్లా.తనఖీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లె వ్యాపారులు కల్తీ వంటనూనెలు అమ్ముతున్నారని ప్రజలు వాపోతున్నారు.కల్తీ వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకోవాలనిపట్టణంలో అన్ని షాఫ్ పై వెంటనే తనిఖీలు నిర్వహించాలని వినియోగ దారులు వాపోతున్నారు.కల్తీ నూనె వస్తువులు అమ్ముతున్న నేషనల్ మార్ట్ మార్కెట్ పై, యాజమాన్యం పై చర్యలు తీకోవాలని ఎం ఆర్ పిఎస్ దక్షణాది రాష్టాల అధ్యక్షులు మల్లె పోగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పెనుగొండ రెవెన్యూ వార్డులో గల నేషనల్ మార్ట్ ఇండియా సూపర్ మార్కెట్లో అన్ని కల్తీ వస్తువులు అమ్ముతున్నారని మల్లె పోగు శ్రీనివాస్ ఆరోపించారు . పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ లలో ఇలాంటి నాణ్యతలేని వస్తువులు, నూనెలు ఇతరత్రా తినే వస్తువులు అమ్మి ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్నారని విమర్శించారు.ఆయన ఇదే షాపులో గోల్డ్ డ్రాప్ ఆయిల్ 5 లీటర్ల మంచి నూనె తీసుకున్నట్లు తెలిపారు. నూనె లోపల మొత్తము చెత్తాచెదారంతో కూడుకొని ఉన్నదని,ఆ యొక్క నూనెను వంటకు వాడడం వల్ల మా కుటుంబంలో మాకు,మా పిల్లలకు వాంతులు అదేవిధంగా దగ్గు మొదలైనవి రావడం వల్ల అనారోగ్య ఇబ్బందులు ఏదుర్కొన్నామని అన్నారు . మాకు ఫుడ్ పాయిజన్ అయింది. కాబట్టి ఇలాంటి పెద్ద పెద్ద మార్కెట్ల పేరు చెప్పి, నాసిరకము వస్తువులు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నేషనల్ మార్ట్ ను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కల్తీ నూనెలు,నాసిరకం వస్తువులు అమ్ముతున్న నేషనల్ మార్ట్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇట్టి విషయాన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు హెల్త్ మినిస్టర్ కి పిర్యాదు చేస్తామని తెలిపారు. జిల్లాలోని వివిధ రకాల షాప్ లపై జిల్లా నియంత్రణ అధికారి సరైన పర్యవేక్షణ లేని కారణంగా కల్తీ షాపు వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా చలామని అవుతున్నాయని ఆయన అన్నారు. ఇలాంటివి పట్టణంలో ఇంకా ఎన్నో శాఫ్ లు వల్ల ప్రజల అనారోగ్యానికి బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి జిల్లా తనిఖీ అధికారి అన్ని షాఫ్ లను ప్రతి నెల తనఖీ చేయాలని కోరారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



కుకునూరుపల్లి, జనవరి 11,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ ఉద్యోగులకు కూడా వేతనాలు చెల్లించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలభిషేకం చేసారు. ఈ సందర్బంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించినట్లే గ్రీన్ ఛానల్ ద్వారా తమకు కూడా వేతనం చెల్లించే విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ ఉద్యోగుల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంతో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఉద్యోగ భద్రతలేని ఈ ఉద్యోగంతో విధి నిర్వహణలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయినా పట్టించుకున్న నాథుడే లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ ఉద్యోగుల రెగ్యులరైజషన్ సమస్యకు కాంగ్రెస్, ప్రజా ప్రభుత్వంలో పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం సంఘం నాయకులు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ర్యాగల లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల శ్రీధర్ యాదవ్, కోశాధికారి పరశురాములు, రవి, వేణు, చిలుముల భాగ్యలక్ష్మి, కరుణాకర్ తదితర సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహణ




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక):టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో నవోదయ మోడల్ టెస్ట్ ను శనివారం జోన్ కార్యాలయంలో నిర్వహించారు జరిగింది. దీనిలో 57 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్ రాజులుహాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణ ప్రాంత విద్యా ర్థులకు దీటుగా రాణించాలని, ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా రాణించాలని అన్నారు. అనంతరం పోటీ పరీక్షలో ప్రతిభను చాటిన విద్యార్థులు ఆరాధ్య, సంహిత, యుదిష్ఠ, వినయ్, మనస్విని లకు బహుమతులు అందజేశారు. జోన్ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పాపి రెడ్డి, గజ్వేల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, విద్యాసాగర్, మర్కుక్ ములుగు మండల ప్రధాన కార్యదర్శులు వెంకట్, రాజనర్సిం హా, ఉపాధ్యాయులు వరప్రసాద్, భాస్కర్, బాలస్వామి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు పుట్టినిల్లు పల్లెటూళ్ళు

**- షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్**
**- తొమ్మిది రేకుల ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన యువ నేత రవి**



తెలంగాణ పత్రిక / రంగా రెడ్డి బ్యూరో. (రాజమోని.రవీందర్ గౌడ్)షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు, "క్రీడలకు పుట్టినిల్లు పల్లెటూర్లు" అని. ఆయన ప్రకారం, ఏ క్రీడ ప్రారంభం అయినా అది పల్లెటూర్లలోనే మొదలవుతుందని తెలిపారు.కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ లంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా, మ్యాచ్‌కు ముందు రవీందర్ యాదవ్ బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు.మరియు మాట్లాడుతు, "పల్లెటూర్లలో యువత సంక్రాంతి సందర్భంగా చేసే కోలాహలం గురించి చెప్పడం వర్ణతీతం" అని అన్నారు. పల్లెటూర్లలో స్నేహపూర్వకంగా క్రీడలు ఆడుతూ, గత స్మృతులను నెమరు వేసుకుంటూ పండగ వాతావరణాన్ని సృష్టించడం, అలాగే స్నేహభావాన్ని పెంపొందించి దేహదారుడ్యానికి ఉపయోగపడేలా టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. యువతకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా, సంక్రాంతి శుభాకాంక్షలు అందరికీ తెలిపారు.ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ సర్పంచులు సావిత్రి, బాలరాజు, నవీన్ కుమార్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు భూపాల్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, జమాల్ ఖాన్, సాజిద్, జగన్మోహన్, గణేష్ గౌడ్, వెంకటేష్ మరియు ఆర్గనైజింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## మైనంపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని

# గజ్వేల్ లో మైనంపల్లి క్రికెట్ టోర్నమెంట్

**- క్రికెటర్ టోర్నమెంట్ ను ప్రారంభించిన**
**సర్పంచ్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని స్థానిక ఐఓసి దగ్గర్లో గల మైదానంలో మైనంపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని మైనంపల్లి టోర్నమెంట్ను శనివారం సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి బ్యాటింగ్ చేసి టోర్నీని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి,
మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, పీసీసీ మైనార్టీ కార్యదర్శి ఇక్బాల్, గజ్వేల్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ, సిద్దిపేట యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, మన్నే కృపానందం, గజ్వేల్ నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్ కొత్తపేట కరుణాకర్ రెడ్డి,
సమీర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జగదేపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గుప్తా, గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయినినాయిని వెంకటేష్, గజ్వేల్ మైనార్టీ నాయకులు జానీ, క్యాసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కప్ప భాస్కర్, కొండల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, జాలిగామ మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు దిలాల్పూర్ ప్రశాంత్ రెడ్డి, భూషణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజు, కన్న యాదవ్, నరసింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కొండపోచమ్మ

# సాగర్లో పడి ఐదుగురు యువకుల దుర్మరణం

**- హైదరాబాద్ లోని ముషీరాబాద్ యువకులు ఐదుగురు మృతి**
**- మృతులు ఐదుగురు 20 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం**
**- మృతదేహాల వెలికితీత పనులను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్ అనురాధ**





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని మర్కుక్ మండలం కొండపోచమ్మ సాగర్ డ్యాంలో ప్రమాదవశాత్తు పడి హైదరాబాద్ లోని ముషీరాబాద్ కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయి దుర్మ రణం చెందారు. భాగ్యనగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండ పోచమ్మ సాగ్ కు సరదాగా ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు యువకులు సురక్షితంగా బయట పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. వెంటనే సిద్దిపేట జిల్లాలోని గజ ఈతగాళ్లను సంఘటన స్థలానికి రప్పించి మృతదేహాల కోసం గాలింపు చేపట్టారు. గాలింపు చర్యలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ములుగు ఎస్సై విజయ్ కుమార్, గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తదితరులతో కలిసి



పర్యవేక్షించారు. మృతదేహాలను గజ ఈతగాళ్ల ద్వారా వెలికి తీయించారు. మృతులు హైదరాబాదులోని ముషీరాబాద్ కు చెందిన ధనుష్(20), లోహిత్(17), దినేశ్వర్(17), జతిన్(17), శ్రీనివాస్(17) గా గుర్తించారు. మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అసంపూర్తి బీటి రోడ్డు తో నరకయాతన పడుతున్న పాటి మీది గూడెం ప్రజలు

## శంకుస్థాపన చేసి సంవత్సరం దాటిన పూర్తికాని బి.టీ రోడ్డు నిర్మాణం

**కంకర పోశారు, బీటీని మరిచారని అంటున్న పాటి మీది గూడెం గ్రామస్తుల ఆవేదన**


పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, గాజుల గట్టు గ్రామ పంచాయతీ నుండి పాటి మీది గూడెంకు మంజూరైన బీటీ రోడ్డుకు, గత బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో శంకుస్థాపన చేసిన, ఆనాటి మహబూబాబాద్ ఎమ్మెల్యే, నేటి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డు నిర్మాణం, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి, సంవత్సరం దాటిన, అసంపూర్తిగానే మిగిలిపోయిన బీటి రోడ్డు నిర్మాణం. కంకర పోసి, బీటీ రోడ్డు మరిచారు అంటూ.. పాటిమీది గూడెం గ్రామస్తుల ఆవేదన చెందుతున్నారు. బీటీ రోడ్డుపై గ్రామస్తులు, పాదాచారులు నడుచుకుంటూ వెళుతుంటే కాళ్ళకు కుచ్చుకుంటున్నాయి. ద్విచక్ర వాహనం, ఇతర వాహనాలపై ప్రయాణం చేస్తుంటే, వాహనాలు స్కిడ్ అవుతున్నాయని, దానితో ప్రమాదాల బారినపడి, ఆసుపత్రి పాలవుతున్నారని, మరికొందరైతే చావు అంచుల దాకా వెళ్లి తిరిగి వస్తున్నారని ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించకపోతే, రాబోయే పంచాయితీ ఎన్నికలను గాజులగట్టులో బహిష్కరిస్తాం అని,మా గూడెం ఓట్లకోసం రావడం కాదు. అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డును, త్వరితగతిన పూర్తి చేయాలని పాటిమీదిగూడెం గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా అయోధ్యాపురం గ్రామపంచాయతీ పరిధిలోను అయోధ్యాపురం ఊర చెరువు నుండి రాంపురం చిలికితండవరకు. రాంపురం నుండి వాయులు బంధం వరకు, మంజూరైన రెండు బీటీ రోడ్లు దాదాపు, అంచన విలువ

# రైతులను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ

**-కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్-అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాలరాస్తుంది కాంగ్రెస్ పార్టీ-ఆశ పడితే గోస పడతాం అన్న కేసీఆర్ మాట నిజమైంది.-స్థానిక ఎన్నిల లబ్ధి కోసమే రైతు భరోస ప్రకటన- అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక,జనవరి 11: ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చికాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని, స్వయంగా ఆరు గ్యారంటీలను ప్రకటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల మాటలు నీటి ముటల వలె తేలిపోయాయని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆరోపించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఎకరానికి రూ.10వేల రైతు బంధు ఇవ్వగా, తాము ఎకరానికి రూ.15వేలు ఇస్తామని మాయ మాటలతో రైతులను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రూ.15వేలకు బదులుగా రూ 12వేలు ఇస్తామని రైతన్నకు వెన్నుపోటు పొడిచిన వైఖరిని నిరసిస్తూ టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రైతులు పెద్ద ఎత్తున టేక్మాల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి తమ నిరసనను తెలిపారు.

ఈ సందర్భంగా క్రాంతికిరణ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు మాయ మాటలు చెప్పిన వారు ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. రూ. 2లక్షల రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ చెప్తున్నప్పటికిని ఇప్పటికి చాలా గ్రామాల్లో రుణమాఫీ కాలేనివారు చాలా మంది ఉన్నారని, అందులో అనవసరంగా కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోయామని కాంగ్రెస్ కార్యకర్తలే బాధపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బందు వస్తలేదని, కేసీఆర్ కిట్టు వస్తలేదని, కల్యాణ లక్ష్మి తులం బంగారం వస్తలేదన్నారు. ఈ వర్షకాలం వరి ధాన్యం కొనుగోలులో సగానికిపైగా దాన్యం దళారుల పాలైందన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ప్రభుత్వంపై నమ్మకం లేని రైతులు దళారులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో 24గంటలు వ్యవసాయానికి కరెంటు ఇస్తే ఇప్పుడు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొందన్నారు. కేసీఆర్ చెప్పినట్లు ఆశ పడితే గోస పడతాం అనే విషయం నిజమైందన్నారు. ఇప్పుడు ఇస్తామంటున్న రైతు భరోసా కూడా కేవలం స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిన ప్రకటన తప్ప రైతుల శ్రేయస్సు కోసం చేసిందికాదన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రజలకు ఇచ్చిన హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కూడా మోసపోతే మరో నాలుగేళ్లపాటు ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరన్న పుల్కల్ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ జేఏసీ నాయకులు ఎర్రోళ్ల పోచయ్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గిరిజనులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

**4 కోట్ల 18 లక్షలతో మూడు హైలెవల్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి శంకుస్థాపన**
**- పూసుకుంట కట్కూరు గ్రామాలకు నూతన రహదారుల నిర్మాణానికి 7 కోట్ల 18 లక్షలతో పనులు ప్రారంభోత్సవం**
**- 4 లక్షల 43 వేల విలువైన దుస్తులు, బూట్లు, పుస్తకాలు తదితర వస్తువులు, గ్రామస్తులకు విద్యార్థులకు పంపిణీ**
**- నీటివసతి గల రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ**

దమ్మపేట జనవరి 12 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర వ్యవసాయ, చేనేత, కో-ఆపరేటివ్, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో పర్యటించారు.మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలు అన్నివిధాల అభివృద్ధి చెందాలని తెలంగాణారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్న సందర్భంలో గతనెలలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పూసుకుంట కట్కూరు గిరిజన గ్రామాలలో పర్యటించి అక్కడి వాతావరణ పరిస్థితులను గమనించి గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అధికారుల సూచనల ప్రకారం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఐటీడీఏ పరిధిలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఇటీవలే బోర్ వెల్స్ పనులను ప్రారంభించటం జరిగింది. ఈరోజు గ్రామంలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా మొదట కట్కూరు గ్రామంలో మూడు హై లెవెల్ బ్రిడ్జిలు నూతన బీటి రహదారుల నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేసారు. పూసుకుంట గ్రామస్తులకు నీటివసతికి అనుగుణంగా ఆయిల్ ఫామ్ మొక్కలు పంపిణీ చేసి గ్రామస్తులకు దుస్తులతో పాటు విద్యార్థులకు అవసరం అయ్యే వస్తువుల పంపిణీ చేసారు అనంతరం గ్రామంలో నిర్వహించినసమావేశంలో ప్రముఖులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ ఇల్లు లిస్టులో గందరగోళం !

అశ్వరావుపేట జనవరి .11. (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని మొదటి విడతగా భూమి భవనాలు లేని నిరుపేదలకు స్థలాలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలను అమలు చేసినప్పటికీ కొందరు నాయకులు వారికి నచ్చిన తీరులో వ్యవహరిస్తూ ఆదేశాలను సైతం తొంగోలో తొక్కుతున్నారు నిజానికి గ్రామాలలో నివసిస్తున్న కటిక నిరుపేద కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నామని తెలిపిన విషయం అందరికీ తెలిసిందే కానీ కొందరు కార్యకర్తలు గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను నియమించి వారి ద్వారా నిరుపేదలను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శి మరియు ఆయా గ్రామాల పై స్థాయి అధికారి స్పెషల్ అధికారి మరియు కమిటీ సభ్యుల తుది నిర్ణయాలతో ఎంపిక చేసి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళటం వంటి కార్యక్రమాలు కొనసాగించాలి దీనికి ఆయా శాఖకు సంబంధించిన అధికారుల సైతం సహకరించే విధంగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని పేరాయిగూడెం పంచాయతీలోని కొందరు బడా బాబులకు మరియు భవనాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాయంటూ ఒక ప్రకటన సోషల్ మీడియాలో హల్చల్ చేయటంతో అసలైన బాధితులు కాంగ్రెస్ పార్టీ గెలవటానికి అన్ని ప్రయత్నాలు చేశామని కేవలం మొదటి విడతలోని కోట్ల రూపాయల భూములు కలిగిన వారికి మరియు భవనాలు కలిగిన వారికి మంజూరు చేయటం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు చేయటం వల్లనే ఇలాంటి తప్పుదాలు జరిగాయని కొందరు బాధ్యతలు ఇప్పటికే విమర్శించడం కొనసాగిస్తున్నారు నిజానికి నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రివర్యులు పొంగలేటి శ్రీనివాసరావు పలు కార్యక్రమాల్లో పలకడం జరిగిందని ఇటువంటిది ఒక అశ్వరావుపేట మండలానికి 3500 ఇళ్లను మంజూరు చేపిస్తామని స్థానిక ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ ఓ ప్రకటనలో చెప్పినప్పటికీ మొదటి విడతలో బడా బాబులకి మంజూరు చేయటం ఏమిటా అని అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు విమర్శించే స్థాయికి చేరుకుంటుంది నిజానికి అశ్వరావుపేట పట్టణంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్లు 20 కట్టడం జరిగిందని వీటిలో ఒకటి రెండు ఇప్పటికే కొందరు బాధితులకు అప్పటి ఎమ్మెల్యే మాజీ తాటి వెంకటేశ్వరరావు మంజూరు చేపిస్తామని హామీ ఇవ్వడం మిగిలిన 18 ఇందిరమ్మ ఇల్లు కోసం వందల్లో దరఖాస్తులు రావడం అధికారులకు తలనొప్పిగా జరిగిందని పేరాయి గూడెం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాక ఎందరో నిరహస్తులు ఎదురుచూస్తున్నారని ఇప్పుడు కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు .



# రేషన్ బియ్యాన్ని బొక్కేస్తున్న సేల్స్ మేన్?

**10 కేజీల బియ్యానికి**
**400 గ్రాములు... మింగేస్తున్న వైనం.. ?**
**నెలలు తరబడి ఇదే తంతుగా కొనసాగిస్తున్న ఉద్యోగి !**
**భర్తకు తోడుగా భార్య విధులు నిర్వహిస్తున్న వైనం.**
**మీడియా ప్రశ్నిస్తే మేము ఇంతేనంటూ దిక్కారం**
**పదుల సంఖ్యలో క్వింటాల బియ్యం మింగేస్తున్న దంపతులుజిసిసి మేనేజర్ సైతం అంతేనంటూ సమాధానంపేదల బియ్యం బొక్కేస్తున్న వారిపై చర్యలు న నిల్లా!ఇదెక్కడ న్యాయమంటూ నిందలేస్తున్నగ్రామస్తులు..**





అశ్వరావుపేట.జనవరి 12( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో పేదల సొమ్ము అంటే అందరికీ అలసి అన్నట్లుగా పేదలకు పంపిణీ చేస్తే రేషన్ బియ్యాన్ని సైతం అనేక అక్రమాల్లో కొందరు అధికారులు సైతం బొక్కేస్తూ లక్షల గడుస్తున్న అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరట్లుగా వ్యవహరిస్తున్నారు నిజానికి కటిక నిరుపేదలకు కేంద్ర రాష్ట్రం ప్రభుత్వం ప్రతి నెల నెల ఉచిత బియ్యాన్ని అందిస్తున్న విషయం అందరికీ తెలిసింది ఇటువంటి బియ్యాన్ని అక్రమార్కులు అనేక మార్గంలో మింగేయటానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు చివరికి బియ్యాన్ని పేదలకు అందించాల్సిన అధికారుల సైతం తమ చేతివాట ప్రదర్శిస్తూ పదుల సంఖ్య కింటాల్లో పక్కదారి పట్టిస్తూ యదేచ్ఛగా లక్షల గడిస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణంలోని ఉన్న గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం నుండి అశ్వరావుపేట మండల పరిధిలోని రెడ్డిగూడెం వినాయకపురం రెండు రేషన్ షాపులను నిర్వహించడం జరుగుతుంది. ఇటువంటి షాపుల్లో వందల కొద్ది రేషన్ కార్డులు కలిగి ఉండటం ఇటువంటి రేషన్ కార్డులకు తెలంగాణ గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం తరఫునుండి ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తుంటారు ఇటువంటి సందర్భంలో కేవలం నెలకి మూడు రోజులు మాత్రమే షాపులు తీయటం గ్రామస్తులకు రేషన్ పోయటం ఓ దినచర్యగా మారడంతో కొందరు గ్రామస్తులు రేషన్ సేల్స్ మేన్ లపై మండిపడుతున్నారు.

**రేషన్ బియ్యం పంపిణీ కొలతల్లో తేడాలు**

రాష్ట్రంలోని పేదలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తే సందర్భంలో గతంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసేది కానీ గత కొంతకాలం నుండి కేవలం కేంద్రం సరఫరా చేసే ఉచిత బియ్యం మాత్రమే కొనసాగుతుంది ఇటువంటి సరఫరాలో ఒక వ్యక్తికి నెలకు 6 కేజీల బియ్యం మాత్రమే కేంద్రం సరఫరాను కొనసాగిస్తుంది ఇటువంటి సందర్భంలో కుటుంబ సభ్యులు ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లయితే ప్రతి ఒక్కరికి 6 కిలోలు బియ్యాన్ని అందించే విధంగా ఇటువంటి విధానాన్ని ప్రభుత్వ సెక్టార్లైన గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘంలో నుండి సైతం అందించడం కొనసాగిస్తుంది ఇటువంటి సందర్భంలో ఆ రేషన్ దుకాణాల వద్ద కొందరు సేల్స్ మేన్లు బియ్యాన్ని బాధితులకు అందించే సందర్భంలో 6 కేజీలకు గాను 5 కేజీల 600 గ్రాములు వరకే అందించడంతో గ్రామస్తులు అధికారులు తప్పుపడుతున్నారు ఇటువంటి సందర్భంలో వందలకొద్దీ రేషన్ బియ్యం డీలర్లకు మిగులు పోతుందని వీటిని వారు పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**సేల్స్ మేన్ లకు సహకారాలు మేనేజరే**

ప్రజలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసే శాఖ అయిన ఐ టి డి ఈ పరిధిలోని ఉన్న గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం నుండి పలు రేషన్ దుకాణాలను మేనేజర్ సమక్షంలో కొనసాగిస్తుంటారు వీటిపై ఆధిపత్యాన్ని సంబంధిత శాఖ జిసిసి మేనేజర్ సేల్స్ మేన్ లకు పంపిణీ కార్యక్రమం సందర్భంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు గురి కాకూడదని ప్రాథమిక సహకార మార్కెటింగ్ లో ఎలాంటి అవకత అవతల జరగకుండా చూసుకునే పూర్తి బాధితుల మేనేజర్ పైనే ఉంటుంది రేషన్ షాపులు నందు బియ్యాన్ని పంపిణీ చేసే సందర్భంలో తక్కువ గా ఇవ్వటం కొత్త ఏమి కాదని ఇదంతా అధికారులు తెలిసే జరుగుతుందని దమ్మపేట జీసీసీ మేనేజర్




పాపారావు తెలపటం కొసమెరుపుఇక విషయంపై చర్వాణి ద్వారా దమ్మపేట జిసిసి మేనేజర్ పాపారావుని చరవాణి ద్వారా వివరణ కోరగా మా పరిధిలో ఉన్న రేషన్ షాపులు నందు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసే సందర్భంలో సేల్స్ మేన్ లో కొరత ఉండటం వాస్తవమేనని దీంతోపాటు గిరిజనులకు సంబంధించిన ముట్టిగింజలు చీపురులో తీగలు తేనా వంటి సరుకులను సైతం ఇంటింటికి వెళ్లి సేకరించే పనిలో సేల్స్ మెన్ లు ఉంటున్నారని అంతేకాకుండా సేల్స్ మేనులు కొరత ఉండటంతో ఒక వ్యక్తికి రెండు దుకాణాలు ఇవ్వటం వల్ల ఉచిత బియ్యం పంపిణీ ఆలస్యం అవుతుందని ఇంతకంటే ఎక్కువగా చెప్పాల్సిన అవసరం లేదని ఏదైనా ఉంటే మీరు దినపత్రికలో రాసుకోవచ్చు అని అయినా మీకు చెప్పాల్సిన అవసరం మాకు లేదని మా సిబ్బంది మా ఇష్టం మీరు ఎవరన్నా ఏదన్నా చేసుకోవాలనుకుంటే చేసుకోండి అని చెప్పటం కోసం ఎరుపు

# మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగినికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

**- జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11.** శనివారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని కేజీబీవీ వలిగొండ ప్రధానవంట మనిషి మల్లమ్మ మరణం పట్ల తీవ్ర భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంకల్పించి ఆ కుటుంబానికి భరోసానివ్వాలని జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30-12-2024 రోజున 30 కిలోల అన్నం వండిన గిన్నె పొయ్యినుండి కిందకు దించే సమయంలో జారి కడుపుకి కాలడం జరిగిందన్నారు. బాగా కాలడం వలన ఇన్ఫెక్షన్ సోకిన కారణంగా హైదరాబాదులో హాస్పిటల్ లో ఎమర్జెన్సీ సర్జరీ చేస్తుండగా హార్ట్ స్ట్రోక్ తో కోమాలోకి వెళ్లి శనివారం అంతిమ శ్వాస విడిచారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు నెల రోజుల సమ్మె చేసిన సమయంలో ఇద్దరు మరణించిన వారికి ఎక్స్ గ్రెషియా చెల్లిస్తామని ప్రభుత్వం, అధికారులు హామీ ఇచ్చినారన్నారు. కావున వెంటనే పది లక్షలు ఎక్స్ గ్రేషియా విడుదల చెయ్యాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు.



# క్షమాపణలు చెప్పిన దిల్ రాజు

**నిజామాబాద్( తెలంగాణ పత్రిక )** జిల్లా ప్రతినిధి జనవరి 11తెలంగాణ ప్రజలకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు క్షమాపణలు చెప్పారు. ఇటీవల నిజామాబాద్‌లో జరిగిన 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ఆయన వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తమైన విషయం తెలిసిందే. తెలంగాణలో కల్లు, మాంసానికి వైబ్ ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై వివిధ వర్గాల నుంచి వ్యతిరేకత రావడంతో ఆయన స్పందించారు. జిల్లావాసిగా నిజామాబాద్‌లో ఈవెంట్ చేశానని.. మన సంస్కృతిలో ఉండే దావత్ గురించి మాత్రమే చెప్పానని ఆయన తెలిపారు. కాగా.. ఇదే ఈవెంట్లో యాంకర్ శ్రీముఖి రామలక్ష్మణుల గురించి చేసిన వ్యాఖ్యలపై కూడా నిరసన వ్యక్తమైన విషయం తెలిసిందే. దీనిపై ఆమె కూడా హిందూ సమాజానికి క్షమాపణ తెలిపారు.



## కొత్త రేషన్ కార్డులపై లేటెస్ట్ అప్‌డేట్..

# ఆ డేటా ప్రకారమే జారీ




(తెలంగాణ పత్రిక బ్యూరో) తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై మరో అప్‌డేట్ వచ్చింది.అస్సలు లేనివారికి కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో ఫ్యామిలీ మెంబర్ల పేర్లను చేర్చాలని అభ్యర్థిస్తూ పెట్టుకున్న అప్లికేషన్లన సర్కారు ఆమోదించింది. దీంతో దాదాపు 30 లక్షల మందికి కొత్తగా రేషన్ అందనున్నట్లు తెలిసింది. కొత్తగా ఇష్యూ చెయ్యనున్న కార్డులపై సీఎం రేవంత్ రెడ్డి సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతకాలు ఉంటాయి. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు.గతంలో ఉన్న పాత రేషన్ కార్డులకు సంబంధించిన వివరాలను కూడా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన డిజైన్ ప్రక్రియకు ఇంకొంత సమయం పట్టే అవకాశముందని పౌరసరఫరాల అధికారులు తెలిపారు.కొత్త కార్డుల జారీకి అప్లికేషన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. ఈమధ్య జరిగిన సామాజిక, ఆర్థిక సర్వేలో పేదల డేటా ఉందని అందులోనే రేషన్ కార్డులు ఉన్నవారి లేనివారి వివరాలు ఉన్నాయని వివరిస్తున్నారు.ఆ మేరకు అర్హుల లిస్టను గ్రామ సభలు, బస్తీ సభల్లో పొందుపరచనున్నారు. కాగా తెలంగాణలో ప్రస్తుతం అన్నపూర్ణ స్కీమ్, అంత్యోదయ కార్డుల కలిపి 89.96 లక్షల మందికి రేషన్?కార్డులున్నాయి. ఆ రేషన్?కార్డుల పరిధిలో 2.1 కోట్ల మంది ఉన్నారు. వైట్ రేషన్ కార్డు ఉన్నవారికి 6 కేజీల బియ్యం అందుతుంది. ఇందులో కేంద్రం నుంచి 5 కిలోలు ఇస్తుండగా, రాష్ట్రం నుంచి 1 కిలో ఇస్తుంది. అన్నపూర్ణ స్కీమ్?కింద ఉన్న 5,416 కార్డులకు 10 కిలోల బియ్యాన్ని రాష్ట్రం ఇస్తుండగా,అంత్యోదయ కార్డులు ఉన్న 5.66 లక్షల మందికి కేంద్రం 35 కేజీల బియ్యం ఇస్తుంది.

# కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహణ

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 11 (తెలంగాణ పత్రిక)**
హన్మకొండ జిల్లా పోలీసు స్టేషన్ పరిధిలో పద్మాక్షి కాలనీ లో కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో హన్మకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. దేవేందర్ రెడ్డి మరియు హన్మకొండ ఎస్ హెచ్ ఓ వై. సతీష్, కే యూ సి ఎస్ హెచ్ ఓ ఎస్. రవి మరియు సుబేదారి ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ రెడ్డి మరియు హన్మకొండ సబ్ డివిజన్ లోని సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

కల్లూరు: వివిధ అంశాల్లో తీర్ఫిదునిస్తోంది. శిక్షణతో సరిపెట్టక అర్హులైనవారికి రుణాలిచ్చి తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే వేలాది మంది శిక్షణ తీసుకుని స్వయం ఉపాధి సాధించడం విశేషం. కర్నూలు నగరంలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను 2003లో ప్రారంభించారు. అప్పటినుంచి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 10, 13, 30 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. ఈ సమయంలో వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రతి నెలా ఏదో ఒక రంగంలో తర్ఫీదు ఇస్తుంటారు. యువతలో నైపుణ్యాలను వృద్ధి చేసి స్వయం ఉపాధి కల్పించడమే సంస్థ ముఖ్య ఉద్దేశం. సంస్థ ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు 8,788 మందికి శిక్షణ ఇచ్చారు. ఇందులో పురుషులు 2,291 మంది, మహిళలు 6,497 మంది ఉన్నారు. 2,401 మందికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించారు. పురుషులకు ద్విచక్రవాహన మరమ్మతులు, సర్వీసింగ్, చరవాణుల రిపేరు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రికల్ హౌం వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, ఎలక్ట్రికల్ మోటారు రీవైండింగ్, టైలరింగ్, డ్రస్ డిజైనింగ్ ఫర్ మెన్, సీసీ టీవీ కెమెరా ఇన్‌స్టలేషన్ సర్వీసింగ్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, పాడిపరిశ్రమ, వర్మీ కంపోస్టు తయారీ, గొర్రెల పెంపకం తదితర వాటిపై శిక్షణ ఇస్తారు. మహిళలకు టైలరింగ్, డ్రస్ డిజైనింగ్, బ్యూటీషియన్, పెళ్లికుమార్తె మేకప్, మెహందీ వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ, మగ్గం, ఫ్యాబ్రిక్, పెయింటింగ్ తదితర వాటిల్లో శిక్షణ ఉంటుంది. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఆయా వృత్తిలో శిక్షణ పొందాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏఏ రంగాలలో శిక్షణ ఇస్తారో సంస్థ ప్రతినిధులు ముందుగా పత్రికా ప్రకటనల ద్వారా, గ్రామాల్లో పొదుపు సంఘాల ద్వారా, ఆయా ప్రభుత్వ శాఖలు, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం ఇస్తారు. మరిన్ని వివరాలకు కల్లూరు తహసీల్దారు కార్యాలయం సమీపంలోని సంస్థ కార్యాలయంలో ప్రతినిధులను సంప్రదించవచ్చు. సంస్థలో నిరంతరం శిక్షణ కార్యక్రమాలు జరుగుతుంటాయి.



# కుంటుపడుతున్న పట్టణాభివృద్ధి..?

రాయదుర్గం,జిల్లాలోని నగరపాలక, పురపాలక సంఘాల్లో కొన్ని నెలలుగా పన్నుల వసూళ్లు మందగించాయి. ఫలితంగా ఖజానాలు ఖాళీ అవుతున్నాయి. కొన్నింటిలో లక్ష్యాలు అధిగమించినా.. ఎక్కువ మున్సిపాలిటీల్లో వెనుకబడ్డాయి. దాంతో పట్టణాభివృద్ధి కుంటుపడుతోంది. రోడ్లు, మురుగు కాలువలు వంటి పనులకు ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడాల్సి వస్తోంది. గత వైకాపా పాలనలో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులు కూడా పడకేశాయి. వాటిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో పట్టణాభివృద్ధిపై అనిశ్చితి నెలకొంది. పురపాలక సంఘాల్లో కొన్నేళ్లుగా పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు జరగడం లేదు. దాంతో ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించారు. వారికి సాధారణ నిధులతోనే జీతాలు ఇవ్వాల్సి వస్తుంది. ఎక్కువ భాగం నిధులు వారి జీతాలకే సరిపోతుంది. వీధి దీపాలకు ప్రతినెలా ఎల్‌టీ(లోటెన్షన్), నీటి నిర్వహణకు అయ్యే హెచ్‌టీ(హైటెన్షన్) బిల్లులు కూడా రూ.లక్షల మేర చెల్లించాల్సి ఉంటుంది. పారిశుద్ధ్య నిర్వహణకు మందులు, పరికరాలు, డీజిల్ బిల్లులు, తాగునీటి శుద్ధికి క్లోరిన్ గ్యాస్, ఆలం కొనుగోళ్లు, విద్యుత్తు నియంత్రికలు, మోటార్లు, లీకేజీ మరమ్మతులు, మున్సిపల్ ఖర్చులకు పన్నులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 పురపాలక సంఘాలు ఉన్నాయి. గత ఏప్రిల్ ఒకటి నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు అర్ధ భాగం, అక్టోబరు 1 నుంచి 2025 మార్చి నెలాఖరు వరకు రెండో అర్ధ భాగం ఆయా పట్టణాల్లో వార్షిక పన్నులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక సంవత్సరంలో అర్ధ భాగం పూర్తయ్యింది. సాధారణ ఎన్నికలు, ఉద్యోగుల బదిలీలు, కరవు పరిస్థితులతో వ్యాపారాలు తగ్గటం, ఇసుక కొరతతో పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని రెండో అర్ధ భాగంలో చెల్లిస్తామనుకోవటం తదితర కారణాలతో పన్నులు వసూలు కాలేదు. ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేసేందుకు 125 రోజుల ప్రణాళికతో బృందాలు ఏర్పాటు చేస్తాం. రోజువారీలక్ష్యాలను నిర్దేశిస్తాం. ఎక్కువ బకాయిలు చెల్లించని వంద మంది జాబితాలు సిద్ధం చేసి, వసూలు చేస్తాం.



# గురుకులాలకు అసౌకర్యాల మకిలి

ఏలూరు:గురుకుల పాఠశాలలు, కళాశాలలకు అసౌకర్యాల మకిలి పట్టింది. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలతో ఎటు చూసినా సమస్యలే. చాలీచాలని తరగతి గదులు, నాణ్యత లేని ఆహారం, ఏళ్లుగా పెంచని మెస్‌ఛార్జీలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.గురుకులాల్లో కొన్ని చోట్ల తరగతులు, మరికొన్ని చోట్ల వసతి గృహాలు సరిపోవడం లేదు. జంగారెడ్డిగూడెంలో అయిదో తరగతి నుంచి ఇంటర్ వరకు 500 మంది ఉన్నారు. తరగతి గదులతోపాటు 80 మంది విద్యార్థినులకు వసతి కల్పించేందుకు రెండు డార్మెటరీల నిర్మాణం చేపట్టారు. నిధుల సమస్యతో రెండేళ్లుగా పనులు నిలిచాయి. రూ.50 లక్షల వరకు బిల్లులు బకాయిలున్నట్లు తెలుస్తోంది. కనీస వసతులు లేకుంటే ఎలా?.. గురుకులాల్లో కనీస వసతుల్లేక విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నూజివీడు, పెదవేగి, వట్లూరులో మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. మరుగుదొడ్లకు తలుపులు, గొళ్లేలు లేనందున ఇబ్బందులు పడుతున్నారు. ఆట స్థలాలు లేక క్రీడలకు దూరంగా ఉంటున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ ఏజెన్సీకి అప్పగించగా వారు చీపుర్లు, ఇతర పారిశుద్ధ్య సామగ్రి కూడా సమకూర్చడం లేదు. పెనుగొండలో 480 మంది విద్యార్థులకు 36 మరుగుదొడ్లు ఉన్నందున నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. రెండు జిల్లాల్లో 74 మంది వంట మనుషులకు గాను 50 మంది మాత్రమే ఉన్నారు. పెనుగొండ గురుకులంలో మొత్తం 480 మంది ఉంటే 10 తరగతి గదులు మాత్రమే ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చింతలపూడిలో వసతి గృహం, కళాశాలకు భవనం నిర్మాణం తలపెట్టగా 70 శాతం మాత్రమే పూర్తయింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**-తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం**

**-రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్**




**ఇబ్రహీంపట్నం జనవరి 11 (తెలంగాణా పత్రిక):-**తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు.రేనాటి వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడా నరసింహ్మ రెడ్డి ప్రధాన అనుచరుడు వడ్డెర జాతి ముద్దు బిడ్డ వడ్డే ఓబన్న 218 వ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా చేపడుతున్న జయంతి కార్యక్రమములో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయములో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాన్ని అధికారులు నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో వడ్డెర కుల సంఘము నాయకులు,బంధు మిత్రులు,బీ.సీ వెల్ఫేర్ అధికారులుతో కలసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వడ్డెర జాతి ముద్దు బిడ్డ,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ నాడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారితో పోరులో భాగంగా వడ్డె ఓబన్న పాత్ర చాలా కీలకమని,బ్రిటిష్ వారితో వీరోచిత పోరాటం చేసాడని,పేద ప్రజల పక్షాన నిలబడి వారికీ ఉద్యమ స్ఫూర్తిని నింపి ధైర్యాన్ని చెప్పేవాడని కోనియాడుతూ ఇలాంటి స్వాతంత్ర్య సమరయోధుడు ధీరుడు అయినా వడ్డె ఓబన్నా లాంటి వారి జయంతి కార్యక్రమంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారకముగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,స్థానిక ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రభుత్వ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లపుడు పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటు పడుతూ వెనుకబడిన కులాల సంక్షేమానికి కృషిచేస్తూ వారికి ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగనతో వెనుక బడిన బీసీ కులాల అందరికి న్యాయం చేకూరుతున్నదని అన్నారు.వడ్డెర కుల బంధువులు కూడా అందరూ ఐక్యంగా ఉండాలని వడ్డెర కుల హక్కుల సాధనకు తన వంతుగా తన బాధ్యాతను నిర్వహిస్తూ,ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కుల నాయకులతో కలసి హక్కుల సాధనలో బాగస్వామ్యుడని అయ్యి కుల అభివృద్ధి కి తన తోడ్పాటునందిస్తానని ఈ సందర్భంగా వరికుప్పల తెలియజేసారు.అదేవిధంగా ఎంత కస్టపడి అయినా సరే పిల్లలకు మంచి విద్యను అందజేయాలని పిలలను పనులకు పంపవద్దని సూచించారు.విద్య తోనే మంచి జరుగుతుందని అన్ని రంగాలలో ముందుకు ఎదగాలని కోరుకుంటు ప్రభుత్వం వడ్డే ఓబన్న చరిత్రను పాఠ్య పుస్తకాలలో పెట్టాలని,హైదరాబాద్ ట్యాంకుబండ్ పైన వడ్డె ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వానికి తన విఘ్నప్తి చేసారు.ఈ యొక్క కార్యక్రమములో రంగారెడ్డి జిల్లా బి.సి డెవలప్మెంట్ అధికారులు కేశరామ్ మాధవరెడ్డి,పల్లపు రమేష్,వడ్డెర సంఘము నాయకులూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం,ఓర్సు శ్రీనివాస్,కుమార్,రాష్ట్ర కార్యదర్శి పల్లపు విగ్నేష్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేరంగుల రూప మహేశ్వరి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దండుగుల వెంకటరమణ,వరికుప్పల తిరుమలేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దండుగుల దేవేందర్,జిల్లా కోశాధికారి వరికుప్పల కుమార్,రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దేరంగుల జ్యోతి,వడ్డెర సంఘం నాయకులు తదితర నాయకులు వడ్డెర కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసహాయంఅందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 11.యాదాద్రి భువనగిరి జిల్లా:-వలిగొండ మండల్:- లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంగ దారి ముత్యాలు గారు చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, వారి , కుటుంబ సభ్యులకి, (%ూజీ=% ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో (5000 వేల రూపాయలు ) అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు పెల్లి కృష్ణ బొడిగే లింగస్వామి బొడ్డుపల్లి వెంకటేష్ కలిమెర సుదర్శన్ గంధ మల్ల వెంకటేష్ బొడి గే మహేందర్ గోపగోని నవీన్ గంగా దారి నరసింహ చంద్రయ్య ఆశయ శ్రీరాములు గోపగోని సందీప్ గంగాధర్ యాదయ్య గంగాధర్ శీను పెదబోయిన శీను నీళ్ల యాదయ్య మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## న్యూ ఇయర్ రీఛార్జ్ ఆఫర్ ??

నూతన సంవత్సరం సందర్భంగా (నారా చంద్రబాబు నాయుడు) ప్రతి ఒక్కరికీ 3 నెలల రీఛార్జ్ ?749 పూర్తిగా ఉచితంగా ఇస్తున్నారు. కాబట్టి క్రింద ఇచ్చిన లింక్పై క్లిక్ చేయడం ద్వారా ఇప్పుడే రీఛార్జ్ని పొందండి. ఈ ఆఫర్ పరిమిత కాలానికి మాత్రమే ఎ

# చెరువులల్లో, కుంటలల్లో, ప్రభుత్వ భూములల్లో అక్రమ మట్టితోవ్వకాల జోరు

**ఇరిగేషన్ అధికారుల, కొంతమంది విలేకరుల అండదండలతోటి నిర్విరామంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు**

**పత్రికలల్లో వార్తలు ఎన్నిసార్లు ప్రచురణలైన, ఐబీ అధికారులు సమీక్షలు చేపట్టక పోవడానికి గల కారణాలేమిటి?**






పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలల్లో, ఇరిగేషన్ ఉన్నతాధికారుల, కొంతమంది విలేకరుల భావ?, బావమరుదులు?, బంధువులకు? ఉన్నటువంటి జెసిబి, ట్రాక్టర్లతో యదేచ్చగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు పక్కా సమాచారం. దీనికి ఐబి అధికారుల పూర్తి సహాయ సహకారులతోనే యదేచ్చగా గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్టు పక్క సమాచారం. ఇందులో భాగంగానే శనివారం రోజు మధ్యాహ్నం గూడూరు పోలీస్ అధికారులు, అయోధ్యాపురం, గాజుల గట్టు శివారుల మధ్యలో కొనసాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్న జెసిపి, ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసు అధికారులు, స్టేషన్ కు తరలించారు. పోలీసు అధికారులు స్వచ్ఛందంగా పట్టుకున్న, అనుమతులు పొందకుండా మట్టి తవ్వకాలు జరుపుతున్న జెసిపి, ట్రాక్టర్ లను చీజ్ చేస్తారా? రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు, పైరవీలతో వదిలివేస్తారా? వేచి చూడాల్సిందేనని అంటున్న గూడూరు మండల ప్రజలు. గూడూరు కొత్తగూడ గంగారం మండలాలలో అక్రమ మట్టి తవ్వకాలు జరపడేమే కాకుండా, బాధ్యతగల పౌరులు ఎవరన్నా ఫిర్యాదులు చేస్తే బెదిరింపులకు సైతం వెనకాడని, అవసరమనుకుంటే వారిని ఏమి చేయడానికి కూడా వెనకాడని అక్రమ మట్టి తవ్వకాల వ్యాపారులు. ఇదంతా ఈ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల అండదండలతోనే నిసిగ్గుగా చేస్తున్నారని, లేకుంటే అంత ధైర్యం వారికి ఎక్కడిదని ప్రజల వాదన?. అక్రమార్కుల గురించి అన్ని విషయాలు తెలిసినా అధికారులు, వారిపై ఇప్పటివరకు, ఎలాంటి చర్యలు తీసుకోవడానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నిస్తున్న ప్రజలు?. ఇప్పటికైనా చెరువులల్లో, కుంటలల్లో, ప్రభుత్వ భూములలల్లో యదేచ్చగా మట్టి తవ్వకాలు జరుపుతూ, అక్రమ వ్యాపారం చేస్తున్న అక్రమార్కులపై ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో సమీక్షించి, వారి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు.

# చిగురుమామిడికి చెందిన పోలు సతీష్ కు డాక్టరేట్

**- శాలువా కప్పి ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...**



**చిగురుమామిడి,జనవరి11(తెలంగాణ పత్రిక):**కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోలు నతీష్ కు పీహెచ్.డీ పట్టా లభించింది.డా.వి.బాపూజీ ఆధ్వర్యంలో డిటెక్షన్ ఆఫ్ డి డి ఓ ఎస్ అటాక్స్ ఇన్ క్లౌడ్ యూసింగ్ మెషిన్ లెర్నింగ్ అల్గారితం అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఆచార్య పోలు సతీష్ మణిపూర్ లోని బిర్ టికెందర్ జిత్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ప్రధానం చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా పోలు సతీష్ మాట్లాడుతూ పలు జాతీయ జర్నల్స్ లో పరిశోధన పత్రాలను సమర్పించానని సతీష్ చెప్పారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పట్టా సాధించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులు అంజలి, ఐశ్వర్య, సాన్విక, రిత్విక్ ( వారి పిల్లలు) తల్లి తండ్రి పోలు భూలక్ష్మీ%-%రాజమౌళి, అన్నా వదిన పోలు స్వప్న శ్రీనివాస్ లకు ఈ సందర్భంగా సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,హుస్నాబాద్ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్,ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, జేఏసీ సభ్యులు అనబోని రమేష్, కాశవేణి రవి,జనవేణి శ్రీనివాస్, బత్తుల రవీందర్,వంగల మల్లేషం,ఇనుగాల శ్రీనివాస రెడ్డి,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పోలుస్వప్న శ్రీనివాస్,బోనవేని జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ షాబుద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవిందర్ రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన

## బండారి వెంకన్న...,చిలువేరు సమ్మయ్య గౌడ్





**కేసముద్రం ప్రతినిధి, జనవరి 11( తెలంగాణ పత్రిక)**బేరువాడ గ్రామంలో శనివారం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఏ సి ఎస్ చైర్మన్ బండారి వెంకన్న మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గం వైపు నడవడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడా విజ్ఞానాన్ని తెలుసుకొని వారిలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి,యువతకు క్రీడా స్ఫూర్తిని అందచేయడం కొరకు, వారిలో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుటకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ షటిల్ డాన్స్ పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఏకలవ్య యూత్ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేరువాడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జూకంటి బాల కొమరయ్య,ఎర్రం శెట్టి అశోక్,ముదిగిరి చిన్న సాంబయ్య, రామకృష్ణ పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొండేటి కళాధర్,ఏకలవ్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మాజీ సర్పంచ్ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కేసముద్రం మండల కేంద్రంలోని తన స్వగృహానికి విచ్చేయగా., విషయం తెలిసిన వెంటనే గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కత్తి స్వామి, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా లు, వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, గూడూరు నుండి తొర్రూరు కి, బస్ సౌకర్యం కల్పించాలని విన్నవించగా, వేం నరేందర్ రెడ్డి తక్షణమే స్పందించి, సంబంధిత ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడి, గూడూరు నుండి తొర్రూరు, తొర్రూరు నుండి గూడూరు. వయా కేసముద్రం మీదుగా, రెండు బస్సు సర్వీసులు ఏర్పాటు చేసి, తక్షణమే రవాణా సౌకర్యాన్ని ప్రారంభించాలని ఆదేశించగా, వారు సానుకూలంగా స్పందించి ఈ నెల 20వ తేది వరకు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వేం నరేందర్ రెడ్డి కి, గూడూరు మండల తరపునధన్యవాదాలు తెలియజేశారు.వారితోపాటు గూడూరు మాజీ వార్డు సభ్యులు హెచ్చు. శివ, మండల సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సలీం, వాంకుడోత్ చందు, భూక్య లింగన్న, కారం లచ్చమయ్య, భగవాన్ బాసు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 11:-** శనివారం కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాథల్ని తెలిపిన వారిమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన నిజామాబాద్ బస్టాండ్..

**సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ...**





నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 11సంక్రాంతి సెలవులురావడంతో జిల్లాలోని బస్టాండ్ లు ప్రయాణికులుకిక్కిరిశాయి.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ లోశుక్రవారం నుంచి ప్రయాణికుల రద్దీ నెలకొంది.హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు,ప్రైవేట్ ఉద్యోగులు జిల్లా కేంద్రానికి చేరుకుంటుండగా,నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హాస్టళ్లు, రూముల్లో ఉంటూచదువుకుంటున్న విద్యార్థులు తమ సొంతూళ్లకు పయనమయ్యారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండడంతో గంటల తరబడి బస్టాండ్ లో నిరీక్షిస్తున్నారు. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకునిటీజీ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులనుఅందుబాటులోకి తెచ్చినా, ప్రయాణికుల సంఖ్యకుసరిపడా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.శుక్రవారం మధ్యాహ్నం నుంచి హైదరాబాద్ నుంచివస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. బస్సుల ఆలస్యం,ఎక్కువ సమయం పాటు నిలబడి ఉండాల్సినపరిస్థితులు, రద్దీ కారణంగా ఎక్కడికక్కడ సమస్యలుఎదురవుతున్నప్పటికీ, పండుగ ఆనందంలో ఈఇబ్బందులను పట్టించుకోవడం లేదని విద్యార్థులు తెలంగాణ పత్రికతో తెలిపారు.

# గాడిపెల్లి భిక్షపతి కి ఘన నివాళులు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 11(తెలంగాణ పత్రిక)**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామానికి చెందిన గాడిపెల్లి సతీష్ తండ్రి గాడిపెల్లి బిక్షపతి ఇటీవల మృతి చెందగా శనివారం దశదిన కర్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకల సుదన్, మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు సందెల రాజు, మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజరపు భిక్షపతి మరియు పలువురు గ్రామస్తులు భిక్షపతి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి అతని ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# సూర్యాపేట ఆశీర్వద సువార్త స్వస్థత సభలు రద్దు చేయడం జరిగిందని తెలియగానే వచ్చి నన్ను బలపరచిన దైవజనులందరికి కృతజ్ఞతలు

## బేతెస్థ మినిస్ట్రీస్ %డ% సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుబిషప్ దుర్గం ప్రభాకర్



**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 11** సూర్యాపేట జిల్లా కేంద్రంలో బేతెస్థ మినిస్ట్రీస్ మరియు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ను తన నివాసంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, గౌరవ సలహాదారులు, చార్లెట్ హెూం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ల ఆధ్వర్యంలో పలువురు పాస్టర్స్ జిల్లా వ్యాప్తంగా వచ్చి బిషప్ దుర్గం ప్రభాకర్ ను పరామర్శించి ప్రార్ధించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నేల జనవరి తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో మూడు రోజులు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో జరిగే ఆశీర్వద, సువార్త, స్వస్థత సభలకు పోలీస్ వారు సంక్రాతి పండుగ ను చూపుతూ ఒక్కరోజు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం చాలా బాధాకరం అనీ అన్నారు,ఇలాంటి సంఘటనలు గత 40-50 సంవత్సరాలలో ఎప్పుడు జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాకు ఫోన్ చేసి దైర్యం చెప్పిన బిషప్స్, పాస్టర్స్,మరియు క్రైస్తవులందరు ప్రత్యక్షముగా, పరోక్షంగా ఫోన్ ద్వారా దైర్యం చెప్పిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,దేవుని చిత్తం అయితే మళ్ళీ గొప్పగా దేవున్ని మహిమ పరచటానికి మీటింగ్స్ ఏర్పాటు చేసుకుందాం అనీ ప్రార్ధన చేయవలసినదిగా రిక్వెస్ట్ చేశారు. ఈ కార్యక్రమం లో చివ్వేంల మండల అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ ధరవాత్ నాగు శాంసంగ్ నాయక్,పాస్టర్ అపోలో, కేతేపల్లి మండలం అధ్యక్షులు రెవ. బల్లెం జీవ ప్రకాష్ తదితరులు పాల్గొన్నార

# రాష్ట ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులుగా రాజా నరేందర్ గౌడ్..

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 11**సుదీర్ఘ కాలంగా పార్టీ తరపున కష్టపడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులుగా నియమించారు. ఈ మేరకు ఈ నెల 10 రాష్ట్ర రవాణ శాఖ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజా నరేందర్ గౌడ్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ధన్యవాదాలు తెలిపారు.



# నిర్మల్ పట్టణంలో ట్రాఫిక్ నియత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలి.







**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 11:-** జిల్లా కేంద్రంలో ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఈ రోజు స్వయంగా రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఎస్పీ నిర్మల్ మరియు పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ల తో కలిసి పట్టణంలో ఎక్కువగా రద్దీగా ఉన్న కూడళ్ళ వద్ద కలియ తిరిగి వ్యాపారులతో మాట్లాడి సిబ్బంది కి తగు సూచనలు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యను అధిక మించటానికి తగు చర్యలు చేపడతామని అన్నారు. బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, మయూరి హెూటల్ పక్కన మార్కెట్ ఏరియా లో గల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు కి ఇరువైపులా ఉండే తోపుడు బండ్లు మరియు చిరు వ్యాపారులు రోడ్ల పైకి రావటం వల్ల ట్రాఫిక్ పెరుగుతుంది, దాని వల్ల ప్రజలకి ఇబ్బంది కలుగుతుంది. చిరు వ్యాపారులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ఒక నెల వ్యవధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేస్తా మన్నారు. రోడ్లకు పక్కన గల తోపుడుబండ్లు రోడ్ల మీదకు రాకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బస్టాండ్ వద్ద ఆటోలు ఆపకుండా చూడాలన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లకు ఎదురుగా ఉన్న దుకాణాలను తొలగించేందుకు యజమానులతో మాట్లాడి తగు తక్షణ చర్యలు చేపట్టాలని ఏ.ఎస్పీ కి సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాలను గుర్తించి నియత్రణ మార్గాలు అన్వేషించాలని సూచించారు. బస్టాండ్ వద్ద ఓ మహిళ ఆటో డ్రైవర్ కంటపడింది ఆమెను ఎస్పి ఆప్యాయంగా పలకరించి, ట్రాఫిక్ ఇబ్బందుల గూర్చి కనుక్కున్నారు. ఎస్పీ వెంట ఏఎస్పి రాజేష్ మీనా, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

# ఇందిరమ్మ రాజ్య మంటేనే అణచివేత,

## అవినీతి రోత, అబద్దాల మోత



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 11**-కాంగ్రెస్ అంటేనే హింసాద్వంస రచన-కాంగ్రెస్ పాలనంటేనే కాల్చివేతలు, కూల్చివేతలు, పేల్చివేతలు-ఇది ప్రజాపాలన కాదు రాక్షస పాలన-ఎక్కడ చూసినా కాంగ్రెస్ కాండకావరవే-దాడులు, అక్రమ అరెస్టులు, లాఠీ దెబ్బలు-సీఎంగా రేవంత్ రెడ్డి పాదం తెలంగాణకు ప్రమాదంగా మారింది-యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై జరిగిన దాడి కాంగ్రెస్ దురంహకారానికి పరాకాష్ట-కేసీఆర్ హయాంలో పాడిపంటలు పండితే-రేవంత్ రెడ్డి వచ్చాక అగ్నిమంటలు మండుతున్నాయి-నిన్న లగచర్ల నుంచి దిలావర్ పూర్ ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి వరకూ కాంగ్రెస్ వికృత రూపమే కనిపిస్తోంది-సీఎంగా రేవంత్ పాలనలో విఫలం-అవినీతి, ఆరాచకాల్లో సఫలయిరాష్ట్రంలో శాంతి భద్రతలు సర్వనాశనం -పాలనపై పట్టులేని రేవంత్, శాంతిభద్రతలు గల్లంతు-కాంగ్రెస్ అరాచకాలను ఇక సహించేదిలేదు-కాంగ్రెస్ తీరు మారకపోతే మా గులాబీ సైన్యం తిరగబడుతుంది-తస్మాత్ జాగ్రత్తఆశన్నగారి జీవన్ రెడ్డిఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు.



# లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించిన నర్సారెడ్డి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 11, (తెలంగాణ పత్రిక):** దేశవ్యాప్తంగా పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ రెండవ ప్రధానమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంముకుంట నర్సారెడ్డి ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారిలో ప్రతిష్టించిన లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని శనివారం నర్సారెడ్డి ఆవిష్కరించారు. లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించి నర్సారెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆలోచించి జై జవాన్ జై కిసాన్ అనే నినాదం ఇచ్చిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరసింహారెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు నక్క రాములు గౌడ్, నక్క రేగొండ గౌడ్, సురేష్, జానీ, బాబా, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# లిటిల్ ఫ్లవర్ పాఠశాల లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



మందమర్రి టౌన్ జనవరి 11 (తెలంగాణ పత్రిక)మందమర్రి లిటిల్ ఫ్లవర్ పాఠశాల మైదానంలో శ్రీ వచ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయ వంతంగా జరిగినవిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ ఎస్ఐ న్యాయనిర్ణేతలుగా సీఐ సతిమణి రజని ఎస్ఐ సతిమణి హారిక ప్రియ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయిని కె యశోదలక్ష్మి వ్యవహరించారు.ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులకు రాజయోగి షాపింగ్ మాల్ యజమాని రాజు పట్టు,ఫ్యాన్సి,కోటా చీరలు, కన్సోలేషన్ 5 బహుమతులు స్థానిక పెట్రోల్ పంప్ యజమాని కె రమేష్ పార్టిసిపేట్ గిఫ్ట్ లను జి మార్ట్ సూపర్ స్టోర్ యజమాని గంప ఆంజనేయులు%డ% బ్రదర్స్ గార్లు అందించారుచక్కటి వేదికను అందించడమే సంక్రాంతి సంబరాలతో (గొబ్బెమ్మలు,పులగం పాయసం, భోగిమంటలు,పతంగలు, బెలూన్లు,చక్కటి ముగ్గులు) అందరినీ ఆహ్లాదపరిచారు. చక్కటి భరతనాట్యంతో లహరిప్రియ అలరించింది. శ్రీవచ సేవా సంస్థ అధ్యక్షులు ఉప్పలంచి చంద్రకాంత్ దాసరి శ్రీకాంత్,మాచర్ల వెంకటస్వామి. స్థానిక కాంగ్రెస్ నాయకులు రాచర్ల గణేష్ మాయ రమేష్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సఖి సెంటర్ ఆధ్వర్యంలో శ్రీనగర్ లో ముగ్గుల పోటీలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 11:-** నిర్మల్ పట్టణం శ్రీనగర్ కాలనీలో సఖి కేంద్రం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించారు. కాలనీలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందమైన రంగవల్లులను వేశారు. ఈ పోటీల్లో చిన్నారులు సైతం పాల్గొన్నారు. వారు వేసిన రంగవల్లులు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబించడంతోపాటు సామాజిక అంశాలపై చైతన్యం కలిగించేలా ముగ్గులు అలరించాయి. అనంతరం శ్రీనగర్ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ శ్వేతా రాణి, పారమెడికల్ అసిస్టెంట్ జె.సవిత. శ్రీనగర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.







# రెండవ శనివారం రోజున ఓ ప్రైవేట్ పాఠశాలలో చిన్నారికి అగ్నిప్రమాదం..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 11**నిజామాబాద్ నగరంలో వర్ని రోడ్ ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఓ స్కూల్లో రెండవ తరగతి చదువుతున్న చిన్నారి కోమలి తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చేరింది దీనిపై తల్లిదండ్రులను వివరణ కోరగా శనివారం రోజు భోగి వేడుకలు నిర్వహించారని మంటలో ఓ టీచర్ పెట్రోల్ పోయడంతో అదే బాటిల్ ను పాపపై విసరడంతో కాళ్లు చేతులు కాలిపోయాయని తండ్రి జనార్ధన్ తెలిపారు. ఈ విషయం ఇలా ఉండగా స్కూల్ యాజమాన్యం ని వివరణ కోరగా ఆయన ఆ సమయంలో స్కూల్లో లేదని తెలిపారు, రెండవ శనివారం ప్రతి పాఠశాలకు సెలవులు ఉండగా ఈ స్కూల్ కి మాత్రం సెలవులు ఎందుకు పాటించలేదు , అనే ప్రశ్న అందరి నోట వినిపిస్తుంది ఇది ఇలా ఉంటే స్కూల్ యజమాన్యం స్కూల్లో లేకపోవడం గమనార్హం స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ అది అనుకోకుండా ప్రమాదవశాత్తుగా జరిగింది కాబట్టి మా స్కూల్ స్టాఫ్ పాపను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు, ఆ తర్వాత తండ్రి కి సమాచారం ఇవ్వడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పాప చికిత్స పొందుతుంది, పాపకు ఎంత ఖర్చైనా స్కూలే భరిస్తుందని స్కూల్ యాజమాన్యం తెలిపారు సంఘటన స్థలానికి ఎంఈఓ సాయి రెడ్డి వచ్చారు ఎలా జరిగింది అనే కోణంలో దర్యాప్తు చేస్తామని తెలిపారు విద్యార్థినికి ఎలాంటి అపాయం జరగకుండా చూసుకుంటామని స్కూల్ యాజమాన్యం తెలిపారు.

# మక్కాకు వెళ్ళే భక్తులకు ఘన సన్మానం

## సామాజిక కార్యకర్త హకీమ్ ఆధ్వర్యంలో....



**పోతంగల్ తెలంగాణా పత్రిక జనవరి 11.**పొతంగల్ మండలంలోని జల్లా పల్లి గ్రామంలో మక్క దైవ దర్శనానికి వెళ్లే భక్తులకు సామాజిక కార్యకర్త ఏం.ఎ. హకీమ్ ఘనంగా సన్మానించారు. వారికి ఆయన వంతుగా 12 లక్షల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా సొంత గ్రామంలోని మక్కా దైవ దర్శనానికి వెళ్తున్న భక్తులకు సన్మానించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. మీడియా పత్రిక తనకు ప్రాణం లాంటిదిదని పేర్కొన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు మీడియా పత్రికను మరువబోవునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా మీడియా పత్రికను గుర్తు చేయడం హర్షదాయకమని అన్నారు. మీడియా పత్రిక అంటే తనకు గౌరవం అని అన్నారు. పత్రిక మీడియా లేకుంటే అన్ని అంధకారమే అని ఈ సన్మాన సభలో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కొాప్షన్ మెంబర్ ఇస్మాయిల్ సీనియర్ నాయకులు శేరు మైనార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీల్లో మండలానికి తృతీయ బహుమతి

## - మంత్రి పొన్నం సతీమణి మంజుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం..



**చిగురుమామిడి,జనవరి11(తెలంగాణ పత్రిక):**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ లో 7మండలాల నుండి వచ్చిన మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు మన సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు.ఈ పోటీలో చిగురుమామిడి మండలం నుంచి కొండాపూర్ గ్రామానికి చెందిన బొమ్మగాని రమ్యకు తృతీయ బహుమతి అందుకున్నారు.ఈ బహుమతిని పొన్నం మంజుల, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి,కరీంనగర్ ఆర్డీవో మహేశ్వరి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపియం మట్టెల సంపత్,మండల అధ్యక్షురాలు కోల హరిణి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాయన్ పల్లి లో ఘనంగా వడ్డే ఓపన్న జయంతి వేడుకలు

**తెలంగాణ పత్రిక**నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలను శ్రీ ఒడ్డెర సంఘం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఆయన భారతదేశానికి చేసిన సేవలను గుర్తుతెచ్చుకున్నారు వడ్డెర ఓబన్న స్వతంత్రంలో కీలక పాత్ర వహించాడు. దేశం కోసం ప్రాణాలను అర్పించాడు. అంటూ వడ్డెర కులస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వడ్డెర సంఘ యూత్ పాల్గొన్నారు కుల పెద్దలు యువకులు పాల్గొని వడ్డెర ఓబన్న జయంతిని విజయవంతం చేశారు.



# కరంట్ మోటార్ల చోరీ

చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 11కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చొప్పదండి గ్రామ శివారులో చొప్పదండి నుండి ఆర్నకొండ వరకు ఎస్ ఆర్ ఎస్ పి మెయిన్ కెనాల్ వెంట కరెంట్ మోటార్లు పెట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్న అయిదుగురు రైతుల కరెంట్ మోటర్లను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించి 65,000/-రూపాయల విలువ గల కరెంట్ మోటర్లను దొంగలించుకుపోయారని తేదీ:11-01-2025 నాడు రైతు బండారి శ్రీనివాస్ పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తేలిపారు.

# యస్.సి.వర్గీకరణలో జనాభా దమాషా ప్రకారం మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్

## జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు జోగారావు..

తెలంగాణ పత్రిక జనవరి 11 కొత్తగూడెం ఆర్సియస్.సి.వర్గీకరణలో 57 కులాలకు వారి జనాభా దమాషా ప్రకారం వర్గీకరణలో, ఏ ఒక్క కులం మాకు అన్యాయం జరిగిందని,భవిష్యత్ లో వేరొక వర్గాన్ని నిందించకుండా వర్గీకరణ చేయాలి.సామాజిక న్యాయం కోసం మా మాల సోదరులు,వర్గీకరణ న్యాయ పంపిణిలో ఇప్పటికైనా ముందుకు రావాలని,రాజ్యాధికార పోరుబాటలో భాగస్వామ్యం కావాలని సూచన.యస్.సి.వర్గీకరణను చేస్తాను అన్న ముఖ్యమంత్రి కి అన్ని మాదిగ,మిగతా 56 కులాల సంఘాలు సంఘీభావం తెలుపవలిసిన అవసరం ఉన్నది.ఫిబ్రవరి 1న యుస్మానియా యూనివర్సిటీ లో డా.పిడమర్తి.రవి నాయకత్వంలో జరుగు "విద్యార్థి యువ గర్జన" సభను జయప్రదం చేయండి. మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ :: మోదుగు జోగారావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ యస్.సి.వర్గీకరణలో,మాదిగలకు జనాభా దమాషా ప్రకారం 12% రిజర్వేషన్ లక్ష్యంగా,మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు,రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి, నాయకత్వంలో ఫిబ్రవరి 1న యుస్మానియా యూనివర్సిటీ లో జరుగు "విద్యార్థి యువ గర్జన, జయప్రదం చేయాలనిమాదిగ జే.ఏ.సి.నాయకులను కోరినారు.మాదిగలతో పాటు,యస్.సి.లోని 56 ఉప కులాలకు వారి జనాభా దమాషా ప్రకారం వర్గీకరణ జరగాలని,ఈ న్యాయపరమైన వర్గీకరణకు మాల సోదరులులి,అందరికి సమన్యాయం చేయటంలో ముందుండాలని కోరినారు.యస్.సి.వర్గీకరణ అన్ని అవంతరాలు ఎదురైనా సుప్రీం కోర్టు తీర్పు ను అమలు చేస్తామని,యస్.సి.వర్గీకరణను, చేయటానికి ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి గౌ.శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, అన్ని మాదిగ మరియు 56 యస్.సి.ఉప కులాలు అండగా ఉండి 30 సంవత్సరాల వర్గీకరణ కలను సార్ధకం చేసుకోవాలని ఈ



సందర్భంగా తెలిపినారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి.లెక్చరర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాశీమల్ల రమేష్,యువజన జే.ఏ.సి.నాయకులు వోహన్,విద్యార్థి జే.ఏ.సి.నాయకులు చిన్ని,వెంకటేష్,తదితరులు పాలుగోన్నారు.

# మోదుగు.దేవిపేరాయి గూడెం గ్రామం



గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు గాని ఎటువంటి ఇందిరమ్మ ఇల్లు గాని వచ్చిన సందర్భం లేదు నా భర్త అయినా( మోదుగ రామస్వామి లేటు) మరణించి సుమారు 30 సంవత్సరాలు అయింది నాకు సంతానం ముగ్గురు కుమార్తెలు ఇందరమ్మ రాజ్యంలో ఇందరమ్మ కాలనీ వస్తుందని ఎంతో సంతోషించాను నేటికీ నా పేరు రాకపోవడం దురదృష్టకరం పేరాయి గూడెం గ్రామంలో కోట్ల రూపాయలు భూమి కలిగిన వారికి భవంతులు కలిగిన వారికి ప్రభుత్వ కాలనీ ఇల్లు రావడం ఏమిటో విడ్డూరంగా ఉంది దీనికి స్పెషల్ అధికారి అయిన తాసిల్దార్ గారు మా సమస్యలను పరిష్కరించాలని ఎన్నో మార్లు తిరిగి అలసిపోయి ఉన్నాను ఇప్పటికైనా కాలనీ ఇల్లు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని ఎదురుచూస్తున్నాను

# వడ్డెర వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

## - తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11.**కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ, బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఓబన్న జయంతినీ ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు జిల్లా నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు, రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నానీ, అనంతరం వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు వడ్డెర వృత్తిదారుల సంఘం జెండా ఆవిష్కరించరు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకట్ గౌడ్ హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల ఫెడరేషన్ కు 5000 కోట్లు కేటాయించి కుటుంబాలను అభివృద్ధి చేయాలని, భూమిలేని నిరుపేదలకు ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని, ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, జిల్లాలో ఉన్న క్వారీలను వడ్డెర వృత్తి దారులకు కేటాయించాలని, పెన్షన్ ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు అందరికీ పెన్షన్ ఇవ్వాలని వడ్డెర సొసైటీలో ఉన్న ఒక్కొక్కరికి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు లోన్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు పనుల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎలాంటి ఈఎండి లేకుండా ఐదు కోట్ల వరకు పనులు ఇవ్వాలని, సంఘాల రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈడగొట్టి సాయిలు. చేతి వృత్తి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకట్ గౌడ్, ( సిఐటియు ) జిల్లా నాయకులు రాజనర్సు, సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు, జిల్లా కార్యదర్శి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కొమరయ్య, ఉప్పు రమేష్, పరుశురాం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాలయాపన వద్దు వర్గీకరణ ముద్దు

## - అంబేద్కర్ అభయ హస్తం పథకం వెంటనే అమలు చెయ్యాలి.
## - ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ



**సిద్దిపేట, జనవరి11(తెలంగాణ పత్రిక):**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చలో హైదరాబాద్ మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేయాలని శనివారం ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మాదిగల మహాగర్జన కరపత్రాలు ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 12 లక్షల రూపాయల అభయ హస్తం పథకం వెంటనే అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరున ఇస్తున్న ఇళ్లను ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని డప్పు, చెప్పు వృత్తిదారులకు 4000 రూపాయలు పెన్షన్ ప్రకటించాలి.అసైన్డ్ భూముల ను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలన్నారు.మాదిగ చర్మకారుల లీడ్ క్యాప్ భూములను పరిరక్షించి నిధులు మంజూరు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్దిని రాజమల్లయ్య మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి, బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ, జిల్లాష ఉపాధ్యక్షుడు జంగపల్లి సాయిలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా ప్రశాంత్ మాదిగ, జిల్లా కమిటీ సభ్యులు దండు రాజు, ముత్యాల దానియేలు, గజపాక ఎల్లన్న, రమేష్ , అశోక్ మాదిగ, సుక్క మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కె గ్రూప్ ఆఫ్ కళాశాలల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11.**ఆర్ కె గ్రూప్ ఆఫ్ కళాశాలల ఆధ్వర్యంలో (ఆర్కే, ఎస్ ఆర్ కె,వి ఆర్ కె కళాశాలల్లో) సంక్రాంతి సందర్భంగా రంగవల్లి (ముగ్గుల) పోటీలు నిర్వహించగా సుమారు వంద మంది విద్యార్థులు ముగ్గులు వేసారు. వీరిలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజ్ లను కళాశాలల వారీగా ఆర్కే గ్రూప్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి ప్రతిభను ఉపయోగించి వేసిన ఈ ముగ్గులు విభిన్న అంశాలను ప్రతిబింబించే లా ఉన్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలలో పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సైదయ్య , దత్తాత్రి, నవీన్, శంకర్ ,నరేష్, గోవర్ధన్ రెడ్డి , గంగాధర్,తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్, ఏ వో, మహిళా అధ్యాపకులు విజయలక్ష్మి, శ్రీవాణి ,మమత తదితరులు పాల్గొన్నారు.





# ముగింపు సభలకు హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రులు





**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11.**నాగార్జునసాగర్ లో స్వీయ సాధికారిత,రాజకీయ శిక్షణ తరగతులో 7 రోజులపాటు ఘనంగా నిర్వహించుకుని , ఈరోజు శనివారం ముగింపు కార్యక్రమనికి ముఖ్య అతిథిలు గా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రిలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి లు హాజరయ్యారు. జాతీయ ఆదివాసి శిక్షణ తరగతులు నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ జాతీయ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, తెలంగాణ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ తేజావత్ భేల్లయ్య నాయక్ ల సమక్షంలో ఈ కార్యక్రమం ఏడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించరు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతుల వల్ల అనేక అంశాలును నేర్చుకోవడం జరిగిందని , దీనివలన రేపు అట్టడుగు స్థాయి వర్గాలకు కూడా రాజ్యాంగం చేరే విధంగా, సమానత్వం కల్పించాలని చెప్పేసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పైన మరింత పోరాటం పటిమను అలవర్చుకొని వారి సమస్యల పైన పరిష్కారం అయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పేసి వారు పేర్కొన్నారు. రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ ప్రకారంగా గిరిజనుల కు సరైన పద్ధతిలో ప్రతిఫలాలు అందడం లేదని దాని అమలు చేసే దిశగా ప్రతి ఒక్కరూ సంకల్పంతో ఉండాలని వారు సూచించినారు. ఈ కార్యక్రమంలో గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్, కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నునావత్ గణేష్ నాయక్, నాయక్ పోడు రాష్ట్ర అధ్యక్షులు గంజి రాజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సదర్ నాయక్, సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హైదరాబాద్, మైత్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట, జనవరి11(తెలంగాణ పత్రిక):**తొగుట మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో సింగరాల మల్లన్న దేవాలయం వద్ద 23 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఐమాక్స్ లైట్స్, వీధి దీపాలను శనివారం దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకున్న భక్తులకు కోరికలు తీరుస్తూ కొంగు బంగారమైన సిగరాల మల్లన్న ఆలయానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతానరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆక్కం స్వామి, మాజీ సర్పంచ్ చిలివేరి రాంరెడ్డి, మల్లారెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, పంది రాజు, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కొంగరి రవి, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్ ,షఫీ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ కు ఘనంగా సన్మానం

**తెలంగాణ పత్రిక జనవరి 11 కొత్తగూడెం** ఆర్ సి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన చీకటి కార్తీక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కార్తీకుని మనస్ఫూర్తిగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పెద్దలు తను పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక చేయడం శుభపరిణామం అని అన్నారు. యువతరంలో కొత్త మార్పులు తీసుకొచ్చే విధంగా అందరిని కలుపుగోలుగా ముందుకు సాగాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎస్సీ కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుపోవాలని బొమ్మెర ఈ సందర్భంగా వినతి



పత్రం ఇచ్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కండె రాములు,సలిగంటి కొమరయ్య, ఎనగంటి శ్రీనివాస్,గుర్రం అజయ్, కండె చిరంజీవి, మెంతెన మోహన్ రావు,వెంకటేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# గుంజ వెంకటరమణ మృతి పట్ల, చింతిస్తూ

## పార్థివ దేహం పై పూలమాలలు ఘనంగా నివాళులర్పించిన హుజూర్ నగర్ కాంగ్రెస్ నాయకులు



**సూర్యాపేట జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 11**గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గుంజ వెంకటరమణ మృతి పట్ల, చింతిస్తూ వారి యొక్క పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు హుజూర్నగర్ పట్టణంలోని ఎస్డబ్ల్యుసి గోదాం హమాలీ యూనియన్ ఉపాధ్యక్షులు గుంజా వెంకన్న ,తల్లి స్వర్గీయ గుంజ వెంకటరమణకి, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించినట్లు తెలిపారు. ఐఎన్టియుసి,రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, చింతకాయల రాము, చిట్యాల అమర్నాథరెడ్డి, ఎడ్ల విజయ్, మేళ్లచెరువు మొక్కంటి, కందుల వెంకన్న, గుంజే వెంకన్న తదితరులు శ్రద్ధాంజలి ఘటించినవారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

## - మంటల్లో దగ్ధమైన 8 తులాల బంగారం, 25 తులాల వెండి.., రూ.3,80,000 నగదు.
## - బోర్ల విలపిస్తున్న బాధితులు ప్రభుత్వం ఆదుకోలంటూ వేడుకోలు



**తొగుట, జనవరి11(తెలంగాణ పత్రిక):**తొగుట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన నూనె మహేష్ ఇల్లు ప్రమాదవశాత్తు శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదానికి గురైంది. ఇంట్లో ఉన్న దేవునికి దీపాలు ముట్టించడంతో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగినట్టు బాధిత కుటుంబికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇల్లు దగ్ధమైంది. స్థానిక ప్రజలు మంటలు చల్లార్చే ప్రయత్నం చేయగా మంటలు ఆర్ప లేకపోయారు. వెంటనే గజ్వేల్ నుండి హుటా హుటినా ఫైర్ ఇంజన్ తో ఫైర్ ఇంజన్ సిబ్బందితో ఏఎల్ఎఫ్ శ్రీనివాసు లు, ఫైర్ మాన్ శివకుమార్, హెూంగార్డు స్వామి, డ్రైవర్ సతీష్ లు కలిసి పూర్తి మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో నిత్యవసర సరుకులు, వస్తువులు, బట్టలు, డబ్బాలో దాచుకున్న 8 తులాల బంగారం, 25 తులాల వెండి గొలుసులు, రూపాయలు 380000/- పూర్తిగా కాలిపోయాయయని బాధితులు తెలిపారు. బాధిత కుటుంబీకులు బోరున విలపిస్తూ ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించిన

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు.

**తెలంగాణ పత్రిక జనవరి 11 కొత్తగూడెం** ఆర్ సి భద్రాద్రి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గొల్లగూడెం లో వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళులర్పించడం జరిగింది,ఈ సందర్భంగా పల్లపు వెంకటేశ్వర్లు మాట్లాడు తూ, ఈరోజు కూడా వెనకబడిన వర్గాలను పాలాలు అందే విధంగా కొత్త సొసైటీను ఏర్పాటు చేయాలని 'కొత్త మైనింగ్ ను ఏర్పాటు చేయాలని,కొత్త సొసైటీలకు ఎన్నికలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని, బీసీ వెల్ఫేర్ నందు సొసైటీలకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని, వారు డిమాండ్ చేశారు, లేని పక్షంలో రాబోయే రోజుల్లో వడ్డెరలు ఉద్యమానికి శ్రీకారం చుడతారని,డిమాండ్ చేసినారు ఈ యొక్క కార్యక్రమంలో, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, మరియు భోజనం కనకరాజు, తాపల్ల,దుర్గ రావు,కొంచెం కుమారస్వామి,రాయల్ చంద్రరావు, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు



# ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాలకతీతంగా కలిసి పని చేయాలి

- కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్
- సిరిసిల్ల జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరుకు కృషి
- కబ్జాకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి
- ప్రసాద్ పథకం కింద వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు
- దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి



సిరిసిల్ల , జనవరి11,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాల కతీతంగా నాయకులంతా కలిసి పని చేయాలని కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ మాట్లాడుతూ, దివ్యాంగులు మనోధైర్యం తో నిత్య జీవితం కొనసాగిస్తారని, దివ్యాంగులకు అండగా ఉండటం మనందరి బాధ్యతని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 69 లక్షల 54 వేలు విలువ చేసే 674 పరికరాలను 322 దివ్యాంగులకు అలింకో సంస్థ ద్వారా నేడు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గతంలో వేములవాడ కేంద్రంగా 2 కోట్ల 50 లక్షల విలువ చేసే పరికరాలను 1930 మంది దివ్యాంగ సోదరి సోదరీమణులకు అందించామని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రాజకీయాల కతీతంగా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నాయకులంతా కలిసికట్టుగా పని చేస్తున్నామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఎన్నికల తర్వాత అందరం ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలని అన్నారు. కబ్జా చేసిన పేద ప్రజల భూములను అధికారులు వెంటనే మణస్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కలెక్టర్ కు సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో నవోదయ పాఠశాల మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కలిసి ప్రతిపాదనలు పంపామని అన్నారు. ప్రసాద్ స్కీం కింద వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం నమూనాలు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే ఎదురు మంజూరయ్యే అవకాశం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.కార్పొరేటర్ స్థాయి నుంచి తాను నేడు కేంద్ర మంత్రి స్థాయి గా ఎదిగానని, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి పరిధిలో అభివృద్ధికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటానని అన్నారు. ధరణి ద్వారా జరిగిన అవక తవకలను సరి చేయాలని కేంద్ర మంత్రి కోరారు.జిల్లాలో దివ్యాంగులకు ఉపాధి కల్పన కోసం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం, ప్రతి ఒక్కరికి 18 వేల వరకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని కేంద్ర మంత్రి ప్రశంసించారు. రాబోయే రోజులలో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు కరీంనగర్ జిల్లాలో గొప్ప స్థాయికి ఎదగడం తన వ్యక్తిగతంగా చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 9 వేలకు పైగా దివ్యాంగులకు ఫించన్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక చొరువతో దివ్యాంగులకు ప్రభుత్వ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన వాహనాల పెట్రోల్ ఇక్కడ నుంచే తీసుకునే విధంగా, దీని ద్వారా దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆదాయం లభించే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. నేడు జిల్లాలో 322 మంది దివ్యాంగులకు 674 ఉపకరణాలు పంపిణీ చేస్తున్నామని, భవిష్యత్తులో మరోసారి క్యాంప్ నిర్వహించే పెండింగ్ ఎవరైనా దివ్యాంగులు ఉంటే వారికి పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామని, అదేవిధంగా కొంతమంది దివ్యాంగులకు ప్రత్యేకంగా జైపూర్ నుంచి కాలు తయారుచేసి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. 2024-25 సంవత్సరంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 75 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని, ఆలయ అభివృద్ధిలో కేంద్రమంత్రి సహకారం అందించాలని, వేములవాడలో రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేశామని , అన్నదాన సత్రానికి 35 కోట్లు మంజూరు చేశామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాద్ పథకం కింద నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామికవేత్తలతో చర్చించి వేములవాడ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను సీ.ఎస్.ఆర్ కింద అభివృద్ధి చేయాలని అన్నారు. పిల్లలకు ఐఐటి, నీట్ శిక్షణ ఇట్టి ఇచ్చేందుకు సహకారం అందజేయాలని, సిరిసిల్ల జిల్లాలో నవోదయ పాఠశాల మంజూరుకు కృషి చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, అలింకో ద్వారా ఆగస్టు 4 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు క్యాంపు నిర్వహించి 675 మంది దివ్యాంగులను ఎంపిక చేసి 65 లక్షల పైగా విలువగల ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. మాన కొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉండి కలెక్టర్ ఆధ్వర్యంలో , ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిళ్ళు వంటి ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అంగవైకల్యంతో పుట్టిన ప్రజల అభ్యున్నతికి మనమంతా పనిచేయాలని అన్నారు.దివ్యాంగుల తో నడిపే పెట్రోల్ బంక్ నేడు చాలా బాగా జరుగుతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మాదిరిగానే కరీంనగర్ జిల్లాలో కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే అన్నారు.దివ్యాంగులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కేంద్ర మంత్రివర్యులను, ప్రభుత్వ విప్ లను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వికలాంగుల సంక్షేమం అధ్యక్షులు రాము, సిరిసిల్ల మున్సిపల్ చైపర్సన్ కళా చక్రపాణి , వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు. తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11. శనివారం కామారెడ్డి పట్టణంలోని పి.ఆర్.టి.యు. తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,ఈ కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీ రాజం, రాష్ట్ర నాయకులు ప్రభాకర్, గిరి, సురేందర్,వెంకట్,ఎల్లాగౌడ్, సభావత్ కృష్ణ,బాలచంద్ర, సునీల్, శుభ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జనవరి 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అదనపు రెవెన్యూ కలెక్టర్ లత మున్సిపల్ చైర్ పర్సన్ వడ్డెరసంఘ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య వడ్డెరసంఘ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నేను హర్షం వ్యక్తం చేస్తున్నాను స్వాతంత్ర సమరయోధులలో ఎవరి పాత్ర ఏంటి అనేది సమాజంలో తెలియజేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది వడ్డే ఓబన్న జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడంతోని స్వాతంత్రం ఉద్యమంలో వారి పాత్ర వారి పోరాటం అనేది సభ్య సమాజానికి మనం తెలియపరిచినట్టు అవుతుంది అని అన్నారు భవన నిర్మాణ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది ఒడ్డెర సమాజం వారి కులవృత్తి పరంగా శ్రమపై ఆధారపడుతుండు వడ్డెర జాతి కులస్తులకు భవన నిర్మాణ కార్యక్రమంలో వారిది ప్రధాన పాత్ర వారికి మైనింగ్లో కానీ ప్రభుత్వపరంగా ప్రత్యేక పర్సంటేజ్ కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారుఉయ్యాలవాడ నర్సింహా సైన్య అధ్యక్షునిగా బ్రిటిష్ వారితో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని అన్నారువడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలలో కుల సంఘ సభ్యులతో పాటు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు

పాలకుర్తి జనవరి11(తెలంగాణ పత్రిక ): పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హైదరాబాద్ లోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి.అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు.



## వైభవంగా రాఘువపేట్ పేట లో గోధాదేవి రంగనాథుల కళ్యాణం..

మల్లాపూర్: జనవరి 11 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ మండపంలో శ్రీ గోదాదేవి రంగానాథుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. దీనిలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పుష్పాలతో పూజలు చేశారు.ఆలయ అర్చకులు వేద మంత్రాల మధ్యలో స్వామివారి అర్చనలుచేశారు..కార్యక్రమములో గ్రామ ప్రజలు, యువకులు,మహిళలు, పాల్గొన్నారు...



## లాల్ బహుదూర్ శాస్త్రి నిష్కళంక నేత...

**- అంబేద్కర్ యువజన సంఘం-వెంకన్న**



(తెలంగాణ పత్రిక )ఇనుగుర్తి జనవరి 11: స్వర్గీయ భారత ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి నిస్వార్థ, నిష్కకళంక నేతని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న అన్నారు.మండల కేంద్రం లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎల్.బి.శాస్త్రి వర్ధంతి నిర్వహించారు.సంఘం అధ్యక్షులు వెంకన్న తో పాటు పలువురు స్థానిక జిపి ఆవరణం లోని శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జై జవాన్ జై కిసాన్ నినాదం తీసుకువచ్చి మిలిటరీని,కర్షకులను గౌరవించారన్నారు.కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నాగెల్లి సుధీర్,బేతమల్ల మనోజ్, కార్యవర్గ సభ్యులు బేతమల చంద్రయ్య, గండునాగయ్య గౌడ్,పప్పులవెంకన్న(టీచర్)మోటమారి యాకసాయిలు,పరుపాటి దేవేందర్,గండు రమేష్,నాగెల్లి సైదులు,పసునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ సార్..మీకు పాలాభిషేకం..

**- గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్.**



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 11: ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే నెల నెల 5వ,తేదీ లోపు జిపి కారోబార్లకు,సిబ్బందికి అకౌంట్లో వేతనాలు వేస్తామని సీఎం ప్రకటించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రి సీతక్క ఎమ్మెల్యే మురళి నాయక్ సంయుక్త చిత్రపటానికి కారోబార్లు పాలాభిషేకం చేశారు.గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దూబర్ల సాయిలు యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వద్ద శనివారం యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు,గుగులోతు సునీల్ ల తో పాటు పలువురు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న తమకు ఆ కాస్త వేతనమైనా నెల నెల చెల్లిస్తామనడం సంతోషదాయకమని సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలోకారో బార్లు శ్రీనివాసు,వాలేరు నరేందర్ నరేష్, యాకూబ్ పాషా,యాకాలు,రవి,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్తమాల కి ఆత్మీయ సన్మానం...



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 11) యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన "ముత్తమాల ప్రసాద్ " నేడు ఖమ్మం "రిషి గ్లోబల్ ఇనిస్టిట్యూట్" లో మాల మహానాడు రాష్ట్ర కో కన్వీనర్, ముఖ్య అతిధి పల్లా రాజశేఖర్ అడ్వకేట్, ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్రి ప్రకాష్ అడ్వకేట్ అధ్యక్షతన ఘనంగా సన్మానోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ ప్రసాద్ ఉద్యోగం రిత్యా, యూనియన్ పరంగా ఎంతో కష్టపడి అంచేల%శీ%చెలుగా రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్షులు గా ఎదుగుతూ సామాజిక స్ఫూర్తి తో పనిచేస్తూ ఉద్యోగుల సమస్యల పై నిరంతరం పోరాడుతున్నారు అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో జంగం లక్ష్మణ్ రావు, రెంటాల ఆనంద్,గుడిపుడి కృష్ణ, దాసరి శ్రీనివాస్, కరాటే వేణు, వరికూటి మోహన్, కనపర్తి సంజీవరావు, అంజి, ఆమడాల ఉపేందర్, దుంపల హరీష్, కొట్టె సాయిలు, నాగండ్ల జగన్, గండమళ్ళ అశోక్, జమ్మి వీరబబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సంక్రాంతి సంబరాలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 11) స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి అందర్నీ ఆకర్షించారు పిల్లలకు భోగి పళ్ళు పోసి ఉపాధ్యాయులు దీవించారు. అనంతరం వారికి ముగ్గుల పోటీలు నిర్వహించి భోగిమంట వేసి కోలాటాలు ఆడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డిజిఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ , ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి , పి పి టి కోఆర్డినేటర్ గౌతమి,ప్రైమరీ ఇంచార్జ రేణుక, పి పి టి ఇంచార్జ్ గీత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## జూపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం



తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం జూపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదిన పండుగను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ పోటీలను వెల్దండ ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని. యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడా పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ముస్తఫా,డిసిసి ఉపాధ్యక్షులు వెంకటయ్యయాదవ్, బాలరాజ్ నాయకులు రాములు యాదవ్, జంగయ్య యాదవ్, భాస్కర్ రావు యువసేన మండల ఎండి సిరాజ్, నిర్వాహకులు ప్రశాంత్ తిరుపతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయం

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**- నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

సిరిసిల్ల, జనవరి11,(తెలంగాణ పత్రిక)తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని , వారి జీవితం అందరికీ ఆదర్శమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం అనేకమంది మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేశారని, ఆ మహనీయులలో వడ్డే ఓబన్న తొలితరం స్వాతంత్ర సమర యోధుడని, 1857 లో జరిగిన సిపాయిల పోరాట కంటే ముందస్తుగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం



చేశారన్నారు.తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారికంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరించుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి విలువలు మనకు తెలుస్తాయని వివరించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీ వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ పన్నుల విధానానికి వ్యతిరేకంగా ఆయన విరోచిత పోరాటం చేశారని అన్నారు. దేశానికి అన్ని వర్గాల వారు అన్ని ప్రాంతాల వారి పోరాట ఫలితంగానే



స్వాతంత్రం లభించిందని, మనం ఈరోజు అనుభవిస్తున్న స్వాతంత్రం సాధించడం కోసం వారు చేసిన త్యాగాలను ఎప్పటికీ స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు.మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం వల్ల వారు అందించే విలువలు మనందరికీ మెరుగైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజ మనోహర్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్,డి.పి.ఆర్.ఓ.,వి.శ్రీధర్, వడ్డెర కుల సంఘం నాయకులు , ఇతర బి.సి. సంఘ నాయకులు, వడ్డెర కులస్తులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీ హెచ్ సీని ప్రారంభించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి





**- హాజరైన మానకొండూరు ఎమ్మెల్యే, కలెక్టర్**

ఇల్లంతకుంట, జనవరి11,(తెలంగాణ పత్రిక)ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ హెచ్ సీ) శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. రూ. 1 కోటి 56 లక్షలతో పీ హెచ్ సీ భవనాన్ని నిర్మించగా, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి. దవాఖాన ఆవరణ, ఇన్ పేషెంట్ గదులు, ఓపీ గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బీపీ చెక్ చేశారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, మెడికల్ ఆఫీసర్ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసన వెదజల్లుతున్న పిట్లం ప్రయాణ ప్రాంగణం

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. నిత్యం బిచ్కుంద దేగ్లూర్ జుక్కల్ నుంచి హైదరాబాద్, కామారెడ్డి, బాన్సువాడ, నారాయణఖేడ్ తో పాటు వివిధ ప్రాంతాలకు నిత్యం వందలాది మంది ప్రయాణం చేస్తుంటారు. పిట్లం బస్టాండ్‌లో మురుగు కాలువలు తీయక పోవడంతో దుర్వాసన వస్తోంది. బస్టాండ్‌లోని హోటల్స్, షాపులు, నుంచి వ్యర్థ పదార్థాలు డ్రైనేజీల్లోకి వదులుతుండడంతో భరించలేని దుర్వాసనతో ఇబ్బం దులు పడుతున్నారు. కొందరు ప్రయాణికులు తెచ్చు కున్న వాటర్ బాటిల్స్, తినుబండా రాల ప్యాకెట్లు, కవర్లు ప్లాట్ ఫాంలపై పడవేస్తున్నారు. బస్టాండ్‌ను ప్రతి రోజూ శుభ్రపరిచే శానిటేషన్ సిబ్బంది లేకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం నిండి ఉండడంతో ప్రయాణికులు



జంకుతున్నారు. దీనివల్ల దోమలు వల్ల డెంగ్యూ మలేరియా వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ఇకనైనా అధికారులు స్పందించి అపరిశుభ్రతపై దృష్టి సాధించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత

**- ఎస్సై రమేష్ బాబు.**

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 11: రోడ్డు భద్రత పాటించడంతోపాటు వాహనాలు జాగ్రత్తగా నడపడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని నెల్లికుదురులో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై సూచనలిస్తూ హెల్మెట్,లైసెన్స్ లేకుండా, మొబైల్ వాడుతూ వాహనాలు నడపొద్దన్నారు.మద్యం తాగి డ్రైవ్ చేయొద్దని,సీట్ బెల్ట్ ధరించాలని,వేగంగా నడపొద్దని,రోడ్ల పైన వాహనాలను నిలుపొద్దని చెప్పారు.మైనర్లు వాహనాలు డ్రైవ్ చేయొద్దన్నారు.కార్యక్రమంలో ఎఎస్ఐ గుంటుక యాకయ్య,మహిళా కానిస్టేబుల్స్



ఎం.శిరీష,కె.రమ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుదయినా ఓ నెగెటివ్ రక్తదానం చేసిన కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపిన చింత సుదీర్

జగిత్యాల జిల్లా : తెలంగాణ దినపత్రిక ప్రతినిధి నేను సైతం అని ముందుకు వస్తున్నా రక్తదాతలకు చింత సుదీర్ తరపున కృతజ్ఞతలు మత శిశు హాస్పిటల్ లో డెలివరి నిమిత్తం వచ్చిన గొల్లపల్లి కి చెందిన స్వప్న పెషేంట్ కి రక్త స్రవం ఎక్కువ కావడం తో ఆశ, చింత సుదీర్ కి సమాచారం అందించిన వెంటనే తన తోటి డోనర్ అయినా కృష్ణ పురానిపేట, జగిత్యాల కు చెందిన యువకుడు తన వంతు సాయం గా చాలా ఆరుదయినా గ్రూప్ ఓ నెగెటివ్ రక్తాన్ని దానం చేసి తల్లి బిడ్డ ప్రాణాలను కాపాడటానికి సహాయ పడినదు%శీ%కు చింత సుదీర్ తరపున స్వప్న వారి కుటుంబ సభ్యుల తరపున జగిత్యాల జిల్లా రక్తదాతల తరపున ప్రభుత్వ రక్తనిది స్టాఫ్ తరపున కృష్ణ,పురానిపేట కి కృతజ్ఞతలు తెలిపారు.రక్తదానం అనంతరం చింత సుదీర్ 18 సంవత్సరాలు నిండిన యువతను రక్తనిదికి సాగౌరవంగాఆహ్వానిస్తు మనం చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది ప్రతి కుటుంబానికి ఒక రక్తదాత




తయారవ్వాలని రక్తం అందాకా ఏ ఒక్క ప్రాణం పోకుండా మనవంతు సహాయం చేయాలనీ కోరారు రక్తదానం మహా ప్రాణ దానం అని చెప్పుకొచ్చారు

# హక్కుల సాధనకై పోరాటం చేద్దాం



**- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 11 (తెలంగాణ పత్రిక):మున్నూరు కాపుల హక్కుల సాధనకై ఐక్య పోరాటం చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో శనివారం సిద్దిపేట మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య, నాయకులు పాల సాయిరాం ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో జనాభా కలిగి ఉన్న మున్నూరు కాపులకు రాజ్యాధికారం రావడంలేదని, అందరూ కలిసికట్టుగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. మున్నూరు కాపులందరినీ ఐక్యం చేసేందుకు గ్రామ గ్రామాన తిరిగి బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గ్రామ గ్రామాన మున్నూరు కాపులందరినీ ఐక్యం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నాయకులను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాయకం మల్లయ్య, సిద్దిపేట అధ్యక్షులు సొప్ప పూర్ణ చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి కందుల సతీష్ కుమార్, నాయకులు అల్లం ఎల్లం, నారాయణ, వెంకట రాజం, హరికిషన్, శ్రీధర్, శ్రీనివాస్, యాదగిరి, మహేందర్, యశ్వంత్, బాను, అహాన్, శ్రావణ్ పలువురు పాల్గొన్నారు.

# మల్లుగారి నర్సాగౌడ్‌కి నంది పురస్కారం

**- విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నందు జాతీయ అవార్డు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 11 తెలుగు వెలుగు సాహితి కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పరిష్కరించుకొని విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నంది జాతీయ అవార్డును త్యాగరాయ గానకళ నిలయము నందు రాజన్న సిరిసిల్లకు చెందిన గంభీరావుపేట గ్రామవాసి మల్లుగారి నర్సయ్య గౌడ్ విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ బహుమతిని అందించారు ఈ సందర్భంగా వారు గత 46 సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి విశిష్ట వివిధ రకాల సేవలను ప్రశంసిస్తూ ఈ సేవా రంగంలో ఇంకా ఉత్సాహంగా ఇంకా స్ఫూర్తిదాయకంగా సమాజానికి సేవలు కొనసాగింపుగా ఉండాలని ఉద్దేశం కొద్దీ ఈ నంది అవార్డును బౌకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అనేక సాహితీ సాంస్కృతిక విద్యా వైద్య కళా సేవా రంగాల్లో నిర్విరామంగా స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నటువంటి



ప్రత్యేకమైనటువంటి సేవలకు ప్రశంసగా ఈ బహుమతి పొందడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్ అన్నారు జాతీయస్థాయి నంది అవార్డు పొందడానికి సహకరించిన నా మిత్రులకు శ్రేయోభిలాషులకు ఆత్మీయులకు పేరుపేరునా హృదయ పూర్వకంగా ధన్యవాదాలు నర్సయ్య గౌడ్ తెలియజేశారు

# శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి తైలాభిషేకం

వేములవాడ, జనవరి 11తెలంగాణ దినపత్రిక శని త్రయోదశి సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం శ్రీ భీమేశ్వర ఆలయంలో నవగ్రహాలకు తైలాభిషేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ఆలయం భక్తులతో సందడిగా మారాయి.



# ఎలుక శీను మరణం వారి కుటుంబానికి తీరం లోటు



తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని జూపల్లి గ్రామంలో శనివారం రోజున ఎలుక శ్రీను అనారోగ్యంతో మరణించారు. ఎలుక శీను మరణించడం పట్ల కుటుంబ సభ్యులంతా తీర విషాదానికి లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ఎలుక శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎలుక శీను ఆత్మకు శాంతి కలగాలని ఆయన అన్నారు.

# ఒకే రోజు 3 టఎల్ఓసి )లు మంజూరు



వేములవాడ, జనవరి 11తెలంగాణ దినపత్రికవేములవాడ నియోజకవర్గంలోని పలువురిఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అత్యవసర చికిత్స నిమిత్తం ఒకే రోజు రూ.2.50 లక్షల ఎల్ ఓ సీలను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేయించారు. దీనిలో పట్టణానికి చెందిన మహమ్మద్ షామీర్ పాషాకు, మేడిపల్లి మండలం కొండాపూర్కు చెందిన నాగేందర్, చందుర్తి మండల్ జోగాపూర్కు చెందిన రజితకు అత్యవసర వైద్యం కోసం( ఎల్ ఓ సి )లను మంజూరు చేయించారు.

# ధన్వంతరి ఆలయంలో ఘనంగా శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణ వేడుకలు...



జగిత్యాల జనవరి 11 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి చింతకుంట చెరువు సమీపంలోని, సూర్య భగవాన్,ధనలక్ష్మి, సహిత శ్రీ ధన్వంతరి దేవాలయంలో, ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం వారు 27 వ, పాశురం, చదివి కుడారై ఉత్సవం నిర్వహించారు.అంగరంగ వైభవంగా మాతలు కూడారై నోము జరుపుకున్నారు. ఈ కూడారై వ్రతాన్ని స్త్రీ వ్రతం అని, కాత్యాయని వ్రతం అని అంటారు. ఈ వ్రతం చేయడం వల్ల విష్ణుమూర్తి యొక్క సంపూర్ణ అనుగ్రహం పొందుతారు. ఆలయ ప్రధాన అర్చకులు చిలకముక్క నాగరాజు , వారి బృందం వ్రతాన్ని చక్కగా జరిపారని, అనంతరం గోదా రంగ నాయకుల కళ్యాణం వైభవంగా జరిగిందని, నిర్వాహకులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించార ని సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం తెలిపారు.ఈకార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షురాలు పాల్తేపు అరుణ, కార్యదర్శి నార్ల రజిని, కోశాధికారి క్యాస లక్ష్మి, పి ఆర్వో పాత రాధ, ఆలయ ఫౌండర్ డాక్టర్ రాజన్న, ఆలయ అధ్యక్షుడు పాల్తేపు శంకర్, ఆలయ ధర్మకర్త తవుటు రామచంద్రం, మాతలు భక్తులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా భారీ ట్రాఫిక్ ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



జనవరి ,11 గద్వాల్/పుల్లూరు తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా.ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర భారీగా వాహనాల రద్దీసంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు తమ స్వగ్రామాలకు వెళ్తుండడంతో.. పుల్లూర్ టోల్ ప్లాజా దగ్గర కిలోమీటర్ మేర నిలిచిన వాహనాలు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

# 300 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

**- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన రాయిగూడెం గ్రామస్తులు**



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 11) తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన 300 కుటుంబాలు చేరాయి. సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, సూరేపల్లి ప్రభాకర్, సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# కోరుట్లలో సామాజికవేత్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం...



కోరుట్ల జనవరి 11(తెలంగాణ పత్రిక ) జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా కోరుట్ల సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీత, ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికి 17 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయుడని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, న్యాయవాది బొడ్ల శ్రీనివాస్, హరిస్మరణరెడ్డి, డాక్టర్ వేముల రవి కిరణ్, నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట మండల జాతీయ బీసీ యువజన కమిటీ నియామకం

**- అధ్యక్షులు మోతే వెంకటస్వామి**
**- ప్రధాన కార్యదర్శిగా దేశెట్టి రాజశేఖర్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 11 జాతీయ బిసి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట్ మండల కమిటీ ఏర్పాటు చేశారు మండల అధ్యక్షులుగా లింగన్నపేట గ్రామానికి చెందిన మోతే వెంకటస్వామి ఉపాధ్యక్షులుగా కొత్తపెల్లి గ్రామానికి చెందిన పెద్దూరి గణేష్ ప్రధాన కార్యదర్శిగా గంభీరావుపేట గ్రామానికి చెందిన దేశెట్టి రాజశేఖర్ కార్యదర్శిగా తోకల రవి సహాయ కార్యదర్శిగా పుల్లూరి సంతోష్ కోశాధికారిగా బిందె శివశంకర్ కార్యవర్గ సభ్యునిగా ఎర్ర సంతోష్ ను నియమించారు ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం గౌరవ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్ కొండ్రాపేట మండల ప్రధాన కార్యదర్శి నాగర్ల మధు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ పట్టివేత



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 11 తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో పిడిఎస్ రైస్ ను అక్రమంగా తరలిస్తున్న వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ఖచ్చితమైన సమాచారం మేరకు తన సిబ్బంది పిసి నరేందర్ తో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అంకిరెడ్డిపల్లి శివారులోకి వెళ్లగా అక్కడ ఒక ఆటో అనుమానస్పదంగా కనిపించగా అట్టి ఆటోను చెక్ చేయగా ఆటో నెంబర్ ఏపీ 23 యు 6446 అప్పి ఆటో వాహనంలో పిడిఎస్ రైసు ఉండడం గుర్తించడంతో వారిని ఆరా తీయగా డ్రైవర్ పేరు వారణాసి నరేష్ తండ్రి కనకయ్య వయసు 26 కులం బెడ బుడగ జంగాలవారని ఊరు బదనకల్ అని పలు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని సేకరించి దుబ్బాక చెందిన విభూది రాజేష్ కి అమ్ముతానని తెలియజేశారు. అదే సమయంలో పిడిఎస్ బియ్యం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మరో వాహనంలో తరిస్తుండగా పోలీసులు పట్టుకోగా ఆటో నెంబర్ టీఎస్ 36 టి ఏ 2490 టాటా యోధ వాహనంలో 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని అలాగే ఆటోలో అక్రమంగా పిడిఎస్ రైసును తరలిస్తూ దందా నిర్వహిస్తున్న విభూతి రాజేష్ తండ్రి ముత్తయ్య వయసు 23ని ఆరా తీయగా పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తానని ఒప్పుకోవడం జరిగిందని వెంటనే పలు విషయాలపై విచారించి అతనినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని కొన్నచో లేదా అమ్మినచో చట్టపరమైన కఠించిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా ఎవరైనా గ్రామాల్లో ఇలాంటి అక్రమ దందాలకు పాల్పడితే 100 డైల్ ద్వారా సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# ఫుడ్ ఫెస్టివల్ స్టూడెంట్స్‌కు అనుభూతి...



**- సాయి పబ్లిక్ స్కూల్-శ్రీనివాస్**
**- ఘనంగా భోగి మంటలు-ముగ్గుల పోటీలు.**



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 11 : పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ బాలబాలికలకు గొప్ప అనుభూతినిస్తుందని మండలంలోని చిన్న ముప్పారం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్ అన్నారు.పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను రంగురంగుల ముగ్గులు, భోగి మంటల తో బాలబాలికలు టీచర్స్ ఘనంగా నిర్వహించారు.పేరెంట్స్ తయారు చేసిన రకరకాల వంటలను పిల్లలు ప్రదర్శించారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు రుచి చూశా రు.కరస్పాండెంట్ మాట్లాడుతూ..మన సంస్కృతి సాంప్రదాయాలను ఎన్నటికీ మరువవద్దని విద్యార్థులకు సూచించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో టీచర్స్ రంజిత్,మహేందర్,శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ,యాకాంబ్రం,నరేష్,అక్బర్, అస్గర్, హరి ప్రసాద్,సుమలత,రమ,జ్యోతి, సరిత, సుస్మిత,భార్గవి,స్వప్న పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్న సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు





గంగాధర తెలంగాణ పత్రిక జనవరి11: గంగాధర మధుర నగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారువిద్యార్థులు, ఉపాధ్యాయినీలు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, చిన్నారులు హరిదాసు వేషధారణలతో, అనంతరం భోగి మంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను విద్యార్థినీలు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేయడం జరిగింది. రంగవల్లులో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను పాఠశాల కరస్పాండెంట్ వీరేశం, డైరెక్టర్ వీర నర్సయ్య లు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుమ్మరి కుంట్ల జగ్గయ్య జ్ఞాపకార్థం జీ . పి కార్మికులకు నూతన వస్త్రాల అందజేత



మఠంపల్లి జనవరి 11, (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల జగ్గయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ ఎంపీపీ కుమ్మరి కుంట్ల లక్ష్మివెంకటనారాయణ సంక్రాంతి పండుగ సందర్భంగాశనివారం చౌటపల్లి గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈకార్యక్రమంలో మఠంపల్లి మాజీ ఎంపీపీ కుమ్మరి కుంట్ల లక్ష్మి వెంకట నారాయణ , శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ సింగారపు సైదులు,దేవాలయ ఈ వో నాగేళ్ల శంబి రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోడే లింగయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండేటి రామిరెడ్డి , మాజీ సర్పంచ్ ఇరిగేల సీతారాంరెడ్డి , మాజీ సర్పంచ్ గుండెపంగు కృష్ణవేణి నరేష్ .చక్కెర సుధాకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 11 తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక మార్కండేయ దేవాలయ సమీపంలో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల చిత్రపటాలకు పాలాభిక్షేపం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి రోజు మూడో నెంబర్ జీవో ద్వారా రాష్ట్రంలో పద్మశాలిలకు నేతన్న భరోసా కింద మూడు పథకాలు తీసుకొచ్చి రాష్ట్రంలో పద్మశాలిలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి వారి అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర పద్మశాలిని దృష్టిలో ఉంచుకొని మరిన్ని మంచి పథకాలు తీసుకొచ్చి వారికి అండగా ఉండాలని అలాగే ఈ పథకాలు తీసుకొచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రులకు పాలాభిషేకం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని), పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం, తెలంగాణ పద్మశాలి ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు అంకారపు మహేష్ ,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు భీమని అశోక్, పద్మశాలి కార్యవర్గ సభ్యులు మ్యాన శంకర్, మ్యాన గంగాధర్, కాంగ్రెస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, ఎడమల ప్రతాపరెడ్డి, చేనేత, మరమగ్గాల కార్మికులు మరియు అనుబంధ సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ఆల్ప్రజోలం డ్రగ్ తయారీ ముఠా గుట్టురట్టు

(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 11)నిషేదిత అల్ప్రాజోలం డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠాను సంగారెడ్డి జిల్లా సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. కల్తీ కల్లు తయారిలో ఉపయోగించే అల్ప్రాజోలం తయారు చేసేందుకు మూత పడిన పరిశ్రమను కొనుగోలు చేసి యంత్రాలు, రియాక్టర్లు ఉపయోగించి తయారు చేస్తున్నారు. రెండు వారాల క్రితం 350 గ్రాముల అల్ప్రాజోలం పట్టుబడిన సంఘటనలో పోలీసులు దర్యాప్తు చేయగా విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. శనివారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. మెదక్ జిల్లాకు చెందిన సుధీర్ గౌడ్ కల్తీ కల్లు తయారు చేసేందుకు వినియోగించే అల్ప్రాజోలం గ్రాములు, కేజీలలో విక్రయిచేవాడన్నారు. డబ్బు సంపాదన మీద దురాశతో 2014 నుంచి సుధీర్ గౌడ్ అతని భార్య శ్రీవాణి, అతని తమ్ముడు ప్రభుగౌడ్ లు కమిషన్ కు కల్లులో కలిపే నిషేదిత అల్ప్రాజోలం మత్తు మందును అమ్మే అనుభవంతో 2017 లో కానుకుంటకు చెందిన విశాల్ గౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం తీసుకొని అమ్మేవారు.""2020 లో గుమ్మడిదలకు చెందిన సాయిగౌడ్ అనే వ్యక్తిని పరిచయం చేసుకుని అతని నుండి అల్ప్రాజోలం కొని అమ్మేవాళ్లు. ఆ తరువాత విశాల్ గౌడ్ ముత్తంగికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ ను పరిచయం చేయగా, అప్పటి నుండి వీరందరూ కలిసి ఈ నిషేదిత అల్ప్రాజోలం వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఆ కమిషన్ ద్వారా వచ్చే డబ్బులు సరిపోక, ఆ వ్యాపారంలో అధిక లాభాలను చూసి, సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బీశ్వేశ్వర్ సింగ్ కు అల్ప్రాజోలంను తయారు చేసే పద్ధతి తెలుసని సొంతంగా అల్ప్రాజోలంను తయారు చేసి అధిక డబ్బులు సంపాదించవచ్చునని, 2023లో హైదరాబాద్ శివారులోని, అబ్దుల్లాపూర్మెట్ మండలం బాచారం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 39 గల దానిలో లక్ష్మణ్ గౌడ్, సాయి ప్రియ కెమికల్స్ కంపెనీని కొనాలని నిర్ణయించుకున్నారు.ముత్తంగికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రాజేశ్వర్ శర్మను బీశ్వేశ్వర్ సింగ్ పరిచయం చేయగా ముగ్గురు కలిసి 2023 మే నెలలో లక్ష్మణ్ గౌడ్ కంపనీని కొనుగోలు చేసి, ఆ కంపెనీలో నిషేదిత అల్ప్రాజోలం ను తయారు చేసే మిషనరీని ఏర్పాటు చేసుకొని, సుధీర్ డ్రైవరు బోద శశికుమార్ సహాయంతో అల్ప్రాజోలం తయారికి కావాల్సిన ముడిపదార్థాలను కొనుగోలు చేసి, ఒక బ్యాచ్ -50 కిలోల చొప్పున, నెలకు 1-2 బ్యాచ్ ల అల్ప్రాజోలంను తయారు చేసి కేజీ 4 లక్షల చొప్పున హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలలో అమ్మి అధిక డబ్బును సంపాదించేవారని వివరించారు.""అల్ప్రాజోలం తయారితో రూ.60 కోట్ల సంపాదన.హైదరాబాద్ నేరడ్ మెట్ లోని సాయి ప్రియ కెమికల్స్ ఫ్యాక్టరీలో తయారు చేసిన అల్ప్రాజోలం ద్వారా నిందితులు రూ.60 కోట్ల ఆస్తులు కూడ బెట్టినట్లు ఎస్పీ రూపేష్ తెలిపారు. ప్రధాన నిందితుడు సుధీర్ గౌడ్ తన పేరుపై 10 ప్లాట్లు, విల్లాలు, రూ.10 కోట్ల విలువ గల ఇతర ప్రాపర్టీ, సుధీర్ గౌడ్ భార్య శ్రీవాణి పేరుపై ప్లాట్లు, బిశ్వేశ్వర్ సింగ్ పేరుపై రూ.13 కోట్లు విలువగల ఆస్తులు, రాజేశ్వర్ శర్మ పేరుపై రూ.2 కోట్ల విలువగల ఆస్తులు ఈ వ్యాపారం









ద్వారా సంపాదించినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులు మొత్తం 17 మంది భాగస్వామ్యం ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, ఏ1గా గిర్మగొని సుధీర్ గౌడ్, ఏ2 బిశ్వేశ్వర్ సింగ్, ఏ3 రాజేశ్వర్ శర్మ జ్యోషి, ఏ4గా గిర్మగొని శ్రీవాణి, ఏ5గా బోద శివకుమార్ లుగా కేసు నమోదు చేశారు. వీరి నుంచి 740 గ్రాముల నిషేధిత అల్ప్రాజోలం, 3 కార్లు, 6 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.అదే విధంగా వీరి వద్ద సుమారు రూ.60 కోట్ల విలువ గల ఆస్తులు గుర్తించారు. అదే విధంగా ఏ6 గిర్మగొని ప్రభు గౌడ్ నివాసం పిట్లం బేస్, మెదక్ పట్టణం, ఏ7 వట్పల్లి సంగమేశ్వర్ గౌడ్ నివాసం మెదక్, ఏ8 విశాల్ గౌడ్ నివాసం కనుకుంట గ్రామం, ఏ9 సాయి గౌడ్ నివాసం గుమ్మడిదల, ఏ10 అమీర్ నివాసం మెదక్, ఏ11 శ్రీకాంత్ నివాసం మేడ్చల్, ఏ12 మంగ శ్రీనివాస్ గౌడ్ నివాసం మెదక్, ఏ13 తొగిట రాజ శేఖర్ నివాసం మెదక్, ఏ14 సుధాకర్ నివాసం కూచన్‌పల్లికి చెందిన వారు. కాగా ఏ6- ఏ14 పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు. ఏ15 కలాలి అశోక్ గౌడ్ ముదిమాణిక్యం గ్రామం, పుల్కల్ మండలం, ఏ16 లింగన్నగారి నారాయణ మూర్తి గౌడ్ తాలెల్మా గ్రామం, ఆంథోల్ మండలం, ఏ17 దాలరి సాయిలు గడిపెద్దాపురం గ్రామం, అల్లాదుర్గం మండలం, మెదక్ జిల్లా వాసి అని తెలిపారు. మొత్తం ఏడు మందిని అరెస్టు చేశామని, మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నారని వారిని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.

### డ్రగ్స్ ఫ్రీ జిల్లా చేయడమే లక్ష్యం...

జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చడమే లక్ష్యమని సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. అల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిదని, అనేక మంది యువకులు,విద్యార్థులు డ్రగ్స్,గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుందన్నారు. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కావున యువత/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి బారిన పడవద్దని సూచించారు.మీ పరిసర ప్రాంతాల్లో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే జిల్లా పోలీసులకు ఎస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా"ఉంచడం జరుగుతుందని, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీ వంతు పాత్ర ఉండాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో పటాన్ చెర్వు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



తెలంగాణ పత్రిక జనవరి11 దండేపల్లిలక్షెట్టిపేట్ శ్రీ చైతన్య పాఠశాల లో విద్యార్థులు శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయినీలు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, అనంతరం భోగి మంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను విద్యార్థినీలు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. తదుపరి భోగి మంటలు వేయడం జరిగింది. విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ ఎం అశ్విని సంక్రాంతి పండగ గురించి విద్యార్థినిలకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డి ఎస్.వి. శ్రీనివాస్ పాఠశాల ఇంచార్జ్ శిరీష శైలజ కిషన్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.,

## జమ్ములమ్మ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినవెంకట్ రాములు



జనవరి, 11 గద్వాల్/జమ్మిచేడుతెలంగాణ పత్రిక జోగులాంబ గద్వాల జిల్లా శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరశురాముడు స్వామి ఆలయ నూతన చైర్మన్ గా వెంకట్రాములు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మరియు జమ్ములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ వెంకటేష్ ను పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎర్రమట్టి వీధి రియల్ ఎస్టేట్ వ్యాపార బోయ నర్సింలు మరియు ఎర్రమట్టి వీధి బోయ రాజు, 27వ,వార్డు కౌన్సిలర్ మురళి పాలెం వెంకటేష్, గుబ్బల బాబు, పర్ష శివ, వెంకటేష్, చిన్నదవులు, వేణు, సతీష్ తదితరులు ఉన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కుడారై ఉత్సవము





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 11మట్టపల్లి మహాక్షేత్రములో ధనుర్మాసము సందర్భముగా శ్రీ గోదాదేవి అమ్మవారికి మాసము మొత్తము తిరుప్పావై సేవా కాలము ప్రత్యేక పూజలు నిర్వహించబడుచున్నవి. ఈ కార్యక్రమములో భాగముగా శనివారము ఉదయం ఎ11గం లకు కె. బదరీనారాయణాచార్యులు, నరసింహాచార్యులు అర్చకుల వారిచే కుడారై ఉత్సవము అత్యంత వైభవముగా నిర్వహించబడినది. తదనంతరం కుడారై ప్రసాదము భక్తులకు వితరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో దేవస్థాన అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్ కార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్, దేవాలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలోవడ్డె ఓబన్న విగ్రహావిష్కరణ

**- 218 జయంతి ఉత్సవాలు**

ముస్తాబాద్ జనవరి 11 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర సమర యోధుడు కీలక పాత్ర వహించిన వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనా చేసి రిబ్బన్ కట్ చేసి విగ్రహావిష్కరణ గావించారు. అనంతరం పూలమాలవేసి ఘనంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు సంఘం సభ్యులు జరుపుకున్నారు... ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సిహెచ్ గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు వడ్డెర సంఘం సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.



## 17న,మానుకోటలో మాదిగల సమావేశం..

**- భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ పిలుపు**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 11: మానుకోటలో ఈనెల 17న,నిర్వహించే సన్నాహక సమావేశానికి మాదిగలు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనిల్,జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం నెల్లికుదురులో శనివారం హెచ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు హాజరయ్యారు.వర్గీకరణ రిజర్వేషన్లు అమలు కోసం ఎమ్మార్పీఎస్ అగ్రనేత మందకృష్ణ నేతృత్వంలో ఫిబ్రవరి 7న, హైదరాబాదులో 1000 గొంతులు లక్ష డప్పులు సభ విజయవంతంకైసన్నాహకసమావేశంనిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలోగుండెపాక ఉప్పలయ్య,బి.రు యాకన్న,చంటి,శ్రీనివాస్, వెంకన్న,చైతన్య, యాకన్న,ఆగయ్య కిరణ్,ఉప్పలయ్య దర్గయ్య,మాదిగ,దేవేందర్,శ్రీకాంత్,శ్రీహరి,శ్రీను,కొమరయ్య,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%హ%గ్వాన్**




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 11.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నాలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పర్యటన చేసి డేటా సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన డేటా ను సిద్ధం చేయాలని తెలిపారు. ఆధార్ నెంబర్ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు, గతంలో రేషన్ కార్డుల కొరకై దరఖాస్తు చేసుకున్న వారి డేటా ను సిద్ధం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. తుది నిర్ణయం గ్రామ, వార్డు సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేపటి లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు 5% సూపర్ చెక్ చేయాలని అన్నారు. ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరుగుతుందని,ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, %ఞ% శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజశేఖర్**

కొడిమ్యాల జనవరి 11. తెలంగాణ పత్రిక.రామడుగు మండల రుద్రారం గ్రామం లోని గీతాంజలి మోడల్ స్కూల్ ఆధ్వర్యములో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈకార్యక్రమము ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజశేఖర్ సంక్రాంతియొక్క విశిష్టత గురించి వివరిస్తూ సూర్యుడు మకరరాశి అందు ప్రవేశిస్తాడు మకర సంక్రమణం జరిగింది కావున దీనికి మకర సంక్రాంతి అని పేరు సంక్రాంతి ముందు రోజు వచ్చే పండుగ భోగి తర్వాత రోజు కనుమ అని వివరించారు,ఇట్టి కార్యక్రమములో రంగు రంగుల ముగ్గులు వేయడం జరిగింది.సంక్రాంతి యొక్క గొప్పతనం వివరిస్తూ విద్యార్థులు వివిధ నృత్యాలు మరియు నాటకా ప్రదర్శనలు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో రుద్రారం



మాజీ ఎం.పి.టి.సి.గుర్రం దేవిక రాజశేఖర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్నలోని అసమాన పోరాట పటిమ, ధైర్య సాహసాలు నేటి తరానికి ఆదర్శం



స్వాతంత్ర్య సమర యోధుడు
శ్రీ వడ్డే ఓబన్న గారు
11-01-1807 06-10-1846

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో వడ్డె ఓబన్న కీలకపాత్ర పోషించారని, పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో ఓబన్న అసమానమైన పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్. బిసి సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, స్వాతంత్ర పోరాటం ప్రారంభానికి ముందు 1857లో భారతదేశంలోని బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా జరిగిన ప్రతి ఘటనలో వడ్డే ఓబన్న ముఖ్యపాత్ర పోషించారన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఒక అధ్యాయంగా నిలిచి, వడ్డే ఓబన్న లోని ప్రజాస్వామ్య విలువలు, ధైర్య సాహసలను ప్రజలకు తెలియచేయాలనే లక్ష్యంతో ఆయన జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహిచాలని నిర్ణయించడం శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. 1807 సంవత్సరం, జనవరి 11న నంద్యాల జిల్లా,సంజమల మండలంలో నొస్సం గ్రామంలో జన్మించిన వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల నుంచి పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో అసమానమైన పోరాటం చేశారన్నారు. బ్రిటీష్ వారిపై వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటంలో వడ్డే, బోయ, యానాది, చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేసుకుని ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా వడ్డెర సంఘంలో ఆయనకున్న గౌరవం మరింత పెరిగి, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కులు కోసం చేసిన పోరాటంలో గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఓబన్న పుట్టినరోజును కేవలం ఒక జయంతి కార్యక్రమంగా జరుపుకోకుండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర పోరాటంలో ధైర్య సహసాలు, ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

## పెరుగుతున్న అంతరాలు..

ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాన్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోయిఫిషెంట్' ప్రకారం అసమానతల సూచీ 1953–55 మధ్య 0.371గా ఉంటే 2022–23లో 0.410గా ఉంది. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అని మొదలుబెట్టి, ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ దేశం కోవిడ్ సంక్షోభం అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్నారు. అందుకు ఇంగ్లీషు అక్షరం వి తరహా అభివృద్ధి అంటే గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ వంటి వామపక్ష ఆర్థికవేత్తలు బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ఇంగ్లీషు అక్షరం వి నమూనా కాకుండా కె తరహాలో పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ (కె లో పైభాగం) అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని (కె లో కింది భాగం) వివరించారు. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది.దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. వరల్డ్ ఇనీక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953–55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022–23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 25.5 (1961–65) నుండి 15.8 (2020–21) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి.

# జర్నలిస్టులపై దాడులు చేస్తే ఉపేక్షించం...

**- టియుడబ్ల్యూజే జిల్లా దాడుల కమిటీ కన్వీనర్ : శ్రీరాం రవీందర్**



గంగాధర జనవరి11 (తెలంగాణ పత్రిక) : టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల కమిటీ కన్వీనర్ గా శ్రీరాం రవీందర్ ను నియామకం చేసినట్టు జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాం రవీందర్ మాట్లాడుతూ జర్నలిస్టులపై ఎవ్వరు దాడులు చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వృత్తిరీత్యా జర్నలిస్టులు అనేక అంశాలపై వార్తలు, కథనాలు రాస్తుంటారని నిజాలను నిర్భయంగా రాస్తూ అక్రమాలను వెలికి తీసే జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన, దాడులు చేసిన ఉపేక్షించే ప్రసక్తేలేదని అన్నారు. జర్నలిస్టు రాజకీయాలకు అతీతంగా వార్తలు, కథనాలు రాయడం జరుగుతుందని, వ్యక్తిగత కక్షలు, దురుద్ధేశాలు జర్నలిస్టులకు ఉండవనే విషయం అన్ని వర్గాల ప్రజలు, నాయకులు, అధికారులు గ్రహించాలని సూచించారు.జర్నలిస్టులపై ఎవ్వరైన ఏ కారణంతో దాడులకు పాల్పడిన చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.గంగాధర మండల "మన తెలంగాణ" విలేకరిగా పని చేస్తున్న శ్రీరాం రవీందర్ గతంలో జిల్లా జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గ సభ్యులుగా పని చేయగా, గంగాధర ప్రెస్ క్లబ్ కోశాధికారిగా పని చేశారు. జర్నలిస్టుల సమస్యపై మంచి అవగాహన, సీనియర్ జర్నలిస్టుగా అనుభవం గల శ్రీరాం రవీందర్ నియామకం పట్ల గంగాధర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జారతి రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులు చిందం రాజమౌళి, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే) దాడుల కమిటి కన్వీనర్ గా తనను నియామకం చేసిన జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్, జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులకు, కార్యవర్గానికి, తన నియామకానికి సంపూర్ణ సహకారం అందించిన మిత్రులకు శ్రీరాం రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీటీ రోడ్డు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకి పాలాభిషేకం

**- సొంత ఊరికి బీటి రోడ్డు -సంతోషంలో గ్రామ ప్రజలు**





తెలంగాణ పత్రికనాగర్ కర్నూల్ జిల్లా తారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి రోడ్డు రవాణా సౌకర్యం బాగాలేక ప్రజలు కోసం బీటీ రోడ్ను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ చంద్రాయన్ పల్లి గ్రామానికి మూడు వైపుల రావణ సౌకర్యం ఉన్న రోడ్లు బాలేక ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతూనే ఉన్నాము. కష్టాలను ,ఇబ్బందులను పడుతూ ప్రయాణాన్ని కొనసాగిస్తూనే ఉన్నాం.ఎన్నో ఏండ్ల కల, చూస్తామో చూడమో అనుకున్న కల, ఎన్నో ప్రభుత్వాలు మారినా, ఎంతమంది ముఖ్యమంత్రులు మారిన, చాలామంది ఎమ్మెల్యేలు మారిన చంద్రాయన్ పల్లి రూపురేఖలు మాత్రం మార్చలేకపోయారు. మన ప్రాంత నల్ల మల్ల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్రం కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అవ్వడం వల్ల , కష్టపడి పని చేసే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉండటం వల్ల మన చంద్రాయన్ పల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం చంద్రాయన్ పల్లి గ్రామానికి ఉన్న అతిపెద్ద సమస్యను గెలిచిన సంవత్సరంలోపే పరిష్కారం చూపడం ఎంతో సంతోషకరమైన విషయం. మన చంద్రాయన్ పల్లి గ్రామానికి బిటీ రోడ్డును మంజూరు వారికి పాలాభిషేకం చేయడం ఎంతో ఉంది అని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చిలికేశ్వరం నారాయణ అన్నారు. 9 కోట్ల తో బైరాపూర్ నుండి గోకారం వరకు, చంద్రాయన్ పల్లి నుండి చారకొండ వరకు బీటీ రోడ్డును మంజూరు చేసిన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారికి చంద్రాయన్ పల్లి కాంగ్రెస్ పార్టీ తరఫున, గ్రామ ప్రజల తరఫున ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతునము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యా రంగంపైన మరో దాడి...

నూతన సంవత్సరమైన 2025 విద్యా రంగంపైన మరో దాడితో ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ద్వారా కొత్త నిబంధనల ముసాయిదా విడుదల చేసింది ('యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు, అకడమిక్ సిబ్బంది నియామకం ప్రమోషన్ ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణకు కనీస అర్హతలు' పేరిట). దేశంలోని ఉన్నత విద్యా సంస్థలపై అదుపు పెంచుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమిది.యుజిసి చెప్పే ప్రకారం దేశంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 481 రాష్ట్రాల యూనివర్సిటీలు వున్నాయి. ఈ నిబంధనల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల యూనివర్సిటీలకు కూడా నియామకాలు చేసేందుకు, వాటి నిర్వహణ ఎలా వుండాలో చెప్పేందుకు హక్కులను కబలించేస్తున్నది. రాజ్యాంగంలో ఒక ముఖ్యమైన సమాఖ్య సూత్రంపై ఇది ప్రత్యక్షంగా దాడి చేయడమే.

### కేంద్రం చెప్పిన వి.సి లు...

దేశంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ల నియామకం ఎలా జరగాలో ఈ ముసాయిదా నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. వి.సి ల పరిశీలన, ఎంపిక కమిటీల ఏర్పాటు నిబంధనలను మార్చడం కోసం ఇవి ఉద్దేశించబడ్డాయి. ప్రస్తుతం ఈ కమిటీలలో ముగ్గురు సభ్యులు– యుజిసి ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఛాన్సలర్ ప్రతిపాదించిన సభ్యులు, యూనివర్సిటీ సిండికేట్–సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినిధి వుంటున్నారు.కొత్త ముసాయిదా చెబుతున్న మార్పులు కేంద్ర ప్రభుత్వానికి మొగ్గు చూపేవిగానూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పాత్ర లేకుండా చేసేవిగానూ వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ హక్కును లాగేసుకుని ఛాన్సలర్‌కు అంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధికి ఇస్తున్నాయి. ఇది నియామకాలను కేంద్రం చేతుల్లో పెట్టడమే గాక బిజెపి, ఆరెస్సెస్, విహెచ్‌పి లకు అనుకూలమైన వ్యక్తులను యూనివర్సిటీల విసి లుగా రుద్దేందుకు ఉద్దేశించాయి. కేరళలో గవర్నర్ పరిశీలన, ఎంపిక కమిటీ సిఫార్సులను తోసిరాజని ఆరెస్సెస్ అనుకూలమైన వ్యక్తిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం ఇప్పటికే మనం చూశాం.బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన జాతీయ విద్యావిధానం (ఎన్‌ఇపి) భారతీయ విద్యావ్యవస్థ కేంద్రీకృతం, వ్యాపారాత్మకం చేయడానికి బాట వేసింది. విద్యా వ్యవస్థలో ప్రాథమిక భాగస్వాములైన అధ్యాపకులు, విద్యార్థులు సరైన రీతిలోనే దాన్ని వ్యతిరేకించారు. ఎన్‌ఇపి విధాన నిర్దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ కొత్త నిబంధనల ముసాయిదా ముందుకు వచ్చింది.

### ఉన్నత విద్యపై ఉచ్చు..

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అది యూనివర్సిటీలు ఉన్నత విద్యా సంస్థలపై ఉమ్మడి ఎజెండా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్రాల చేతుల్లోని ముఖ్యమైన స్థానాలన్నిటినీ వశపర్చుకోవడంలో భాగంగా సరైన అర్హతలు లేకున్నా హిందుత్వ భావజాలంగల వ్యక్తులను నియమించడం ప్రారంభించింది. తాను అధికారంలో లేని రాష్ట్రాలలో ఇందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నది. తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్ లతో పాటు కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కూడా ఈ విధంగా గవర్నర్లు తమ పరిధిలోని యూనివర్సిటీల నిర్వహణలో నియంత్రణలో జోక్యం చేసుకోవడాన్ని ప్రతిఘటించింది. రాజ్యాంగం విద్యను ఉమ్మడి జాబితాలో పెట్టగా ఈ ముసాయిదా నిబంధనలు రాష్ట్రాల హక్కులను కాలరాసేవిగా వున్నాయి. గవర్నర్లు సాగిస్తున్న ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు చట్టబద్ధమైన విలువ కల్పించేందుకే ఈ ముసాయిదా నిబంధనలు వచ్చాయి.పాక్షిక ప్రయోజనాల సాధన కోసం గవర్నర్ల స్థానాన్ని పచ్చిగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది. ప్రతిపక్షాలు పాలన చేస్తున్న చోట్ల ఆ ప్రభుత్వాల పాలన సజావుగా సాగకుండా వీరు ప్రతిబంధకాలవుతున్నారు. ఎందుకంటే వారు చాలావరకూ కేంద్రంలోని పాలక పార్టీ ఏజంట్లే. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నర్లకు యూనివర్సిటీ ఛాన్సలర్ల వంటి రాజ్యాంగ పదవులు అప్పగించినపుడు వారు ఆ పాలక పార్టీ ఎజెండాను అమలు చేయడానికే ఉపయోగిస్తారు.

### గత కమిషన్ల సిఫార్సులేంటి?...

కేంద్ర రాష్ట్ర సంబంధాల సమీక్ష కోసం నియమించబడిన రెండు కమిషన్లు ఛాన్సలర్లుగా గవర్నర్ల పాత్రపై వ్యాఖ్యానించడం గమనించదగింది. గవర్నర్ ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులతో సంప్రదింపులు జరపాలని చెప్పడం స్పష్టంగానే ప్రయోజనకరమని 1988లో నివేదిక సమర్పించిన సర్కారియా కమిషన్ పేర్కొంది. ప్రత్యేకించి ఛాన్సలర్లుగా వారి పాత్రను ప్రస్తావిస్తూ 'అలాంటి ముఖ్యమైన విషయాలలో గవర్నర్ ఆ మంత్రిని సంప్రదించాలని సూచించడం మంచిదని' చెప్పింది. ఈ రెండు సిఫార్సులను కూడా అనుసరించింది లేదు.ఇలాంటిదే మరొకటైన పూంఛీ కమిషన్ సర్కారియా కమిషన్ నివేదిక తర్వాత ఇరవై ఏళ్లకు తన నివేదికనిచ్చింది. అది తన సిఫార్సులలో సర్కారియా కన్నా మరో అడుగు ముందుకు వేసి ఇలా పేర్కొంది. "గవర్నర్లను యూనివర్సిటీ ఛాన్సలర్లగా చేసి తద్వారా వారికి అధికారాలు కట్టబెట్టడం గతంలో కొంత ప్రాధాన్యత కలిగివుండింది గానీ మారిన కాలమాన పరిస్థితులను బట్టి అవి ఇప్పుడు వర్తించేవిగా లేవు. యూనివర్సిటీ విద్య నియంత్రణపై మంత్రి వర్గానికి సహజంగానే ఆసక్తి వుంటుంది. కనుక విధులు అధికారాలలో ఘర్షణకు దారితీసే ఈ విధానాన్ని కొనసాగించవలసిన అవసరమేమీ లేదు. ఏ చట్టం కిందనైనా గవర్నర్‌కు యథాలాపంగా విధులు అప్పగించకూడదని కమిషన్ భావిస్తున్నది. తన పాత్ర రాజ్యాంగ నిబంధనలకే పరిమితం కావాలి" అని పేర్కొందిసహజంగానే ఇలాంటి సిఫార్సులు బిజెపి ప్రభుత్వానికి మింగుడుపడేవి కావు. బిజెపి సైద్ధాంతికంగా కూడా సమాఖ్య భావనకు వ్యతిరేకంగా కేంద్రీకరణ కోరుకుంటుంది. అందువల్లనే అది కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కమిషన్లు చేసిన సిఫార్సుల అమలు కోసం గవర్నర్ల అధికారాలు తగ్గించడం పట్ల ఆసక్తి చూపించదు. ఈ ముసాయిదాలో అత్యంత కర్కోటకమైన భాగం ఏమంటే ఈ నిబంధనలు అమలు చేయని రాష్ట్రాలు లేదా మరే ఇతర వ్యవస్థలపై శిక్షా చర్యలు నిర్దేశించడం. అలాంటి సంస్థలను యుజిసి పథకాల్లో పాలు పంచుకోకుండా బహిష్కరించాని ఈ ముసాయిదా చెబుతున్నది. యుజిసి చట్టం కింద నిర్వహించే ఉన్నత విద్యా సంస్థల జాబితా నుంచి అలాంటి వాటిని తొలగించాలంటున్నది. క్లుప్తంగా చెప్పాలంటే తన ఆదేశాలకు లోబడి వుండాలని యూనివర్సిటీలను యుజిసి నిర్దేశిస్తున్న నిర్బంధ చర్యే ఇది. ప్రధానంగా వివిధ యూనివర్సిటీలకు నిధులు పంపిణీ చేసేందుకు మాత్రమే యుజిసి ఉద్దేశించింది తప్ప వాటిపై పెత్తనం చేసేందుకు కాదు.

### ప్రైవేటు ఇష్టారాజ్యం..

ఆ ముసాయిదాలో ఇంకా ముఖ్యమైన సిఫార్సులున్నాయి. అవి కూడా ఉన్నత విద్య ఆరోగ్యానికి హాని కలిగించేవే. ఈ నిబంధనల ద్వారా యుజిసి నాన్ అకడమిక్ వ్యక్తులను కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించడాన్ని చట్టబద్ధం చేసుకోవాలనుకుంటున్నది. గతంలో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వి.సి లుగా నియమితులైన సందర్భాలు మనకు తెలుసు. ఇప్పుడీ నిబంధనలు పరిశ్రమలకు సంబంధించిన వారిని కూడా వి.సి లుగా నియమించేందుకు నుమతినిస్తున్నాయి. ఇది యూనివర్సిటీల అకడమిక్ స్వభావాన్ని దెబ్బతీసి వాటిని పరిశ్రమలకు, ప్రత్యేకించి ప్రైవేటు రంగానికి తోకలుగా మార్చేందుకు జరు పుతున్న దాడి ఇది. అంతేగాక దేశంలో స్థాపించబడిన ప్రైవేటు యూనివర్సిటీలకు అకడమిక్ వ్యక్తులనే వి.సి లుగా నియమించాలనే చింత లేకుండా స్వేచ్ఛ కల్పించే చర్య. ఇది ప్రైవేటు యూనివర్సిటీల విద్యా ప్రమాణాలను నాణ్యతపై మరింత రాజీకి దారితీస్తుంది.వివిధ యూనివర్సిటీలలో అధ్యాపక సిబ్బంది కూడా ఇప్పటికే ఈ నిబంధనలపై వ్యతిరేకత ప్రకటించారు. ఎందుకంటే వాటి వల్ల నియామకాల్లో నాణ్యత దెబ్బతినిపోతుంది. విద్యా సంబంధమైన ప్రమాణాలు సడలిపోవడం, యూనివర్సిటీల నాణ్యత దెబ్బ తినడమేగాక పని భారం పెంపు, తాత్కాలిక నియామకాల ప్రభావం పట్ల కూడా వారు విమర్శ చేశారు.

# కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెలాఖరులోగా శంకుస్థాపన జరగాలి

**- గోషామహల్ లో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం**

**- 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా నిర్మాణం జరగాలన్న రేవంత్ రెడ్డి**

**- ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని సూచన**

కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం దిశగా తెలంగాణ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆసుపత్రి నిర్మాణంపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. గోషామహల్ లో ప్రతిపాదిత స్థలానికి సంబంధించి శాఖల మధ్య భూ బదలాయింపు ప్రక్రియ, ఇతర పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా కొత్త ఆసుపత్రికి శంకుస్థాపన చేసేందుకు వీలుగా చర్యలను తీసుకోవాలని చెప్పారు.ప్రతిపాదిత స్థలంలో ఉస్మానియా ఆసుపత్రి, ఇతర నిర్మాణాలకు సంబంధించి నమూనా మ్యాప్ ను సీఎంకు అధికారులు వివరించగా... అందులో మార్పులు, చేర్పులను రేవంత్ సూచించారు. 50 ఏళ్ల అవసరాలను అంచనా వేసి ఆసుపత్రిని నిర్మించాలని చెప్పారు. ఆసుపత్రికి నలువైపులా రహదారులు ఉండాలని, ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కనెక్టివిటీ రోడ్లు ఉండాలని అన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర సదుపాయాలను అవసరమైనంత మేర కల్పించాలని చెప్పారు.

